మాయల్
గత వారం తెలుగు జిల్లాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం | fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

2-2-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 2 పేజీలు: 8+16 వెల: 6.50

**వ్యవసాయానికి రూ.1.27 లక్షల కోట్లు**

**58 నిమిషాల్లోనే ప్రసంగం ముగించిన నిర్మలమ్మ**

5లో

సార్వత్రిక ఎన్నికలు రానున్న నేపథ్యంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గురువారం మధ్యంతర బడ్జెట్‌ను పార్లమెంటుకు సమర్పించారు. ఈ పద్దులు స్వల్ప కాలానికే పరిమితమైనా రక్షణ శాఖకు భారీగా రూ. 6.2 లక్షల కోట్లు కేటాయించడం విశేషం. సామాన్యులకు ఊరటనిస్తూ పన్ను మినహాయింపును రూ. 7 లక్షలకు పెంచడం మరో విశేషం. వికసిత భారత్‌కు మూల స్తంభాలైన పేదలు, యువత, మహిళలకు కొత్త స్ఫూర్తినిచ్చే పలు పథకలను కూడా నిర్మలాసీతారామన్ ప్రతిపాదించారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించడానికి ఇది బాటలు వేస్తుందని చెప్పవచ్చు.



## వికసిత్ భారత్‌కు స్ఫూర్తి!

### ప్రధాని నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశాభివృద్ధి కొనసాగింపు కోసం ఈ బడ్జెట్ మరింత ఆత్మవిశ్వాసాన్నిచ్చిందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. వికసిత్‌భారత్‌కు మూలస్తంభాలైన పేదలు,యువత మహిళలు, అన్నదాతల సాధికారతకు ఈ బడ్జెట్ కృషిచేస్తుందని,

>>2

# సంక్షేమ.. వికాస పద్దు

## లోక్‌సభలో 2024 మధ్యంతర బడ్జెట్‌ను సమర్పించిన ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్



లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఆర్థిక మంత్రి నిర్మలమ్మ. చిత్రంలో ప్రధాని మోడీ. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్, అమిత్‌షా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** సార్వత్రిక ఎన్నికలకు ముందు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 47.65 లక్షలకోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను పార్లమెంటులోప్రవేశపెట్టారు. రాబడులు, వ్యయాలరూపంలో కూడా సమతుల్యతను పాటించిన

>>2

- మొత్తం ఓటాన్ అకౌంట్ : రూ. 47.65 లక్షల కోట్లు
- కేంద్రానికి ఆదాయం రూ. 30.80 లక్షల కోట్లు
- యువత కోసం లక్ష కోట్ల కార్పస్ ఫండ్
- కార్పొరేట్ పన్ను 30 నుంచి 22 శాతానికి తగ్గింపు
- ప్రత్యక్ష, పరోక్ష పన్ను విధానంలో మార్పులు లేవు
- పిల్లల ఆరోగ్య రక్షణకు 'ఇంద్రధనస్సు'
- వందేభారత్, నమో భారత్‌తో రైల్వే బలోపేతం
- బియ్యం ధరల నియంత్రణకు చర్యలు
- 2030 నాటికి 5 లక్షలకోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థ

## ఏశాఖకు ఎంత?

- రక్షణరంగం: 6.2 లక్షల కోట్లు
- ఉపరితల రవాణా, జాతీయ రహదారులు: రూ.2.78 లక్షల కోట్లు
- రైల్వేలకు: రూ.2.55 లక్షల కోట్లు
- వినియోగదారుల వ్యవహారాలు ఆహారం ప్రజాపంపిణీ వ్యవస్థలు: రూ.2.13 లక్షల కోట్లు
- హోంశాఖ: రూ.2.03 లక్షలకోట్లు
- గ్రామీణాభివృద్ధి: రూ.1.77 లక్షల కోట్లు
- రసాయనాలు, ఎరువులు: రూ.1.68 లక్షల కోట్లు
- కమ్యూనికేషన్లు: రూ.1.37 లక్షలకోట్లు
- వ్యవసాయం రైతు సంక్షేమం: రూ.1.27 లక్షలకోట్లు
- గ్రామీణ ఉపాధి హామీ: రూ.86 వేలకోట్లు
- ఆయుష్మాన్‌భారత్: రూ.7500 కోట్లు
- పారిశ్రామికప్రోత్సాహకాలకు: రూ.6200 కోట్లు
- సెమీకండక్టర్స్, డిస్‌ప్లే ఎకో వ్యవస్థల తయారీకి: రూ.6903 కోట్లు
- సోలార్ విద్యుత్‌గ్రిడ్: రూ.8500 కోట్లు
- గ్రీన్ హైడ్రోజెన్ మిషన్: రూ.600 కోట్లు

## పన్ను మినహాయింపు రూ.7 లక్షలు

### ఆదాయపన్ను శ్లాబు యధాతథం

### పన్ను చెల్లింపులు మరింత సులభతరం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన కొత్త బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయ పన్ను పరిమితిని భారీగా పెంచారు. గతంలో 2.50 లక్షలవరకూ పన్ను మినహాయింపు ఉండేది. ఇపుడు ఏడులక్షలవరకూ పన్ను మినహాయింపును చూపిస్తున్నారు. గతంలో 2.50 లక్షలనుంచి ఐదు లక్షలవరకూ ఐదు శాతం, ఐదు లక్షలనుంచి పదిలక్షలవరకూ 20శాతం, పదిలక్షలు ఆపైన ఉన్న మొత్తం 30శాతం వరకూ

>>2



బడ్జెట్ సమర్పణకు ముందు రాష్ట్రపతి భవన్‌లో ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌కు మిఠాయి తినిపిస్తున్న రాష్ట్రపతి ముర్ము

**వచ్చే ఐదేళ్లలో మరింత ప్రగతి: నిర్మలాసీతారామన్**

5లో



## తెలుగు రాష్ట్రాల్లో రైల్వే అభివృద్ధికి భారీ కేటాయింపులు

### తెలంగాణకు రూ.5071 కోట్లు

### ఎపికి రూ. 9138 కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం తెలుగు రాష్ట్రాల్లో రైల్వే అభివృద్ధికి భారీగా కేటాయింపులు జరిపింది. గురువారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో రైల్వే అభివృద్ధి పనులకు గాను తెలంగాణకు రూ.5071, ఏపీకి రూ.9138 కోట్లు కేటాయించారు. ఈ మేరకు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ రైల్వేపై తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు గణనీయంగా పెరిగాయన్నారు. రాష్ట్రంలో విద్యుదీకరణ పనులు వంద శాతం పూర్తయ్యాయన్నారు. గత పదేళ్లలో వివిధ చోట్ల 414 పై ఓవర్లు, అండర్ పాజేజ్‌లు నిర్మించినట్లు వెల్లడించారు. గతంలో ప్రధాన నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ పనులు వేగంగా జరుగుతున్నాయనీ, ఆ పనులు వివిధ దశల్లో ఉన్నట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో 2099 14లో ఏటా 70 కి.మీ.ల ట్రాక్ మాత్రమే వేయడం జరిగిందనీ, కానీ ప్రస్తుతం ప్రతీ సంవత్సరం 142 కి.మీ.ల మేర రైల్వే ట్రాక్‌ను వేయడం జరుగుతోందన్నారు. గత పదేళ్లలో 414 ఆర్వోబీలు, ఆర్యూబీలు నిర్మించామనీ తెలిపారు. కాగా ఏపీలో రైల్వే అభివృద్ధి పనులకు రూ.9138 కోట్లు కేటాయించినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. బీజేపీ అధికారంలోకి రాకముందు 2009 నుంచి 2014 వరకు ఉమ్మడి ఏపీలో రైల్వే అభివృద్ధికి కేవలం రూ.886 కోట్ల నిధులు మాత్రమే ఇవ్వగా, ప్రస్తుత బడ్జెట్‌లో ఒక్క ఏపీకే రూ.9138 కోట్లు కేటాయించినట్లు వివరించారు. ఆంధ్రాలో ఏడాదికి 240 కి.మీ.ల మేర నూతన ట్రాక్ పనులు జరుగుతున్నాయనీ, 98 శాతం లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయినట్లు చెప్పారు. విశాఖపట్నం రైల్వే జోన్ ఏర్పాటుకు 53 ఎకరాల భూమిని కేటాయించాలని ఏపీ ప్రభుత్వాన్ని ఇప్పటికే అడిగామన్నారు. అయితే, ఆ భూమిని ప్రభుత్వం ఇంకా అప్పగించలేదనీ, జోన్ ఏర్పాటుకు డీపీఆర్ సిద్ధమైందనీ, భూమి ఇస్తే పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఈ సందర్భంగా అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

## ఎమ్మెల్యేగా కెసిఆర్ ప్రమాణం

### పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు, ఎమ్మెల్యేలు



గురువారం అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణం చేసిన కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి1:** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శాసనసభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవలి ఎన్నికల్లో గజ్వేల్ నుంచి ఎన్నికైన ఆయన గురువారం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సమక్షంలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీలోని స్పీకర్ ఛాంబర్‌లో ఆయన 8వ సారి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికల ఫలితాల తర్వాత కాలు జారి పడిన కెసిఆర్,శస్త్రచికిత్స అనంతరం కోలుకుంటున్నారు. దీంతో ఇప్పటి వరకు శాసనసభ సమావేశాలకు హాజరు కాలేదు. ప్రమాణ స్వీకారం కూడా చేయలేదు. ప్రస్తుతం చేతి కర్ర సాయంతో నడుస్తున్న ఆయన, గురువారం ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. తుంటి ఎముకకు శస్త్ర చికిత్స తర్వాత ఇటీవలే కోలుకున్న కెసిఆర్ మంచి ముహూర్తం చేసుకుని స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఎదుట ప్రమాణం చేశారు. అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్,ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నేతలు,తదితరుల సమక్షంలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం అసెంబ్లీ ఆవరణలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చిత్ర పటం ఉన్న లాబీ హాల్‌లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, పార్టీ నేతలను ఆయన కలుసుకున్నారు. వారంతా కెసిఆర్‌కు అభినందనలు తెలిపారు. పలువురు శాలువలు కప్పి, బొకేలు అందించారు. బిఆర్ఎస్ అధికారం కోల్పోయిన తర్వాత తొలిసారి తెలంగాణ అసెంబ్లీ ఆవరణలోకి వచ్చిన కెసిఆర్ కర్ర సహాయంతోనే నడుస్తూ ఎమ్మెల్యేలు,పార్టీ నేతలు వెంట రాగా అసెంబ్లీలోకి చేరుకున్నారు. కెసిఆర్ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయడంతో బిఆర్ఎస్ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు. రెండు దఫాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఈసారి 39 సీట్లకే పరిమితమైంది.

## కాంగ్రెస్ ట్రాక్‌లో ఎమ్మెల్యేలు పడొద్దు

### సిఎంను కలవాలంటే నాకు చెప్పి వెళ్లండి

### మంత్రులను ప్రజల మధ్యనే కలవండి

### బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు కెసిఆర్ దిశానిర్దేశం

7లో




## ముగిసిన సర్పంచ్‌ల పాలన


### నేటి నుంచి విధుల్లోకి ప్రత్యేక అధికారులు

### డిజిటల్ 'కీ'లు తీసుకోవాలని ఆదేశించిన ప్రభుత్వం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి1:** రాష్ట్రంలో సర్పంచ్‌ల పాలనకు తెరపడింది. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా జీవో జారీ చేశారు. గురువారంనాడు సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో శుక్రవారం నుంచి గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంది. ఈ మేరకు ప్రభుత్వం రాష్ట్రంలోని 12వేల 769 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించింది. ఆయా మండలాల్లోని ఎంపీడీవో, తహసీల్దార్, పిఆర్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ,మిషన్ భగీరథ ఏఈలు, డిప్యూటీ తహసీల్దార్లు, సీనియర్,జూనియర్ అసిస్టెంట్లు, ఎంపీవోలు,

>>2

## మరో 2 గ్యారెంటీలకు రెడీ



గురువారం సచివాలయంలో ప్రజాపాలన దరఖాస్తులపై సమీక్ష చేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రులు భట్టి, ఉత్తమ్, శ్రీధర్‌బాబు, పొంగులేటి

### ఈ బడ్జెట్‌లోనే వాటికి నిధుల కేటాయింపు

### అర్హులందరికీ లబ్ధి చేకూరేలా పథకాలు

### ప్రజాపాలన దరఖాస్తుల సమీక్షలో సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి1:** ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల్లో మరో రెండు గ్యారంటీలను అమలు చేద్దామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ లబ్ది జరిగేలా గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. మరో రెండు గ్యారంటీల అమలు సన్నాహాలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన దరఖాస్తులపై గురువారం సచివాలయంలో కేబినెట్ సబ్ కమిటీ మంత్రులు,ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క. మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. రూ.500కు గ్యాస్ సిలిండర్,ఇందిరమ్మ ఇండ్లు,200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలపై సంబంధిత విభాగాల అధికారులతో చర్చించారు. ఈ మూడు గ్యారంటీల అమలుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికతో సిద్దంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. వీటిలో రెండింటిని తక్షణమే అమలు చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సిఎం చెప్పారు. ఒక్కో గ్యారంటీ అమలుకు ఎంత ఖర్చవుతుంది... ఎంత మందికి

>>2

## కెఆర్ఎంబికి శ్రీశైలం ఎన్ఎస్‌పి అప్పగింత

### ఒప్పుకున్న ఎపి, తెలంగాణ

### నిర్వహణ నియమావళి బాధ్యత త్రిసభ్యకమిటీకి

### బోర్డు నిర్వహణకు 40 :45% సిబ్బంది కేటాయింపు

### యాభైశాతం నీటివాటా డిమాండ్‌కు కట్టుబడిఉన్నాం: తెలంగాణ ఇఎన్‌సి



గురువారం హైదరాబాద్‌లో సమావేశం అనంతరం బయటకు వస్తున్న అధికారులు

**హైదరాబాద్,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:** శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల నిర్వహణ బాధ్యతను కెఆర్ఎంబికి అప్పగించడానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అంగీకరించాయి. గురువారం హైదరాబాద్‌లో కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశం జరిగింది. కేంద్ర జలవనరులశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో జనవరి 17న జరిగిన సమావేశంకు కొనసాగింపుగా ఈ సమావేశం జరిగింది. నీటి వాటాలను పంపకం కోసం త్రిసభ్య కమిటిని ఏర్పాటు చేయబోతున్నారు. నీటి కేటాయింపులపై తుది నిర్ణయం త్రిసభ్య కమిటీదే ఉండబోతుంది. తెలంగాణ ఇఎన్‌సి మురళీధర్‌రావు

>>2


గురువారం న్యూఢిల్లీలో బడ్జెట్ ప్రతులను పార్లమెంటుకు తరలిస్తున్న సిబ్బంది


గురువారం వర్షంలోనే పార్లమెంటుకు చేరుకున్న నిర్మలాసీతారామన్‌కు గొడుగు పడుతున్న సిబ్బంది


వర్షంలోనే పార్లమెంటు వద్ద పహారా కాస్తున్న భద్రతాదళాలు

# సంక్షేమ వికాస పద్దు

>> ఆర్థిక మంత్రి మూలధన వ్యయం మాత్రం 11.11 లక్షలకోట్లకు పెంచారు. గత బడ్జెట్‌లలో 7.5 లక్షలుమాత్రమే ఉన్న మూలధన వ్యయాన్ని ఈసారి 11.11 లక్షలకోట్లకు పెంచారు. అంటే స్థూల దేశీయోతనపత్తిలో 3.4శాతంగా కేటాయింపులు జరిపారు. మౌలికవనరుల వృద్ధి కారణంగా నిరుద్యోగం తగ్గుతుందన్న బలమైన విశ్వాసం ఆర్థిక మంత్రి వ్యక్తంచేసారు. అదేవిధంగా ఆర్థికలోటును 5.1శాతంగా ఉందని,. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక లోటు 4.5శాతానికి తీసుకురావాలన్న ధృఢసంకల్పంతో పనిచేస్తున్నట్లుమంత్రి చెప్పారు. ప్రస్తుత సంవత్సరంలో ఆర్థికలోటు స్థూల దేశీయోత్పత్తిలో 5.8శాతంగా ఉంది. ఆర్థికరంగంలో తెచ్చిన సంస్కరణలు వృద్ధికారకం అవుతాయని మంత్రి తన బడ్జెట్‌ప్రసంగంలో పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లపాటు అనుకోనివిధంగా అభివృద్ధి సాధ్యం అవుతుందని, భారత్‌కు ఇవి సువర్ణ క్షణాలని పేర్కొన్న మంత్రి భావితరం సంస్కరణలన్నింటినీ రాష్ట్రప్రభుత్వాలను సంప్రదించి చేస్తామన్నారు. భారత్ వాస్తవ జీడీపీ వృద్ధిపరంగాచూస్తే 2024-25లో ఏడుశాతానికి చేరుతుందని 2030నాటికి భారత్ ఏడుశాతం వృద్ధిని అధిగమిస్తుందని, ఆర్థికవ్యవస్థ ఐదులక్షలకోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థగా మారగలదని ఆమె ధీమా వ్యక్తంచేసారు. ఇక కార్పొరేట్‌రంగానికి ప్రస్తుతం ఉన్న 30శాతం పన్ను చెల్లింపులను 22శాతానికి తగ్గించారు. అలాగే కొత్తగా ఏర్పాటుచేసిన పరిశ్రమలకు 15శాతం వరకూ పన్నురాయితీలను కూడాప్రకటించారు. ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని తెలిపారు. పరోక్షపన్నులపరంగా జీఎస్టీ రాబడులు డిసెంబరునెలలోనే 1.65 లక్షలకోట్లకు పెరిగాయని, వరుసగా ఏడునెలలు 1.6 లక్షలకోట్లు దాటాయన్నారు. మొత్తం రుణాలు కాకుండా రాబడులు 2024-25 సంవత్సరంలో 47.66 లక్షలకోట్లుగా ఉంటాయని,వ్యయాలు 30.70 లక్షలకోట్లుగా ఉండవచ్చని అంచనావేసారు. పన్నురాబడులే ఈ మొత్తం 26.02 లక్షలకోట్లుగా ఉన్నాయి. 2025-26 సంవత్సరానికి ఆర్థికలోటు 4.5శాతంగా అంచనావేసారు. ప్రస్తుతం 5.1శాతంగా ఉంది. ఇక మార్కెట్లనుంచి సెక్యూరిటీలద్వారా ఈ సంవత్సరంలో 14.13 లక్షలకోట్లు, 11.75 లక్షలకోట్లు రాగలవని అంచనావేసారు. సవరించిన అంచనాల్లో రాబడులు 27.56 లక్షలకోట్లు అయితే వీటిలోపన్ను రాబడులే 23.24 లక్షలకోట్లుగా ఉన్నాయి. మొత్తం వ్యయాలపరంగా 44.90 లక్షలకోట్లుగా ఉన్నాయి. రెవెన్యూ రాబడులు 30.03 లక్షలకోట్లుగా ఉన్నాయి. బడ్జెట్ అంచనాలకంటే ఎక్కువగా ఉన్నాయి. 2047 నాటికి భారత్‌ను వికసిత్‌భారత్ అంటే అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దే కృషిలో భాగంగానే కేటాయింపులు, వ్యయాలమధ్య సమతుల్యతను పాటిస్తున్నట్లు చెప్పారు. అన్నింటికంటే ఏడుదశాబ్దాలనుంచి పన్నురిజిస్టర్లలో బకాయిలుగా ఉన్నవాటిని రద్దుచేస్తున్నట్లుప్రకటించారు. ఇలాంటి వివాదాస్పద పన్ను డిమాండ్లవల్ల నిజాయితీగా పన్నులుచెల్లించేవారు ఆందోళన చెందుతున్నందున బకాయిలు 2009-10 నాటికి 25 వేల వరకూ ఉన్న బకాయిలు, 2010-11 నుంచి 2014-15వరకూ ఉన్న వాటికి 10 వేల రూపాయలు బకాయిలు రద్దవుతాయి. వీటివల్ల కోటిమందికిపైగా పన్ను చెల్లింపుదారులకు లబ్ధిచేకూరుతుంది.

భారత్‌లోని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులప్రవాహం 2014-23 వరకూ 596 బిలియన్ డాలర్లు వచ్చాయన్నారు. 2005-14 వరకూ వచ్చిన పెట్టుబడులతోపోలిస్తే రెండురెట్లు పెరిగాయన్నారు. నిరుపేదలు, మహిళలు, యువశక్తి, అన్నదాతలను దృష్టిలోపెట్టుకుని బడ్జెట్ రూపకల్పనచేసినట్లు ఆర్థిక మంత్రి వివరించారు. యువత స్వయం ఉపాధికోసం లక్షకోట్లను కేటాయించామని, 50 ఏళ్లపాటు వడ్డీరహిత రుణాన్ని యువతకు అందించేలక్ష్యంగాపెట్టుకున్నట్లు తెలిపారు. ఇందుకోసం రాష్ట్రాలకు అయ్యే మూలధన వ్యయం కొనసాగుతుందని, మొత్తం ఈ ఏడాది కూడా కేటాయింపులు జరుగుతాయని, 1.3 లక్షలకోట్లవరకూ కేటాయింపులు జరిపినట్లు తెలిపారు.కాగా బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయింపులు కూడాపెరిగాయి. కేంద్ర తాత్కాలిక బడ్జెట్‌లో తాజాగా రక్షణరంగానికి సింహభాగం కేటాయింపులు జరిపారు. ఈరంగానికి 6.2 లక్షలకోట్లు కేటాయింపులుజరిపారు. సరిహద్దుల్లోభద్రత, ఆయుధ సంపత్తిని పెంచుకుని దేశభద్రతను దృష్టిలో ఉంచుకుని కేటాయింపులు పెంచారు.మౌలికవనరులరంగపరంగా పరితల రవాణాకు 2.78 లక్షలకోట్లు, రైల్వేలకు 2.55 లక్షలకోట్లు, వినియోగదారుల వ్యవహారాలు ఆహారం ప్రజాపంపిణీలకు 2.13 లక్షలకోట్లు, హోంశాఖకు 2.03 లక్షలకోట్లు, గ్రామీణాభివృద్ధికి 1.77 లక్షలకోట్లు, రసాయనాలు ఎరువులు 1.68 లక్షలకోట్లు,కమూనయనికేషన్లకు 1.37 లక్షలకోట్లు, వ్యవసాయం రైతు సంక్షేమానికి 1.27 లక్షలకోట్లుచొప్పున కేటాయింపులు జరిపారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:01/02/24

DAY - SINGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 641347
2nd Prize Rs.7000/- 94131
3rd Prize Rs.3500/-
02971 05843 06347 10033 16967
21817 41121 50700 66955 77059
4th Prize Rs.200/-
0314 1146 1437 2038 2578 2652 3017
4079 6261 6262
5th Prize Rs.100/-
0751 2531 3335 3725 4115 7071 7306
9069 9376 9532
6th Prize Rs.50/-
0045 2301 3521 4381 6542 7497 8813
0135 2339 3668 4634 6572 7516 9319
0307 2415 3870 4692 6616 7638 9352
0368 2609 3928 4993 6826 7750 9413
0374 2673 3929 5009 6849 7903 9443
0495 2686 3954 5024 7058 8011 9486
0617 2792 4002 5394 7068 8022 9523
0893 2908 4195 5509 7088 8050 9583
1078 2940 4235 5839 7272 8278 9718
1093 2976 4262 5870 7291 8431 9881
1183 3026 4270 5904 7308 8442
1467 3100 4324 5924 7327 8449
1657 3111 4333 6118 7363 8482
1889 3227 4342 6301 7413 8574
2114 3240 4350 6402 7492 8605

DAY - KUIL SERIES Dr No:224
1st Prize Rs.100000/- 964614
2nd Prize Rs.7000/- 72407
3rd Prize Rs.3500/-
01451 08770 13557 28453 33314
39867 41963 44415 77330 87918
4th Prize Rs.200/-
1934 2294 3607 3699 4323 5373 5455
7387 7439 9603
5th Prize Rs.100/-
0643 1483 2058 3204 4104 4620 5320
7258 8279 9310
6th Prize Rs.50/-
0306 1356 3042 5211 6590 8262 9064
0417 1410 3163 5258 6666 8278 9150
0422 1427 3270 5329 6692 8285 9164
0460 1540 3273 5338 6728 8305 9353
0491 1563 3593 5347 6729 8345 9490
0566 1591 3671 5658 7085 8440 9575
0701 1769 3703 5781 7285 8446 9623
0822 1804 3810 5923 7407 8648 9670
0893 1828 3826 5996 7470 8747 9738
0897 1887 4013 6005 7479 8852 9892
1000 2023 4248 6080 7715 8913
1090 2417 4311 6423 7886 8917
1207 2471 4525 6556 8079 8970
1209 2925 4549 6563 8087 9037
1248 3004 4995 6586 8160 9040

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:01/02/24

DAY - ROSA SERIES Dr No:224
1st Prize Rs.100000/- 396485
2nd Prize Rs.7000/- 45925
3rd Prize Rs.3500/-
19360 23886 32431 37674 41992
45340 60748 67809 69688 79543
4th Prize Rs.200/-
1602 1617 3727 3982 4757 5743 5781
6656 9234 9606
5th Prize Rs.100/-
0362 1131 1394 2229 4514 5246 7437
7487 8407 9657
6th Prize Rs.50/-
0061 1123 2500 4497 6284 8204 9311
0086 1258 2658 4600 6326 8282 9416
0097 1503 2706 4811 6433 8362 9432
0101 1515 2809 4961 6468 8475 9505
0145 1633 2893 5106 6879 8481 9574
0225 1662 2923 5138 7147 8559 9704
0546 1842 3098 5247 7248 8578 9746
0599 1905 3421 5263 7410 8668 9749
0604 1948 3559 5329 7722 8812 9765
0738 2038 3652 5416 7731 8837 9861
0800 2288 3653 5443 7735 8873
0836 2331 3766 5512 7896 9085
0944 2347 4254 5565 7953 9167
1020 2360 4293 5790 7982 9213
1071 2374 4322 6076 8020 9283

DAY - DEAR SERIES Dr No:224
1st Prize Rs.100000/- 285698
2nd Prize Rs.7000/- 70431
3rd Prize Rs.3500/-
00177 01295 32228 33101 45321
64115 70973 71643 75978 93784
4th Prize Rs.200/-
0872 2471 3956 6197 6592 6830 7370
7551 9427 9519
5th Prize Rs.100/-
0186 1145 1239 2777 3102 3749 6508
6650 9289 9929
6th Prize Rs.50/-
0105 1683 3069 4815 6755 7982 9242
0126 1808 3160 5013 6780 8091 9274
0178 1865 3426 5039 6795 8132 9296
0333 1965 3536 5073 6811 8169 9346
0342 2075 3750 5288 6851 8276 9601
0460 2222 3754 5398 6947 8280 9624
0681 2327 3861 5700 7039 8405 9793
0773 2360 4100 5719 7132 8468 9843
0799 2545 4223 5834 7165 8485 9866
0955 2613 4335 5920 7342 8754 9940
1049 2672 4565 6139 7421 9134
1200 2947 4589 6279 7624 9146
1451 2949 4629 6323 7790 9160
1514 2976 4699 6348 7847 9233
1678 3056 4706 6637 7927 9240

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:01/02/24

DAY - THANGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 155283
2nd Prize Rs.7000/- 48270
3rd Prize Rs.3500/-
02919 09387 35833 43845 58275
59448 68537 68551 77664 86360
4th Prize Rs.200/-
2123 2346 3657 3804 3922 4698 4782
7166 8613 9335
5th Prize Rs.100/-
0444 1013 1399 2074 3220 4136 4915
7170 7813 9890
6th Prize Rs.50/-
0059 1991 3345 4403 5706 7085 8885
0175 2121 3406 4493 5722 7359 8898
0363 2145 3473 4512 5781 7480 9304
0496 2153 3479 4517 5817 7502 9326
0638 2273 3507 4540 5847 7528 9380
0670 2319 3559 4688 5882 7654 9572
0732 2341 3619 4784 5911 7693 9686
1017 2401 3666 4785 6238 7802 9737
1252 2453 3674 4914 6479 7810 9846
1393 2815 3817 5049 6517 8089 9999
1397 2871 3933 5076 6609 8221
1538 2986 4153 5300 6733 8424
1543 3135 4315 5301 6737 8459
1574 3262 4347 5480 6750 8787
1857 3288 4374 5513 6915 8804

DAY - VAIRAM SERIES Dr No:83
1st Prize Rs.50000/- 742259
2nd Prize Rs.7000/- 45669
3rd Prize Rs.3500/-
00614 04940 09406 20726 22351
26055 50564 54875 76045 90450
4th Prize Rs.200/-
0175 0421 0530 0566 1859 5708 6132
7555 7595 8711
5th Prize Rs.100/-
0205 0876 3204 3235 3742 4660 5520
7225 8001 8371
6th Prize Rs.50/-
0030 1628 3098 4118 5835 6824 8991
0042 1662 3102 4195 5846 6893 9006
0092 1670 3136 4427 5986 6999 9255
0177 1794 3210 4453 6032 7104 9266
0258 1876 3299 4726 6137 7227 9287
0495 1919 3479 4793 6150 7327 9631
0757 2020 3609 4838 6170 7705 9656
0860 2285 3656 5048 6229 7763 9657
0998 2348 3736 5072 6234 8035 9903
1042 2404 3770 5128 6281 8157 9974
1049 2425 3877 5357 6327 8223
1139 2464 3879 5658 6363 8600
1414 2608 3904 5698 6402 8837
1415 2682 3981 5765 6748 8872
1512 2688 4091 5808 6796 8973

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:01/02/24

DAY - NALLANERAM SERIES Dr No:224
1st Prize Rs.50000/- 822272
2nd Prize Rs.7000/- 45861
3rd Prize Rs.3500/-
00413 22953 64356 69601 71711
74654 75798 80222 81025 95111
4th Prize Rs.200/-
0698 1622 1905 2146 2967 6559 7873
7916 8125 8694
5th Prize Rs.100/-
1382 1408 2853 3142 4122 5368 6970
8548 8598 8939
6th Prize Rs.50/-
0016 1811 3206 4688 5955 7456 8877
0068 1958 3284 4734 5999 7582 8908
0093 2035 3450 4964 6042 7599 8934
0288 2121 3478 4971 6407 7637 9046
0317 2357 3518 5113 6503 7726 9164
0511 2364 3525 5160 6521 7730 9354
0718 2576 3584 5231 6719 7849 9366
0780 2577 3673 5476 6759 7890 9395
1097 2582 3859 5488 6825 8004 9779
1332 2633 3874 5575 6892 8099 9924
1373 2643 3943 5597 6977 8379
1525 2864 3952 5601 7006 8434
1572 2980 3960 5708 7184 8577
1644 2992 4136 5747 7208 8582
1660 3146 4641 5938 7235 8695

DAY - MANI SERIES Dr No:83
1st Prize Rs.50000/- 564453
2nd Prize Rs.7000/- 27349
3rd Prize Rs.3500/-
04907 12677 33485 36402 37036
70999 72225 87789 92569 97175
4th Prize Rs.200/-
1760 3350 3394 4509 7470 7741 7819
8362 8882 9504
5th Prize Rs.100/-
0091 0874 2437 3330 3376 4289 4387
4917 8859 9257
6th Prize Rs.50/-
0127 1360 3131 4227 5700 7050 9153
0138 1449 3232 4269 5811 7144 9214
0190 1711 3311 4314 5846 7398 9268
0237 1741 3322 4500 5909 7528 9295
0264 1782 3366 4526 5964 7603 9425
0409 1880 3372 4580 6315 7618 9444
0528 2159 3458 4644 6422 7803 9495
0546 2313 3486 4800 6459 8379 9603
0748 2565 3493 4878 6469 8402 9799
0789 2669 3639 5104 6516 8568 9809
0883 2716 3806 5105 6580 8609
0932 2945 3838 5272 6604 8746
0958 3007 4100 5322 6644 8898
0990 3042 4142 5533 6959 8973
1272 3126 4175 5681 7030 9058

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:01/02/24

DAY - KUMARAN SERIES Dr No:224
1st Prize Rs.50000/- 433641
2nd Prize Rs.7000/- 24166
3rd Prize Rs.3500/-
02245 05255 11134 24755 25041
39470 53707 75621 84807 87729
4th Prize Rs.200/-
0311 0651 1425 1838 2638 4872 6298
6465 7226 7682
5th Prize Rs.100/-
0320 2140 2400 2614 3073 3333 6769
7797 7848 7934
6th Prize Rs.50/-
0096 1561 3518 5032 6217 7166 8679
0192 1569 3703 5080 6374 7169 8776
0207 1650 3724 5127 6379 7213 8800
0209 1713 3823 5287 6382 7288 8836
0386 1890 3964 5302 6463 7339 8863
0440 1926 4107 5476 6489 7348 8983
0552 2039 4210 5643 6496 7433 9061
0646 2252 4224 5717 6559 7690 9367
0674 2254 4286 5718 6593 7776 9890
0789 2825 4386 5740 6683 7961 9987
0950 2959 4490 5770 6716 7985
0988 3159 4614 5788 6746 8149
1030 3312 4677 5867 6788 8216
1064 3370 4953 5925 6866 8309
1525 3376 4992 6174 6941 8337

DAY - VISHNU SERIES Dr No:224
1st Prize Rs.50000/- 938358
2nd Prize Rs.7000/- 63297
3rd Prize Rs.3500/-
08981 11752 20152 20382 63356
73069 87227 89849 92434 95351
4th Prize Rs.200/-
1593 2092 2290 4589 4712 5257 6201
6351 8359 8702
5th Prize Rs.100/-
0129 1423 1790 2864 5599 6824 7053
7107 8290 9747
6th Prize Rs.50/-
0102 1260 3355 4896 5648 7674 8835
0117 1486 3532 4905 5665 7717 8940
0217 1673 3705 4944 5804 7800 9284
0239 1771 3762 4956 5927 7821 9298
0267 1874 3780 4992 5949 7927 9314
0291 1923 3791 5044 6166 8043 9454
0339 1971 4164 5076 6281 8227 9481
0350 2078 4397 5078 6350 8282 9795
0440 2128 4552 5211 6391 8309 9936
0500 2249 4605 5212 6548 8356 9986
0607 3056 4615 5305 6701 8471
0841 3092 4640 5337 7209 8515
0881 3133 4675 5344 7306 8538
0984 3188 4769 5583 7330 8681
1166 3351 4787 5610 7333 8718

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:01/02/24

SWARNALAXMI SERIES Dr No:224
1st Prize Rs.50000/- 532969
2nd Prize Rs.7000/- 54715
3rd Prize Rs.3500/-
19321 21572 32324 43830 65402
65760 76985 87710 98563 98895
4th Prize Rs.200/-
0236 0638 0831 3632 4235 5146 5265
5338 6166 6729
5th Prize Rs.100/-
1149 1583 2162 3813 4745 4864 6095
7658 7769 8523
6th Prize Rs.50/-
0213 1615 2737 3749 5456 7162 8831
0400 1636 2775 3750 5475 7255 9132
0430 1651 2876 3799 5637 7394 9354
0596 1733 3060 3857 5766 7590 9428
0649 1785 3097 4035 5803 7596 9609
0662 1848 3288 4145 6000 7796 9853
0683 2049 3296 4410 6037 7835 9904
0791 2171 3398 4627 6272 8176 9935
0839 2172 3410 4807 6324 8243 9947
0892 2315 3459 4939 6325 8456 9965
1028 2336 3554 4995 6447 8461
1256 2558 3575 5011 6746 8577
1408 2575 3692 5081 6789 8580
1420 2591 3706 5138 6809 8615
1564 2708 3732 5352 6972 8727

DAY - LION SERIES Dr No:83
1st Prize Rs.50000/- 929942
2nd Prize Rs.7000/- 64970
3rd Prize Rs.3500/-
18964 29199 31253 42186 53663
64432 75129 86319 97270 97846
4th Prize Rs.200/-
1068 2851 3339 4154 4631 6671 6947
7378 9179 9415
5th Prize Rs.100/-
1801 3755 3819 4697 5116 5175 5892
6310 6612 6695
6th Prize Rs.50/-
0208 2076 3296 5414 6528 7913 9424
0605 2118 3413 5471 6561 7945 9490
0860 2250 3422 5539 6705 7949 9639
0941 2359 3457 5658 6738 7968 9695
0964 2363 4181 5696 6805 7996 9697
1147 2439 4372 5907 7060 8006 9716
1247 2611 4505 5946 7241 8073 9817
1277 2678 4508 5977 7294 8344 9856
1465 2726 4564 6039 7318 8601 9929
1664 2752 4596 6131 7510 8609 9988
1757 2801 4702 6185 7650 8716
1822 2859 4978 6198 7652 8738
1835 2862 5011 6253 7724 8920
1965 2992 5339 6416 7839 8958
2053 3010 5374 6422 7882 9286

# వికసిత్ భారత్‌కు స్ఫూర్తి!

>> 2047 నాటికి అభివృద్ధిచెందిన దేశంగా భారత్ అవతరించేందుకు ఈ బడ్జెట్ ఒక గ్యారంటీ అని ప్రధానిమోడీ అన్నారు. అభివృద్ధి ఆధారిత బడ్జెట్ అని గ్రామీణమధనయతరగతి ప్రజల ఆకాంక్షలకు ఈ బడ్జెటటన అద్దం పట్టిందన్నారు. ఈ బడ్జెట్‌లోరైతులు మేలుకోసం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఆదాయపు పన్ను రిమిషన్ స్కీమ్‌తో మధ్యతరగతికి చెందిన కోటిమందికి భారీ ఊరట లభిస్తుందని చెప్పారు. అన్ని రకాలుగా మౌలిక వనరులను, సదుపాయాలను రికార్డుసమయంలోనే కల్పిస్తున్నట్లు తెలిపారు.

భారత అభివృద్ధిలో అన్ని ప్రాంతాలు భాగస్వామనయం అవుతున్నాయని, వన్‌నేషన్ వన్ మార్కెట్‌వల్లద్రవ్యోల్బణం అదుపులోకి వచినచందని, ఉన్నత విద్యాభివృద్ధిలో మహిళల సంఖ్య పెరిగిందని, 25కోట్లమందిని పేదరికంనుంచి విముక్తికల్పించినట్లు ప్రధాని అన్నారు. ఈ బడ్జెట్ యువభారత ఆకాంక్షలకు ప్రతిబింబం అని సాంకేతిక రంగంలో పరిశోధన, సృజనాత్మకతకోసం లక్షకోట్లనిధిని ఏర్పాటుచేసామని, అలాగే బడ్జెట్‌లో చెప్పిన మూలధన వ్యయంతోమౌలిక సదుపాయాలకల్పనతోపాటుయువకు ఉద్యోగ సృష్టికూడా జరుగుతుందని మోడీ అన్నారు. పీఎం ఆవాస్‌యోజనకింద ఐదేళ్లలో రెండుకోట్ల ఇళ్లనిర్మాణం జరుగుతుందని, మహిళలను లక్షాదికారుల్నిచేసేపథకం మూడు కోట్లమందికి విస్తరిస్తున్నట్లు తెలిపారు. ఆయుష్మాన్‌భారత్‌పరిధిలోకి ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలను చేరుస్తున్నట్లు తెలిపారు. సామాన్యపౌరులపై భారం పడకుండా జీవనశైలిని మరింత సులభతరంచేయడం ఈ బడ్జెట్‌ముఖ్య ఉద్దేశ్యమని ప్రధాని పేర్కొన్నారు.

# మరో 2 గ్యారెంటీలకు రెడీ

>> లబ్ధి కలుగుతుందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ బడ్జెట్‌లోనే వాటికి అవసరమైన నిధులు కేటాయించాలని సిఎం ఆర్థిక శాఖకు సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లోపు మరోసారి కేబినెట్ సబ్ కమిటీలో సమావేశమై తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గత ఏడాది డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టారు. ఇందులో ప్రభుత్వం ప్రకటించిన ఐదు గ్యారంటీలకు అర్హులైన వారందరి నుంచి గ్రామసభలు,వార్డు సభల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. ఐదు గ్యారంటీలకు మొత్తం 1,09,01,255 దరఖాస్తులు నమోదయ్యాయి. జనవరి 12వ తేదీ నాటికే వీటికి సంబంధించిన డేటా ఎంట్రీ రికార్డు సమయంలో పూర్తి చేసినట్లు అధికారులు సిఎంకు నివేదించారు.

వచ్చిన దరఖాస్తుల్లో కొందరు ఒకే పేరుతో రెండు,మూడు దరఖాస్తులు ఇచ్చారని, కొన్నింటికి ఆధార్,రేషన్‌కార్డు నెంబర్లు లేవని అధికారులు వివరించారు. అలాంటి దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని, అవసరమైతే క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలన జరపాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. అర్హులైన వారెవరూ నష్టపోకుండా ఒకటికి రెండు సార్లు సరి చూడాలని కోరారు. దరఖాస్తుల్లో తప్పులుంటే వాటిని సరిదిద్దుకునేందుకు ఎంపీడీవో ఆఫీసుల్లో లేదా తదుపరి నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమంలో మరోసారి అవకాశం ఇచ్చే ఏర్పాట్లు చేయాలని సిఎం సూచించారు. గ్యారంటీల అమలుకు లేనిపోని నిబంధనలు పెట్టి ఎవరినీ ఇబ్బంది పెట్టవద్దని చెప్పారు. దరఖాస్తు చేసిన వారిలో అర్హులైన వారందరూ లబ్ధి పొందేలా చూడాలని అన్నారు. దరఖాస్తు చేయని వారుంటే... నిరంతర ప్రక్రియగా మళ్లీ దరఖాస్తు చేసే అవకాశం కల్పించాలని సిఎం ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,డిజిపి రవి గుప్తా,ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు,సివిల్ సప్లయిస్ కమిషనర్ డిఎస్ చౌహాన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, జిహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, హోంశాఖ సెక్రటరీ జితేందర్, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి, ఇంటలిజెన్స్ చీఫ్ శివధర్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ఎన్ఎస్పి అప్పగింత

>> సమావేశం అనంతరం మాట్లాడుతూ కృష్ణా నది జలాలలో 50శాతం వాటాను తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ ఇప్పటికీ చేస్తున్నామని ప్రకటించారు. సమావేశంలో నీటి వాటాలపై నిర్ణయాలు జరగలేదని ఏమైనా ఇబ్బందులు వుంటే చర్చిండానికి ఢిల్లీవేదిక ఉందని ఆయన పేర్కొన్నారు. నీటి ఔట్‌లెట్‌లు అప్పగించడానికి రెండు రాష్ట్రాలు ఆమోదించాయి. జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్వహణపై చర్చ జరగలేదు.నీటి విడుదల బాధ్యతను కూడా త్రిసభ్యకమిటికి అప్పగించామని ఆయన వెల్లడించారు.తెలంగాణ డిమాండ్లపై కేంద్రానికి లేఖను కూడా రాశామని ఆయన గుర్తుచేశారు. ఇప్పటి వరకు తెలంగాణ ఎన్ఎస్పి ప్రాజెక్టుపై అజమాయిషీ ఉండేదని శ్రీశైలంపై ఆంధ్రప్రదేశ్ అజమాయిషీ ఉండేదని ఇక నుంచి కృష్ణానది యాజమాన్య బోర్డు పరిధిలో ఈ రెండు జలాశయాలు ఉండబోతున్నాయి.

కృష్ణాబోర్డు ఆధ్వర్యంలో ప్రాజెక్టు భద్రత కూడా సిఆర్‌పిఎఫ్ పహారాతో చేపట్టనున్నారు.కెఆర్ఎంబి పరిధిలో ఉన్న 15 ప్రాజెక్టులు కూడా బోర్డు పరిధిలోకి వెళ్తాయి. తెలంగాణ పరిధిలో 9 ఔట్‌లెట్‌లు, ఏపి పరిధిలో ఆరు ఔట్‌లెట్‌లు ఉన్నాయి. బోర్డు పాలన అంశాలు సజావుగా సాగేందుకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ 40:45శాతంలో సిబ్బందిని కూడా కేటాయించాల్సి వుంటుంది.

**ఆంధ్రప్రదేశ్‌కు మార్చిలో ఐదు టిఎంసిలు ఏప్రిల్‌లో ఐదు టిఎంసిలు నీటి విడుదల : ఏపి ఇఎన్‌సి నారాయణరెడ్డి**

ఆంధ్రప్రదేశ్‌కు మార్చిలో ఎడమ కాలువ ద్వారా రెండు టిఎంసిలు, కుడికాల్వ ద్వారా మూడు టిఎంసిలు నీటి విడుదలకు ఒప్పుకున్నారని ఏపి ఇఎన్‌సి నారాయణరెడ్డి తెలిపారు. ఏప్రిల్‌లో ఐదు టిఎంసిలు ముందుగానే ఏపికి కేటాయింపులు ఉన్నాయని దీనికి తెలంగాణ ఒప్పుకొందని ఆయన తెలిపారు. త్రిసభ్యకమిటి ప్రోటోకాల్ మేనేజ్‌మెంట్ చూసుకుంటుందని అది కూడా కాలమాన పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన వివరించారు. కృష్ణాబోర్డు యాజమాన్యంకు అప్పగించడం మాకు ఏలాంటి అభ్యంతరం లేదని ఆయన తెలిపారు. వరదతో వచ్చే కృష్ణా జలాలపై చివరి కింది రాష్ట్రంకు హక్కులు సహజంగానే ఉంటాయని 50శాతం నీటి వాటా తెలంగాణ అడుగనులేదు బోర్డు సమ్మతిచెప్పను లేదని ఆయన కొట్టిపారేశారు.

# ముగిసిన సర్పంచ్‌ల పాలన

>> ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, డీటీ, ఆర్ఐ,ఇంజనీర్లు, ఇతర గెజిటెడ్ అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా కొనసాగించేందుకు ప్రభుత్వం జాబితాను సిద్ధం చేసింది. వీరికి ఫిబ్రవరి 2న గ్రామ పంచాయతీల పరిపాలన బాధ్యతలు తీసుకోనున్నారు. గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన నేపథ్యంలో సర్పంచులు, ఉప సర్పంచుల నుంచి రికార్డులు,చెక్ బుక్కులు,డిజిటల్ సంతకాల కీలను వెంటనే స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసింది. గురువారంతో సర్పంచుల పదవీకాలం ముగుస్తున్నందున,వాటిని స్వాధీనం చేసుకోవాలని తెలిపింది. ఎవరైనా ఈ ఆదేశాలు పాటించకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. రికార్డులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

డిజిటల్ కీకి అధీకృత అధికారిగా ప్రత్యేక అధికారి ఉంటారు. డిజిటల్ కీ,చెక్కులు,రికార్డుల్లో ఏదైనా సమస్య తలెత్తితే కార్యదర్శిదే బాధ్య అని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ఇక నుంచి గ్రామ పంచాయతీల్లో వచ్చే నిధులన్నింటికీ ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. ప్రస్తుతం డిజిటల్ సంతకాలు కీలు, పెన్‌డ్రైవ్‌ల రూపంలో సర్పంచులు,ఉప సర్పంచుల వద్ద ఉన్నాయి. వాటిని పంచాయతీ కార్యదర్శులు స్వాధీనం చేసుకోనున్నారు. ఫిబ్రవరి 2వ తేదీన విధుల్లో చేరనున్న ప్రత్యేక అధికారులకు ప్రభుత్వం డిజిటల్ సంతకాల కీలను ఇస్తున్నారు. ఇప్పటి వరకు సర్పంచులు,ఉపసర్పంచులకు జాయింట్ చెక్‌పవర్ కొనసాగగా, ఫిబ్రవరి 2 నుంచి ప్రత్యేకాధికారి,పంచాయతీ కార్యదర్శికి జాయింట్ చెక్‌పవర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అభివృద్ధి పనులకు సంబంధించి అధికారుల సంతకాలతో నిధులు డ్రా చేసుకొని వెచ్చించే వీలుంటుంది. సమైక్య రాష్ట్రంలో కిరణ్‌కుమార్‌రెడ్డి సిఎంగా ఉన్న 2011 నుంచి 2013 వరకు,2018తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయి.

# రూ. 7 లక్షలు

>> పన్నులు చెల్లించాల్సి వచ్చేంది. ఇపుడు 2023-24 సంవత్సరంలోను, 2024-25 సంవత్సరంలో కొత్తపన్ను విధానంఎంచుకునే వారికి న్ను మినహాయింపు 2.5 లక్షలనుంచి మూడు లక్షలకు పెంచారు. ఇది పాత బడ్జెట్‌లో పొందుపరిచినదే. సెక్షన్ 87(ఎ)ప్రకారం ఏడు లక్షలవరకూ ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. అధిక ఆదాయం కలిగిన వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలకు సర్‌ఛార్జిని తగ్గించారు. రూ.ఐదు కోట్లకు మించి ఆదాయం ఉన్నవారికి 37శాతం సర్‌ఛార్జి వస్తిస్తుండగా 25శాతానికి తగ్గించారు. పన్నుచెల్లింపుదారులు కొత్తపన్ను, లేదా పాతపన్ను విదానంలో ఏదో ఒకదానిని మాత్రమే ఎంచుకునే వీలుంది. పన్ను రిటర్నులు దాఖలుచేసే సమయంలో వెబ్‌సైట్‌లో కొత్తపన్నువిధానమే డిఫాల్ట్‌గా వస్తుంది. పాతపన్నుల విధానంలో 50వేలవరకూ ప్రామాణికతగ్గింపును అనుమతించారు. ఇపుడు కొత్త పన్ను విధానంఎంచుకున్న వారికి కూడా ఇదే పన్ను మినహాయింపు వర్తిస్తుంది. ప్రతిపాదిత కొత్తపన్న విధానంలో మూడు లక్షలవరకూ పన్నులేవు. మూడునుంచి ఆరులక్షలవరక ఐదు, 6 నుంచి 9 లక్షలవరకూ పదిశాతం, 9నుంచి 12 లక్షలు 15, 12 నుంచి 15 లక్షలవరకూ 20శాతం ఆపై ఆదాయం ఉన్నవారికి 30శాతంగా నిర్ణయించినట్లు బడ్జెట్ వివరాలు పేర్కొంటున్నాయి. అయితే ఆదాయపు పన్ను కొత్త పద్ధతిలో ఉన్నవారికి మాత్రమే ఏడు లక్షలవరకూ ఎటువంటి పన్ను ఉండదని స్పష్టంచేసారు. ప్రస్తుతం దేశంలోని ప్రజల సగటు వాస్తవిక ఆదాయం 50శాతం పెరిగిందని అన్నారు.పన్నువివాదాల్లో చిక్కుకుని సుదీర్ఘకాలంగా ఉన్న స్వల్పమొత్తాల బకాయిలను రద్దుచేస్తున్నారు. 2009-10 మధ్య రూ.25 వేలవరకూ ఉన్న డిమాండ్‌నోటీసులు విత్‌డ్రా చేసారు. 2010-11 నుంచి 2014 వరకూ 15 ఆర్థికసంవత్సరాలమధ్య రూ.10వేలవరకూ ఉన్న డిమాండ్‌నోటీసులను రద్దుచేసారు. చిన్నమొత్తాల్లో ఉన్న ప్రత్యక్షపన్నుల వివాదాస్పద డిమాండ్ నోటీసులను రద్దుచేయాలని కేంద్రం నిర్ణయించింది. ఇక కార్పొరేట్‌రంగానికి 30 నుంచి 22శాతానికిపన్ను తగ్గించారు. కొన్ని నిర్దిష్టమైన తయారీ రంగ సంస్థలకు 15శాతానికే తగ్గించినట్లు కేంద్రం బడ్జెట్‌లోవెల్లడించింది.

## వారం - వర్జ్యం

తేది : 02-02-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
సప్తమి సా.4.03, స్వాతి తె.5.56
వ.ఉ.9.54-11.39,దు.ఉ.9.04-9.49
2) మ.12.52-1.37, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.6.00-7.00
రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ముఖ్యులను కలుసుకుంటారు. రుణాలు చేస్తారు

**వృషభం :** మీరు అనుకున్న ప్రయత్నాలు సఫలం అవుతాయి. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

**మిథునం :** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు

**కర్కాటకం :** మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారు. నూతన అవకాశాలు లాభిస్తాయి.

**సింహం :** సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. ఋణాలు వసూలు అవుతాయి.

**కన్య :** ముఖ్యమైన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. నూతన ప్రయత్నాలలో పురోగతి సాధిస్తారు.

**తుల :** పెద్దల సలహాలు తీసుకుంటారు. ఇంటాబయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం :** వృత్తి వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**ధనుస్సు :** కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మకరం :** వాహనయోగం పొందుతారు. నూతన వస్త్రాలు కొనుగోలు చేస్తారు. దైవదర్శనం.

**కుంభం :** బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం.

**మీనం :** తీర్థయాత్రలు,ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. వస్తులాభాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో, హైదరాబాద్

# రీజనల్ రింగ్‌రోడ్ దక్షిణ భాగంతోనైనా స్పీడెక్కుతుందా?

**భూసేకరణకు నిధుల లేమి.. కేటాయింపులకే పరిమితమైన నిధులు**

**భూసేకరణ కోసం నిధులు విడుదల చేయని ప్రభుత్వం.. ఎన్‌హెచ్ నెంబర్ ప్రకటించని కేంద్రం**

**ఢిల్లీలో కె.వేణుగోపాల్‌రెడ్డి, నితిన్‌గడ్కరీ సమావేశంలో పలుపెండింగ్ రోడ్లకు అనుమతి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** రీజినల్ రింగ్ రోడ్ ఉత్తర భాగం పనులు ఒక అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కి అన్నట్లు కొనసాగుతున్నాయి. మరోవైపు తెలంగాణ ఆర్‌అండ్ బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి దక్షిణ భాగం రీజినల్ రింగ్ రోడ్డు కోసం సమగ్ర సమాచారంతో గురువారం కేంద్ర మంత్రి లోక్ జాతీయ రహదారులల మంత్రి నితిన్ గడ్కారితో ఢిల్లీలో సమావేశమైనారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న జాతీయ రహదారుల అప్‌గ్రేడేషనన్ గురించి ఆయన మంత్రికి వివరిస్తున్నారు.,ఢిల్లీలో కేంద్ర మంత్రి నివాసంలో సుమారు నాలుగున్నర గంటలు తెలంగాణరోడ్లుభవనాలశాఖమంత్రి సమావేశమైనారు. రీజినల్ రింగ్ రోడ్ ఉత్తరభాగం వైపు భూసేకరణకోసం రూ.2600కోట్లు రాష్ట్రప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో కనీసం జాతీయ రహదారినెంబర్ కూడా కేటాయించలేదు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తే రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ ప్రాజక్టుకు మారో ఆరునెలలు జాప్యం జరిగే అవకాశాలు ఉన్నాయి.తెలంగాణ అభివృద్ధికి ఎంతో కీలకమైన రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం పనులు నత్తలతో పోటీ పడుతున్నట్లుగా మారింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రీజినల్ రింగ్‌రోడ్‌కు నిధులు కేటాయింపు జరిగినా 61రోజుల్లో ఈ ఆర్థిక సంవత్సరం ముగిసిపోతుండటంతో వాటిని ఖర్చుచేసే విషయంలో అనిశ్చితి నెలకొంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, వివాదాలు కారణంగా రీజినల్ రింగ్ రోడ్‌కు శాపంగా మారింది. జాతీయ రహదారుల సంస్థ రీజినల్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ రైతులు నిరసన వ్యక్తం చేసినా వేగంగా రూపొందించినారు. భూసేకరణ ప్రక్రియ విషయంపై హస్వదృష్టి పెట్టారు. దీనితో ప్రాజెక్టుకు సంబంధించిన గతంలో విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లు చెల్లకుండా పోయే పరిస్థితి దాపురించింది.లోక్‌సభ ఎన్నికలు జరుగుతుండటంతో ఈ ఏడాది ఓటానకౌంట్ బడ్జెట్ కేంద్రంలో ఉంది.కొత్త ప్రభుత్వం ఏర్పాటై బడ్జెట్ సమావేశాలు జరిపే వరకు రీజినల్ రింగ్ రోడ్డు కాగితాలకు మాత్రమే పరిమితం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

**భూసేకరణరకు వెయ్యికోట్లైన ఇవ్వండి.. ఎన్‌హెచ్ అధికారుల వేడుకోలు**

ఆర్‌ఆర్‌ఆర్ భూసేకరణకు కనీసం వెయ్యి కోట్ల రూపాయలు ఇవ్వండని జాతీయ రహదారుల సంస్థ వేడుకున్నా నాటి బిఆర్‌ఎస్ నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు నిధుల విడులచేయడంలో ఉదాసీనత ప్రదర్శిస్తూనే ఉన్నాయి. కేంద్రప్రభుత్వం దీనితో జాతీయ రహదారి నెంబర్ కేటాయించకుండా కీలకమైన ఈ పనిని పక్కన బెట్టింది.ఆర్‌ఆర్‌ఆర్ ప్రాజెక్టుకు భూసేకరణకోసం రాష్ట్రం తనవంతు సగం వాటాను 2600 కోట్లరూపాయలు ఇవ్వాలని తాత్కాలిక అంచనాలకు అనుగుణంగా జాతీయ రహదారుల సంస్థ రాష్ట్రప్రభుత్వంకు లేఖలు అనేక మార్లు రాసింది. అంతడబ్బు ఒక్కసారి చెల్లించుకోలేమని గత బిఆర్‌ఎస్ పాలకులు తిరస్కరించారు. దీనితో కనీసం వెయ్యి కోట్ల రూపాయలైనా ఇవ్వండని జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ కోరింది.కొత్తగా కొలువు దీరిన ప్రభుత్వంకు కూడా నిధులు ఇవ్వాలని కోరగా వారు కూడా స్పందించలేదు. దీనితో నిధులు చేతిలో లేకుండా భూసేకరణకు అ వార్డులు పాస్‌చేయడం సరికాదని సాంకేతిక ఇబ్బం దులు అనేకం తలెత్తే అవకాశాలు ఉంటా యని కేంద్రం రీజినల్‌రింగ్‌రోడ్‌ను పక్కకు నెట్టేసింది.

**పర్యావరణ అనుమతులకు దరఖాస్తు చేసుకోలేని దుస్థితి**

రహదారుల విస్తరణ వల్ల పర్యావరణ విధ్వంసం జరగడం సర్వసాధారణం .జాతీయ రహదారుల నిర్మాణంకు పర్యావరణ అనుమతులు కీలకం. భారతమాల పరియోజన -1లో కేంద్రం రీజినల్‌రింగ్ రోడ్డు ఉత్తర దిశను చేర్చింది. అలైన్‌మెంట్ అనుమతులు రావడంతో ఎన్‌హెచ్ఏఐ అధికారులు సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, యాదాద్రి జిల్లాలో ప్రజాసదస్సులు నిర్వహించినారు. రైతులు పబ్లిక్ హియరింగ్ సందర్భంగా అనేక అభ్యంతరాలు పెట్టినా వాటిని పూర్తి చేశారు. పర్యావరణ అనుమతులకోసం కేంద్రం దరఖాస్తు చేసేందుకు ఏర్పాటు చేశారు.కానీ నిధుల కొరత ఉండటతో జాతీయ రహదారిగా గుర్తించి కొత్త నెంబర్ కేటాయించలేక పోతున్నది దీనితో ఇక పర్యావరణ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోని దుస్థితి నెలకొందిజ



## అరెస్టును సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన సోరెన్

**రాంచీ, ఫిబ్రవరి 1:** భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన అరెస్టును సవాలు చేస్తూ గురువారం ఆయన పిటిషన్ దాఖలు చేశారు. శుక్రవారం కోర్టు విచారణ జరపనుంది. అరెస్టుకు ముందు రాష్ట్ర ప్రజలు, పార్టీ నేతలను ఉద్దేశించి సోరెన్ ఓ వీడియోను రికార్డు చేశారు. బుధవారం రికార్డు చేసిన ఆ వీడియో తాజాగా వెలుగులోకి వచ్చింది. 'ఇది పన్ను అరెస్టు చేయడం ఖాయంగా కనిపిస్తోంది. దానికి నేనేమీ బాధపడడం లేదు. ఎందుకంటే నేను శిబుసోరెన్ కుమారుడిని. రోజంతా ప్రశ్నించిన తర్వాత నాకు సంబంధం లేని కేసులో అధికారులు అరెస్టు చేయాలని నిర్ణయానికి వచ్చారు వారు ఎలాంటి ఆధారాలను గుర్తించలేదు. ఢిల్లీలోని నివాసంలో సోదాలు నిర్వహించి నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు యత్నించారు. పేదలు, ఆదివాసీలు, దళితులు, అమాయక ప్రజలపై అరాచకాలకు పాల్పడే వారిపై ఇప్పుడు సరికొత్త పోరాటం చేయాల్సి ఉంది' అని సోరెన్ ఆ వీడియోలో అన్నారు.

## తరుణ్ జోషికి రామగుండం సిపిగా అదనపు బాధ్యతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 1:** మల్టీ జోన్ వన్ ఐజి తరుణ్ జోషికి రామగుండం పోలీస్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర డిజిపి రవి గుప్త గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం సీపీగా పనిచేస్తున్న రెమా రాజేశ్వరని అత్యవసరంగా రిలీవ్ అయి తరుణ్ జోషికి బాధ్యతలు అప్పగించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రేమా రాజేశ్వరిని వుమెన్ సేఫ్టీ డిఐజిగా బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించారు.

# ప్రజలను వేధిస్తే... వేటే

**అధికారులను హెచ్చరించిన సిఎం రేవంత్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్‌లో అతి చేసిన విద్యుత్ అధికారులపై చర్యలు**

**డిస్కం డైరెక్టర్‌కు ఉద్వాసన.. ఎస్ఇపై బదలీ వేటు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 1:** ప్రజలను ఇబ్బంది పెట్టి... ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తించే అధికారులపై కఠినంగా ఉంటామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అధికారులు తమకు తోచినట్లుగా సొంత నిర్ణయాలు తీసుకుంటే సహించేది లేదని అన్నారు. ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లాలో రైతులకు సంబంధించిన వ్యవసాయ కనెక్షన్లపై తనిఖీలు చేయటంపై సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సచివాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల సమీక్ష జరుగుతుండగా ఈ అంశం చర్చకు వచ్చింది. రైతుల వ్యవసాయ కనెక్షన్లపై సర్వే చేయాలని చెప్పిందెవరు? తనిఖీ చేయాలని ఆర్డర్లు ఇచ్చింది ఎవరు? అని సమీక్షలో ఉన్న ట్రాన్స్‌కో సిఎండీ రిజ్వీని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకున్నారా లేదా అని ఆరా తీశారు. సమావేశంలోనే ఉన్న డిప్యూటీ సిఎం,విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క స్పందించి... రైతుల కరెంట్ కనెక్షన్ల తనిఖీ,సర్వే చేసిన విషయం తన దృష్టికి వచ్చిందని సిఎంకు వివరించారు. శాఖాపరమైన నిర్ణయమేదీ లేకుండానే డిస్కం డైరెక్టర్(ఆపరేషన్స్) జె.శ్రీనివాస్‌రెడ్డి సొంతంగా ఆదేశాలు ఇచ్చాడని,ఆయన ఆదేశాల మేరకు అక్కడున్న ఎస్ఈ ఎన్ఎస్ఆర్ మూర్తి ఈ చర్యకు పాల్పడినట్లు తెలిపారు.

ఈ వ్యవహారంలోనే డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిని విధుల నుంచి తొలగించామని,ఎస్ఈని అక్కడి నుంచి బదిలీ చేశామని డిప్యూటీ సిఎం జరిగిన సంఘటనను మొత్తం సిఎంకు వివరించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు ప్రయత్నిస్తే ఇలాంటి చర్యలు తప్పవని, తమకు తోచినట్లు సొంత నిర్ణయాలు తీసుకొని ఉద్యోగాలు పోగొట్టుకోవద్దని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు.

# నూతన సాగు పద్ధతులతో నాణ్యమైన అధిక దిగుబడులు

**కిసాన్ అగ్రిషోను ప్రారంభించిన మంత్రి తుమ్మల**

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** కిసాన్ ఫోరం ఆధ్వర్యంలో హైదరాబాద్ హైటెక్స్‌లో కిసాన్ అగ్రి షో ఏర్పాటైంది. దీనిన్ని గురువారం వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రారంభించారు. ఇందులో వ్యవసాయ పరికరాలు, విత్తనాలు, ఆర్గానిక్ సేంద్రీయ వ్యవసాయ ఉత్పాదకాలు, మిషనరీ తదితర వాటిని ప్రదర్శించారు. తద్వారా సాగులో నూతన పద్ధతులను అవలంబించినట్లయితే మంచి, నాణ్యమైన, అధిక దిగుబడులు వస్తాయని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

అంతేకాకుండా ఎగుమతులు బాగా జరిగే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ షోలో వ్యవసాయ, ఉద్యాన రంగంలో వస్తున్న సాంకేతిక పద్ధతులపై రైతులకు అవగాహన కోసం దాదాపు 120 ప్రైవేటు స్టాళ్లు, ప్రభుత్వ శాఖలకు చెందిన 10 స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ నెల 1వ తేదీ నుండి ఐదు రోజుల పాటు హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో




జరగనున్న గ్రాండ్ నర్సరీ మేళాను మంత్రి నాగేశ్వరావు ప్రారంభించారు. అనంతరం రంగు రంగుల పూల మొక్కలు, మెడిసినల్ ప్లాంట్లు, ఇంపోర్టెడ్ ప్లాంట్స్, టిష్యూ కల్చర్ మొక్కలు, హార్టికల్చర్ ఉత్పత్తులు, పండ్లు, కూరగాయల తోటలు, ఎరువులు, ఆర్గానిక్ ఉత్పత్తులు తదితర స్టాళ్లను సందర్శించారు.

## పత్రిభావంతులైన బ్యూరోక్రాట్స్ ఆఫ్ ఇండియా జాబితాలో తెలంగాణకు చెందిన ముగ్గురు మహిళా అధికారులు

**జాబితాలో స్మితాసబర్వాల్, ఆమ్రపాలి, పమేలాసత్పతి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** సవాళ్లను ఎదుర్కొని దేశంలో ప్రజాసేవకు అంకితమైన మహిళా ఐఏఎస్, ఐపీఎస్‌లతో కూడిన జాబితాలో తెలంగాణ అధికారిణులు చోటుసాధించారు. గురువారం బ్యూరోక్రాట్స్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన జాబితాలో స్మితాసబర్వాల్, ఆమ్రపాలికాటా, పమేలా సత్పలి చోటు సాధించారు.

మహిళా ఐఏఎస్, ఐపీఎస్‌లలో స్ఫూర్తిని, జోస్‌ను నింపేందుకు విమెన్ కాటలిస్ట్స్ 2023 ఆధ్వర్యంలో టాప్ విమెన్ ఫర్ఫార్మర్స్ ఆఫ్ ఇండియన్ బ్యూరోక్రసీ పేరుతో మూడో జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో సానుకూల మార్పును సాధించడంలో గణనీయమైన పురోగతిని సాధించిన మహిళా అధికారులు అంటూ తెలంగాణనుంచి ఈ ముగునగరు అధికారుల పేర్లను పేర్కొన్నారు. తమకు ఈ జాబితాలో చోటు దక్కడంపట్ల ఆనందం వ్యక్తం చేస్తూ స్మితాసబర్వాల్ ట్విట్టర్‌లో పోస్టు చేశారు. 2023లో ప్రజాసేవలో గణనీయమైన పురోగతి సాధించిన మహిళా అధికారులు వీరే అంటూ ట్వీట్ చేశారు.

# బైపాస్ నిర్మాణంతో రైళ్ల ఆలస్యానికి చెక్

**మౌలాలి సనత్‌నగర్ మధ్య రెండో లైను**

**ప్రధాన రైల్వే స్టేషన్లకు ప్రత్యామ్నాయంగా చర్లపల్లి స్టేషన్**

**ప్రణాళికలు సిద్ధం చేస్తున్న రైల్వే శాఖ**

**సికిందరాబాద్ స్టేషన్‌లో రైళ్ల సంఖ్యకు సరిపోని ప్లాట్‌ఫాంలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే కేంద్రమైన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రైళ్ల సంఖ్యకు సరిపోను ప్లాట్ ఫాంలు లేకపోవడం ప్రయాణికులకు పెద్ద సమస్యగా మారింది. ఈ జోన్ పరిధిలో వందేళ్ల క్రితం నిర్మించిన రైల్వే స్టేషన్లు విస్తరణకు నోచుకోవడం లేదు. రైళ్లు, ప్రయాణికుల సంఖ్య పెరగడంతో స్టేషన్లు ఒత్తిడిని తట్టుకోలేకపోతున్నాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో 10 ప్లాట్‌ఫాంలు ఉండగా 236 రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. ఇవి ఆగేందుకు ఖాళీ లేకపోవడంతో ఎంతో దూరం నుంచి వేగంగా వచ్చిన అనేక రైళ్లు నగర శివార్లలోనే నిలిపివేసే పరిస్థితి నెలకొంది. ఎన్నో ఏళ్లుగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఈ సమస్యకు పరిష్కారంగా సనత్‌నగర్ మౌలాలి మధ్య రెండో లైనుతో పరిష్కారం అవుతుంది. దీంతో సికింద్రాబాద్ స్టేషన్‌కు వెళ్లాల్సిన పనిలేకుండా బైపాస్ చేయడానికి వీలవుతుంది. ప్రస్తుతం దీనికి సంబంధించి రైల్వే శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. మరోవైపు, నగరంలోని మూడు ప్రధాన రైల్వే స్టేషన్లకు ప్రత్యామ్నాయంగా చర్లపల్లి స్టేషన్ సిద్ధమవుతోంది. ఇక్కడ దిగేసి ఓఆర్‌ఆర్ ద్వారా వివిధ ప్రాంతాలకు సొంత వాహనాల్లో చేరుకోవచ్చు. ఎంఎంటీఎస్ రెండో దశ పూర్తయితే ఈ సర్వీసులు సైతం చర్లపల్లిలో దిగే వారికి అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే చర్లపల్లి దాటిన తరువాత ఘట్‌కేసర్ వరకు రెండో దశ నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధమైంది. విజయవాడతో పాటు దూర ప్రాంతాల నుంచి వచ్చే రైళ్లు చర్లపల్లిలో ఆగి మౌలాలి మీదుగా సనత్‌నగర్ అక్కడి నుంచి లింగంపల్లికి చేరుకోవచ్చు. మౌలాలి సీతాఫల్‌మండి మధ్య ఎంఎంటీఎస్ రెండో దశలో భాగంగా రెండో లైను వేశారు. ఇది కూడా సిద్ధమైతే కాచిగూడకు వచ్చే రైళ్లను సికింద్రాబాద్ స్టేషన్‌కు వెళ్లకుండానే బైపాస్ చేసే అవకాశం లభిస్తుంది. కాగా, విజయవాడ నుంచి ముంబై వైపు వెళ్లే రైళ్లు సికింద్రాబాద్ స్టేషన్‌కు వెళ్లకుండా మౌలాలి సనత్‌నగర్ మార్గంలో నడిపేందుకు అవకాశం లభించింది. చర్లపల్లి నుంచి మౌలాలి తరువాత సనత్‌నగర్, హైటెక్ సిటీ, లింగంపల్లి స్టేషన్ల మీదుగా వెళ్లేందుకు అవకాశం లభిస్తుంది. మార్చి నాటికి సిద్ధం కానున్న చర్లపల్లి స్టేషన్‌తో ఈ సమస్యకు పరిష్కారం లభించనుందని రైల్వే అధికారులు పేర్కొంటున్నారు. మరోవైపు, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులను కూడా రైల్వే శాఖ ఇప్పటికే ప్రారంభించింది. ఈ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇవి కూడా పూర్తయి అన్ని ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి వస్తే ప్రయాణికులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం లభించినట్లవుతుందని రైల్వే శాఖ ఉన్నతాధికారులు తెలిపారు.

# పెరిగిన వ్యయాలు.. తరుగుతున్న రాబడులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరిగినప్పటికీ వ్యయాలు అంతేస్థాయిలో పెరిగాయని కాగ్(కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) వెల్లడించింది. చివరి త్రైమాసికానికి చేరిన తరుణంలో డిసెంబర్ నాటికి 57శాతంపైగా ఆదాయం సమీకరించుకున్నది. ప్రస్తుత ఆర్థిక ఏడాది బడ్జెట్‌లో రూ. 2,16,566 కోట్ల రెవెన్యూ రాబడి అంచనాల్లో డిసెంబర్ చివరికి రూ. రూ. 1,25,002కోట్లకు చేరింది. ప్రస్తుత ఆర్థిక ఏడాది ఉన్న మిగిలిన మూడు నెలలపై ఆందోళన నెలకొంటోంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే భారీ లోటు తప్పకపోవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**లోటు ఖాయమనే సంకేతాలు..**

రాష్ట్ర ఆదాయం, వ్యయాలు అంతే స్థాయిలో కొనసాగుతున్నాయి. చివరి త్రమాసికంలో మరో రూ. 90వేల కోట్ల పన్నుల ఆదాయం గగనమేనని అర్థమవుతోంది. దీంతో భారీ లోటు ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాజా

**అప్పులు మినహా పెరగని ఆదాయం**

**డిసెంబర్‌లో స్వల్ప పెరుగుదల**

**లక్ష కోట్లకు చేరిన రాబడులు**

**డిసెంబర్ నాటికి రాష్ట్ర రాబడి వ్యయాలపై కాగ్ నివేదిక**

**లోటు దిశగా ప్రస్తుత ఆర్థిక యేడాది అంచనాలు**

డిసెంబర్ నెలాఖరు నాటికి రాష్ట్ర ఆదాయ వ్యయాల స్థితిగతులపై కాగ్ నివేదిక ఇచ్చింది. గడచిన మూడు త్రైమాసికాల్లో రాష్ట్ర ఖజానాకు రూ. 1,61,000 కోట్ల ఆదాయరాగా, పన్నుల ఆదాయం ఇందులో రూ. లక్ష కోట్లుగా ఉంది. డిసెంబర్‌లో పన్నుల ఆదాయం గణనీయంగా పెరిగి రూ. 12 వేల కోట్ల మార్కుకు చేరింది. పన్నేతర ఆదాయాలు రూ. 20వేలకోట్లుగా నమోదైంది. కేంద్ర గ్రాంట్లు రూ. 5వేలకోట్లే ఉన్నాయి. దీంతో ఇంకా మూడు నెలలు మిగిలి ఉండగానే రాష్ట్ర ప్రభుత్వం మొత్తంగా రూ. 1.56లక్షల కోట్ల వ్యయం చేసింది. అప్పులను 95శాతం తీసుకున్నది. పన్నేతర ఆదాయాలను లక్ష్యం చేరింది. కానీ కేంద్ర పన్నుల వాటా, గ్రాంట్లలో ఎప్పటిలాగానే కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చూపింది. దీంతో లక్ష్యం చేరేందుకు రెవెన్యూ రాబడుల్లో పన్నుల రూ. 1,52,499 కోట్లు అంచనా వేయగా ఇందులో రూ. 99,693కోట్లు సమకూరింది. పన్నుల ఆదాయంలో లక్ష్యం 65శాతంగా ఉంది. జీఎస్టీ పన్నులు రూ. 34,147కోట్లు, స్టాంపులు రిజిస్ట్రేషన్ల రూపంలో రూ. 10,654కోట్లు, అమ్మకం పన్నుల ద్వారా రూ. 22,251కోట్లు ఎక్సైజ్ పన్నుల రూపంలో రూ. 16,500కోట్లు, కేంద్ర పన్నుల్లో వాటా రూ. 10,252కోట్లు, ఇతర పన్నుల రూపంలో రూ. 5885 కోట్లు ఖజానాకు చేరాయి. అయితే సొంత వనరుల రాబడుల్లో ఒక్క ఎకనైజ్ శాఖ మాత్రమే 82శాతం లక్ష్యం చేరింది. అయితే నవంబర్‌లో పన్నుల రాబడి కొంత మందగించగా, డిసెంబర్‌లో స్వల్పంగా పెరుగుదల నమోదైంది. డిసెంబర్‌లో రాబడులు పుంజుకున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పన్నుల ఆదాయం అత్యధికంగా ఆగష్టులో రూ, 12,729కోట్లు ఖజానాకు చేరగా, డిసెంబర్లఓ రూ. 12,609కోట్లుగా నమోదైంది.

**పన్నేతర ఆదాయాలు 89 శాతానికి..**

పన్నేతర రాబడి రూ. 20,331కోట్లుగా డిసెంబర్ చివరి నాటికి ఖజానాకు చేరింది. పన్నేతర రాబడుల అంచనాలు రూ. 22808కోట్లలో రూ. 20,331కోట్లకు లక్ష్యం చేరింది. అంటే పన్నేతర ఆదాయాలు మాత్రమే 89శాతంగా చేరడం గమనార్హం. కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ. 41,259కోట్లు అంచనా వేయగా కేవలం రూ. 4978కోట్లు మాత్రమే కేంద్రం విడుదల చేసింది. ఇది కేవలం 12శాతం మాత్రమే కావడం గమనార్హం.

**అప్పులు..**

రాష్ట్ర ఆర్థిక పరిస్థఇతి నానాటికీ దిగజారుతోంది. రాబడులు తగ్గుతున్నా వ్యయాలు పెరుగుతూ అప్పులు అనివార్యమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఖజానపై అప్పుల భారం పెరుగుతోంది. గడచిన తొమ్మిది మాసాల్లో మొత్తం రుణాలు ఈ ఏడాదిలో రూ. 36,536కోట్లకు చేరుకున్నాయి. బడ్జెట్‌లో ఈ ఏడాది అప్పులు రూ. 38,234కోట్లలో చివరి త్రైమాసికం మిగిలి ఉండగానే రూ. 36వేల కోట్లు సమకూర్చుకున్నారు. దీంతో అప్పుల లక్ష్యం 95శాతం చేరింది. దీంతో డిసెంబర్ చివరికి చేరే సరికి రాష్ట్ర మొత్తం అన్ని రకాల ఆదాయాలు రూ. 1,61,565కోట్లుగా ఖజానాకు చేరింది. ప్రభుత్వం ఇదే సమయంలో అన్ని రకాలుగా చేసిన వ్యయాలు రూ. 1,56,078కోట్లుగా ఉంది. ఇందులో రెవెన్యూ వ్యయం రూ. 1,24,679 కోట్లుగా, మూలధన వ్యయం రూ. 31,399 కోట్లుగా ఉంది. వడ్డీల చెల్లింపులకు తొమ్మిది నెలల్లో రూ. 16,998కోట్లను, వేతనాలకు రూ. 29,337కోట్లు, పెన్షన్లకు రూ. 12489కోట్లు, రాయితీలకు రూ. 6679కోట్లు ఖర్చు చేశారు.

# సలహాదారులపై ఖర్చు రూ. 680 కోట్లు

**వైఎస్సార్సీ పాలనలో ప్రజాధనం సలహాదారుల పాలు : నాదెండ్ల**

**అమరావతి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** వైసిపి ప్రభుత్వం సలహాదారులకు పెట్టిన ఖర్చు అక్షరాలా రూ.690 కోట్లు అని, ఇందులో ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కోసం పెట్టిన ఖర్చే రూ.140 కోట్లు జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఇంత భారీగా ప్రజాధనాన్ని వెచ్చించి ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వ సలహాదారులు ఈ ప్రభుత్వానికి ఇచ్చిన సలహాలు ఏంటో? ఆ సలహాలు వల్ల తీసుకున్న నిర్ణయాలు, వాటి వల్ల అందిన అభివృద్ధి ఫలాలు, అసలు ఎవరికి ఎంత మొత్తం ఖర్చు చేశారో ప్రభుత్వం శాసన సభ సమావేశాల్లో సమాధానం చెప్పాలని మనోహర్ డిమాండ్ చేశారు. సుమారుగా 89 మంది సలహాదారులు ఉన్నారని, ఈసిఎంకు తన ప్రభుత్వంలో సలహాదారులు ఎంత మంది ఉన్నారో , వారి పేర్లేమిటో సిఎంకు కూడ తెలియదన్నారు. అసలు ఈ సలహాదారుల వివరాలను ప్రభుత్వం అత్యంత రహసనయంగా ఎందుకు ఉంచుతుందో కూడ బయటపెట్టాలని ఆయన కోరారు. గురువారం ఇక్కడి పార్టీ కేంద్ర కార్యాలయంలో మనోహర్ మీడియాతో మాట్లాడారు. ఇబ్బడి ముబ్బడిగా, ఏ అర్హత లేకున్నా, వైకాపా ప్రభుత్వం నియమించిన సలహాదారుల విషయంలో ప్రభుత్వం మొదట్లోనే కేసును ఎదుర్కొందని అన్నారు. సలహాదారుల సంఖ్య చూసి జిల్లా కలెక్టర్లకు కూడా సలహదారులను నియమిస్తారేమో అని గౌరవహైకోర్టు ఆశ్చర్యపోయిందని మనోహర్ గుర్తుచేశారు.. సలహాదారులు కూడ ప్రజాసేవకు నియమితులైనవారే అని, అంతా తగిన అర్హుతలు ఉన్నవారినే నియమించామని కూడ ప్రభుత్వం తెలియజేసిందన్నారు.

**సలహాలతో తీసుకొచ్చిన పాలసీలు ఏమిటి?**

సలహాదారులు సైతం సిఎంను, ప్రభుత్వ అధికారులను కలవలేని దౌర్భాగ్య పరిస్థితి ఉందన్నారు. దీంతోనే వైకాపా నియమించిన సలహాదారుల్లో కొందరు రాజీడపలేని వ్యక్తులు ఉన్నారని, వారు రాజీనామా చేసి వెళ్లిపోయారని తెలిపారు. సుభాష్‌గార్గ్, రామచంద్రమూర్తి, జుల్ఫీప వంటివారు ఈ ప్రభుత్వం తమ సలహాలు ఎవరూ వినేవారే లేరని తెలుసుకుని వెళ్లిపోయారని అన్నారు. అయితే వైకాపా ప్రభుత్వంలో 'తమ' అనుకున్న వారి కోసం వేతనాలు, వారి ఖర్చులు, ఇతర సిబ్బంది ఖర్చుల కోసం రూ.680 కోట్లు వెచ్చించారని అన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 160

**మరొకరు మృతి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 160 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒక్కరు మృతి. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,25,605కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,90,819 మంది కోలుకోగా 1338 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,448కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,75,171 కి చేరగా,80,26,371 మంది వరకు కోలుకున్నారు.1,48,584 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,495కి చేరింది.అందులో 68,45,332 మంది కోలు కున్నారు.72,099మంది మరణించారు.

## తెలంగాణలో ముందే వచ్చిన వేసవి!

**నెల రోజులు ముందే మొదలైన ఎండలు**

**పలు ప్రాంతాల్లో 35 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు**

**వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా తెలంగాణలో వేసవి కాలం దాదాపు నెల రోజుల ముందు నుండే ప్రారంభమైంది. ఈ ఏడాది వేసవి కాలం మార్చి 1వ తేదీ నుండి ప్రారంభం కానుండగా, ఇప్పటి నుండే ఉష్ణోగ్రతలు పెరిగి క్రమేపీ ఎండలు పెరుగుతున్నాయి. తెలంగాణలోని వివివిధ ప్రాంతాల్లో ప్రధానంగా హైదరాబాద్‌లో కనిష్ట ఉష్ణోగ్రత 19 డిగ్రీలు కాగా, గరిష్టంగా 34 నుండి 35 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అలాగే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 20.9 డిగ్రీలు, గరిష్ట ఉష్ణోగ్రతలు 34 డిగ్రీలకు పైబడి రికార్డవుతున్నాయి. పగటి పూట భారీగా ఉష్ణోగ్రతలు పెరుగుతుండగా, రాత్రి సమయాల్లో సైతం కనిష్ట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి.

ఆదిలాబాద్ జిల్లాలోని అర్లిటీ వంటి కొన్ని ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో ఇంకా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదై ఒక మాదిరి చలి కొనసాగుతోంది. అయితే పగటి పూట ఉష్ణోగ్రతలు రెట్టింపు నమోదవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో హైదరాబాద్‌లో వేసవి తరహా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎప్పుడైనా ఫిబ్రవరిలో గరిష్ట ఉష్ణోగ్రత 19 డిగ్రీ వరకూ నమోదయ్యేవి. కానీ ఈసారి 34 డిగ్రీలు నమోదు కావడం విశేషం. హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌లో గరిష్ట ఉష్ణోగ్రత 34.9 డిగ్రీలుగా నమోదైంది. ఖైరతాబాద్‌లో 35.1 డిగ్రీలు, ఆసిఫ్‌నగర్‌లో 34.6 డిగ్రీలు, షేక్‌పేట్‌లో 34.8 డిగ్రీలు, అమీర్‌పేట్‌లో 35 డిగ్రీలు రికార్డయ్యాయి. ఇక రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సైతం కనిష్ట, గరిష్ట ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్నాయి

వార్త

చికిత్సకు అందని రోగం ఏదైనా ఉన్నదంటే అది అహంభావం మాత్రమే.

- వివేకానంద

# నిర్మలమ్మ పద్దుపై పెదవి విరుపు!

పార్లమెంటులోఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ తాత్కాలిక బడ్జెట్ మాత్రమే కావడంతో పెద్దగా ఎవ్వరూ ఆశలు పెంచుకోలేదు. నాలుగునెలల కాలం తర్వాత మళ్లీ కొత్తప్రభుత్వం సమగ్ర బడ్జెట్‌కు రూపకల్పన జరిగే అవకాశం ఉండటంతో ఆదిశగానే అన్ని వర్గాలూ ఆలోచించాయి. 47.65 లక్షలకోట్లతోప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కొత్త తాయిలాలు ఎక్కడా కనిపించలేదు. అయితే కేటాయింపులు మాత్రం ఘనంగానే కనిపిస్తున్నాయి. అత్యవసరమైన కీలక శాఖలకు సంక్షేమ పథకాలకు ఎక్కడా అంతరాయం లేకుండా మాత్రం చూసుకున్న ఆర్థిక మంత్రి ఈసారి బడ్జెట్‌లో పిఎం కిసాన్‌నిధిని పెంచుతారని అందరూ ఆశించారు అదేమీ కనిపించకపోవడం పట్ల రైతాంగం కొంత నిరాశకు లోనయింది. రైతు సంక్షేమానికి 1.27 లక్షలకోట్లు కేటాయించారు. రసాయనాలు ఎరువులకు 1.68 లక్షలకోట్లు కేటాయింపులు జరిగాయి. ఇక సామాన్య మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఆశించే ప్రజాపంపిణీ, ఆహారం విభాగానికి మాత్రం 2.13 లక్షలకోట్లు కేటాయింపులు జరిపారు. సహజంగానే ఎన్నికలకు ముందుప్రవేశపెట్టిన బడ్జెట్ కావడంతో తాత్కాలిక బడ్జెట్ అయినా ఎంతో కొంత కేటాయింపులు ఉంటాయని అందరూ ఆశించారు. పన్నుశ్లాబ్‌లను మాత్రం యధాతథంగానే కొనసాగించారు. ఏడు లక్షలవరకూ ఎలాంటి పన్నులుండవని వేతన జీవులకు ఊరటనిచ్చారు. అలాగే పన్ను శ్లాబుల పరంగా కార్పొరేట్ పన్నుల్లో 30శాతం వరకూ ఇప్పటివరకూ ప్రత్యక్ష పన్నుల్లో వసూళ్లు ఉండేవి. ఇపుడు ఆ 30 శాతాన్ని 22శాతానికి తగ్గిస్తున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఇక ఎగుమతులు, దిగుమతులపై ఇచ్చే ప్రోత్సాహకాల పట్ల ప్రస్తావన రాలేదు. రవాణారంగానికి ఇచ్చే ప్రాధాన్యత కూడా కొంతపెరిగింది. ఎక్కువ మూలధన వ్యయం కేటాయింపులు పెంచడంవల్ల వనరులు పెరిగి అభివృద్ధికి ఊతం ఇస్తుంది. వీటితో పాటు నిరుద్యోగం కూడా కొంత మేర తగ్గుతుందని అంచనావేసిన కేంద్రం 11.11 లక్షల కోట్లను మూలధన వ్యయం కింద కేటాయించారు. మౌలికవనరుల వృద్ధి ఉంటేనే జాతీయ వనరుల అభివృద్ధిజరుగుతుందని భావిస్తున్న ప్రభుత్వం అందుకు సంబంధించి భారీ కేటాయింపులే చేసింది. అదేవిధంగా ఆర్థికలోటును 4.5శాతానికి తీసుకురావాలి. అప్పుడే నిధుల వినియో గంలో సమ తుల్యత పెరుగుతుంది. గత ఏడాది బడ్జెట్‌లో మూలధన వ్యయం 10 లక్షల కోట్లుగా ఉంది. అదే ఈ ఏడాది బడ్జెట్‌లో 11.11 లక్షల కోట్లకు పెంచింది. అలాగే రవాణా రంగం వృద్ధికోసం రైల్వేలకు సైతం సముచితప్రాధాన్యం ఇచ్చినట్లు కనిపిస్తోంది. మూడు కారిడార్లుగా వృద్ధిచేయ నున్నామని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. సరకు రవాణాకు ఎలాంటి అంతరాయం లేకుండా వివిధ విభాగాలకు ప్రత్యేకకారిడార్లు ఏర్పాటు చేయడంద్వారా రవాణా రంగాన్ని మరింత వృద్ధిచేయ వచ్చన్న భావనతో మూడు కారిడార్లు పనిచేస్తాయని అంచనా. వీటిలో పారిశ్రామిక రంగం, ఓడరేవుల కనెక్టివిటి, హైట్రాఫిక్ డెన్సిటీ కారిడార్లను ఏర్పాటు చేయాలనినిర్ణయించారు. అంతేకాకుండా 40 వేలవరకూ ప్రస్తుతం కొనసాగుతున్న సాధారణ బోగీలను వందే భారత్ స్థాయి బోగీలకు తీసుకు రావాలని నిర్ణయించి నట్లు కేంద్ర బడ్జెట్ స్పష్టంచేస్తోంది. అన్నింటి కంటే ఆరోగ్యరంగానికి సముచిత ప్రాధాన్యం లభించింది. కొత్తగా సర్వైకల్ క్యాన్సర్‌కు వ్యాక్సినేషన్ చేయడంతో పాటు మరిన్ని వైద్యకళాశాలలను కూడా ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. అంతేకాకుండా సామాన్యునికిసైతం కార్పొరేట్ వైద్యం అందుబాటులో ఉండాలని ప్రవేశపెట్టిన ఆయుష్మాన్‌భారత్‌కు 7500 కోట్లు కేటాయించడం పట్ల కొంత హర్షం వ్యక్తం అవుతోంది. 9-14 ఏళ్ల బాలికలే ఎక్కువగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారిన పడుతున్నారన్న సర్వేలకు అనుగుణంగా ఈసారి అదనపు నిధులు కేటాయించారు. పిల్లల్లో రోగనిరోధకశక్తిని పెంచేందుకు తెచ్చిన యువిన్ ప్లాట్‌ఫామ్‌ను దేశవ్యాప్తంగా చేయాలని నిర్ణయించింది. టెక్నాలజీతోపాటు కొత్త ఆవిష్కరణలు, పరిశోధనలకు లక్షకోట్ల నిధులు కేటాయింపులు జరిపారు. మిషన్ టెక్‌కింద ఈరంగం పరిశ్రమలకు 50 ఏళ్లపాటు వడ్డీలేని రుణాలను అందిస్తారు. గత ఏడాది రెండుకోట్ల ఇళ్ల నిర్మాణం చేసామని, ఈ ఏడాది కూడా పీఎం ఆవాస్ యోజన కింద రెండుకోట్ల ఇళ్ల నిర్మాణంజరుగుతుందని ప్రకటించారు. సామాన్య మధ్య తరగతి ప్రజలకోసమే ఈసారి హౌసింగ్ స్కీమ్ కేటాయింపులు పెరిగాయి. కొత్త గృహపథకం కూడా ప్రకటించారు. కోటి ఇళ్లకు రూఫ్ టాప్ సోలార్‌పవర్‌ను ప్రకటించడంతో పాటు కొత్తగా రెండుకోట్ల ఇళ్లనిర్మాణం చేపడతామని ప్రకటించారు. మూడు కోట్ల ఇళ్లనిర్మాణ లక్ష్యం ఉందని, కోటి ఇళ్లకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్‌కూడా అందించాలని చెప్పిన నిర్మలమ్మ తన ప్రసంగంలో దిగువస్థాయి వర్గాలను సంతృప్తిపరచాలని ప్రయత్నించారు. పర్యాటక రంగానికిమాత్రం బడ్జెట్‌లో ప్రాధాన్యత పెరుగుతోంది. యుపిలోప్రారంభించిన అయోధ్య రామమందిరం నుంచి లక్షద్వీప్ ఇతరత్రా కీలక ప్రాంతాలను అభివృద్ధిచేయడంతోపాటు ఈశాన్య పర్యాటకరంగాన్ని వృద్ధిచేయాలన్న లక్ష్యం కనిపిస్తోంది. ఇక పెట్టుబడులప్రోత్సాహకాలకు సంబంధించి ప్రత్యేకప్రస్తావనలు లేకపోయినా గత ఏడాది బడ్జెట్‌లో ఉన్న కేటాయింపులు యధావిధిగానే కొనసాగుతాయన్న ఆశలతో కార్పొరేట్‌రంగం ఉంది. మొత్తంగాచూస్తే కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఎన్నిలకు ముందుప్రవేశపెట్టే తాత్కాలిక బడ్జెట్‌గానే ఉందని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు.



తెలివిగల వ్యక్తికి తప్పనిసరిగా ఎల్లప్పుడూ ఉండే లక్షణం ప్రతి విషయాన్ని తెలుసుకోవాలనే ఆతృత.

శామ్యూల్ జాన్సన్



జీవితం అంటే ఒక సమస్య నుంచి మరొక సమస్యకు ప్రయాణం మాత్రమే. ఏ సమస్యలూ లేని జీవితం ఉండదు.

జార్జిమూల్

# ప్రజావాక్కు



### దుష్ప్రభావాలకు దూరంగా..

స్మార్ట్‌ఫోన్ల ద్వారా పిల్లలు వయసుకు తగని విషయాలను తెలుసుకుంటున్నారు. పరిచయాలను పెంచుకుంటున్నారు.దీంతో చదువులు దెబ్బతింటున్నాయి. ఏకాగ్రత కోల్పోతున్న పిల్లలు ఒత్తిడి, గందరగోళానికి గురై తల్లిదండ్రులకు సమస్యగా మారుతున్నారు. ఫీజులు వసూలు, మార్కుల సాధనే తమ బాధ్యతగా పాఠశాలలు, కళాశాలలు వ్యవహరిస్తున్నాయి.మనోవైజ్ఞానిక నిపుణులతో ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలి. ఇంటా బయటా పాఠశాలల్లో నిరంతరం కనిపెడుతుండాలి.

-తూలుగు రమణారావు, అక్కారపల్లి

### నోటిఫికేషన్ విడుదల చేయాలి

గత ప్రభుత్వం జారీచేసిన 5089 టీచర్ పోస్టులకు ఖాళీగా ఉన్న మిగతా 15వేల పోస్టులు జత చేసి 20 వేల టీచర్ పోస్టులకు మెగా డీయస్సీ అనుబంధ నోటిఫికేషన్ జారీ చేసి షెడ్యూల్ ఇవ్వాలి. లక్షలాది మంది అభ్యర్థులు గత ఏడు సంవత్సరాలుగా టీచర్ పోస్టుల భర్తీ కోసం ఎదురు చూస్తున్నారు. కొత్త ప్రభుత్వం త్వరగా చర్యలు తీసుకొని లోక్‌సభ ఎన్నికల కోడ్ వచ్చేలోపే డి.యస్సీ అనుబంధ నోటిఫికేషన్ జారీ చేయాలి. ఇప్పటికే 1.77 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. అనుబంధ నోటిఫికేషన్ జారీ చేసిగతంలో అప్లయ్‌చేయని అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలి. ఒకవేళ ప్రభుత్వం టీచర్లబదిలీలు ప్రమోషన్స్ ప్రక్రియ చేపట్టాలి అనుకుంటే డీ.యస్సీ షెడ్యూల్ ఇచ్చి పరీక్షలకు నాలుగు లేదా ఐదునెలల సమయం ఇచ్చి ఆలోపు టీచర్ల బదిలీలు ప్రమోషన్స్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలి.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, హైదరాబాద్

### పెరుగుతున్న అసమానతలు

ఉజ్వల, ప్రధానమంత్రి అన్న యోజన, ప్రధాన మంత్రి జన్‌దన్ యోజన లాంటి పథకాలు ఫలించి భారత్ నేడు పేదరిక రేఖలో మెరుగుపడింది. కానీ భారతదేశంలో మూడుశాతం జనాభా చేతిలో 60 శాతం సంపద పోగుపడడం వల్ల పేదరిక అసమానతలు పెరిగిపోతున్నాయి. అందువల్లనే భారత్ ఇంకా అమృతకాలంలోను మధ్యస్థ స్థాయి ఆదాయ దేశంగా ఉన్నది. కాబట్టి సుస్థిర సమ్మిళిత ఆదాయ దేశంగా పరిణమించాలి అంటే ఆదాయం వికేంద్రీకృతం కావాలి..

-భారత అవినాష్, జనగామ

### పెరుగుతున్న అసమానతలు

ఉజ్వల, ప్రధానమంత్రి అన్న యోజన, ప్రధాన మంత్రి జన్‌దన్ యోజన లాంటి పథకాలు ఫలించి భారత్ నేడు పేదరిక రేఖలో మెరుగుపడింది. కానీ భారతదేశంలో మూడుశాతం జనాభా చేతిలో 60 శాతం సంపద పోగుపడడం వల్ల పేదరిక అసమానతలు పెరిగిపోతున్నాయి. అందువల్లనే భారత్ ఇంకా అమృతకాలంలోను మధ్యస్థస్థాయి ఆదాయ దేశంగా ఉన్నది. కాబట్టి సుస్థిర సమ్మిళిత ఆదాయ దేశంగా పరిణమించాలి అంటే ఆదాయం వికేంద్రీకృతం కావాలి.

-భారత అవినాష్, జనగామ

### ప్రభుత్వ బడుల్లో ఐబి సిలబస్

ఎపిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జాతీయ ఐబి సిలబస్ ప్రవేశపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం హర్షణీయం. ఈ మేరకు విద్యాశాఖ, ఐబి అధికారుల మధ్య ముఖ్యమంత్రి సమక్షంలో ఒప్పందం జరిగింది.ఈ ఒప్పందం ప్రకారం వచ్చే విద్యా సంవత్సరంలో ఐబి బోధనపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. 2025 జూన్ నుంచి ఒకటో తరగతిలో ఐబి సిలబస్ బోధన ప్రారంభమవుతుంది. ఏటా ఒక్కో తరగతికి సిలబస్ విస్తరిస్తారు. రాబోవు తరాలకు నాణ్యమైన విద్యను అందించడానికి ఈ ఒప్పందం ఎంతగానో ఉపకరిస్తుంది. ఆటపాటల బోధనతో ప్రారంభమయ్యే ఐబి విధానంలో గణితం,సైన్స్, ఆర్ట్స్‌లతోపాటు మాతృభాషలు, విదేశీ భాషలు నేర్చుకోవడానికి పిల్లలకు శిక్షణ ఇస్తారు. ఈ విధానం అమలయితే విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపడతాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### రీడర్స్ కమిటీ ఏర్పాటు చేయాలి

గ్రంథాలయాలు దేవాలయాలతో సమానం. అవి నేడు విజ్ఞాన కేంద్రాలుగా విరజిల్లుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రంథాలయంలో పాఠకుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. గ్రంథాలయాల అభివృద్ధికి గాను మౌలిక వసతులకు గాను దినపత్రికలు, వారపత్రికలు మ్యాగ్జిన్ పోటీ పరీక్షలకు సంబంధించిన విలువైన పుస్తకాలను ప్రభుత్వం ద్వారా పొందడం కోసం గతంలో వలె రీడర్స్ కమిటీలను నియమించాలి. రాష్ట్రంలో ఉన్న జిల్లా గ్రంథాలయాల పాలక మండలిలను ఏర్పాటు చేయాలి. గ్రంథాలయాలు సమయపాలన పాటించే విధంగా పర్యవేక్షణ అవసరం.గ్రంథాలయాలకు విద్యార్థులు యువకులు వచ్చే విధంగా ప్రోత్సహించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com


# పదవీ కాలం ముగిసినా.. పరిష్కారం లేదా?

**గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వాలు ఇలా స్థానిక సంస్థల పాలనను నిర్వీర్యం చేస్తున్నాయి. మళ్లీ ప్రత్యేక అధికారుల పాలనలోకి పోతున్నవేళ ఎన్నో ఆశలతో ఎన్నుకున్న ఈ ప్రభుత్వమైనా పెండింగ్ బిల్లులను ఇచ్చి సర్పంచులను, స్థానిక సంస్థలను కాపాడవలసిన బాధ్యత ఉందని గమనించండి. పదవీ కాలం ముగుస్తున్నవేళ మానవతా దృక్పథంలో ఈ నిధులను విడుదల చేయాలని రాజకీయ విశ్లేషకులు, బాధిత సర్పంచులు స్థానిక సంస్థల ప్రజలు భావిస్తున్నారు. ఇక పరిశీలించి, పరిష్కరించాల్సిన బాధ్యత నూతన ప్రభుత్వం పైనే ఉంది. వాస్తవంగా ఆయా సంస్థల పదవీకాలంలోనే నిధులు మంజూరు చేసే విధానం అమలు చేసి, సరికొత్త చరిత్రకు ప్రభుత్వం శ్రీకారం చుట్టాలి.**



మేకిరి దామోదరం

మన దేశంలో పరిపాలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు,స్థానిక సంస్థల ద్వారా కొనసాగుతుంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు క్రమం తప్పకుండా ఎన్నికలు జరుగుతుంటాయి. కానీ దేశానికి పట్టులకొమ్మలైన పల్లెలు చిన్న, మధ్యరకమైన పట్టణాల్లో స్థానిక సంస్థల పాలన సజావుగా సాగితేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనా విధానాలు క్షేత్ర స్థాయిలో అమలు జరిగి అభివృద్ధికి మార్గం సుగమవుతుంది. కానీ అనేక కారణాలతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, నిధుల విడుదల, అధికారాలు, స్థానిక సంస్థల హక్కుల రక్షణలో ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నాయి. స్థానిక సంస్థల స్వతంత్రతను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయి. అంతేకాదు స్థానిక సంస్థల పదవీకాలం ముగిసినా ఎన్నికల నిర్వహణ అనేక కారణాలతో వాయిదాలు వేస్తూ, ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగడం చూస్తున్నాం. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మారినప్పుడల్లా నిధుల విడుదలలో జాప్యం జరుగుతుంది. దీని మూలంగా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం, వ్యక్తిగత ప్రతిష్టకుపోయి అప్పులు తెచ్చి పనులు చేస్తే నిధులు రాకపోవడం జరుగుతుంది. రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానాలతో చాలా మంది పంచాయితీ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.'పల్లెలో ఈ దేశానికి పట్టు కొమ్మలన్న' గాంధీజీ మాటలు గంగలో కలిసిపోతున్నాయి. ఇలా మన తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం గడిచిన పది సంవత్సరాలుగా స్థానిక సంస్థల పంచాయతీలకు సకాలంలో నిధులు ఇవ్వలేకపోయింది. మళ్లీ ప్రభుత్వం రావాలని అనేక హామీలను గుప్పించిన పంచాయతీ సర్పంచులచే పనులు చేయించి నిధులు రాకపోవడంతో 20మంది దాకా సర్పంచులు ఆత్మహత్య చేసుకున్న వైనం చూసాం. మరోవైపు పంచాయతీల పదవీకాలం 2,ఫిబ్రవరి-2024తో ముగిసిపోవడంతో పనులు చేసిన బిల్లులు రాక నిధులు లేక సర్పంచ్‌ల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. కొత్త సర్కారు ఆదుకుంటుందని సర్పంచులు ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్నారు. పంచాయతీల పదవీ కాలం దగ్గర పడ్డా ఇంకా పెండింగ్‌లోనే బిల్లులున్నాయి. 14 నెలలుగా అందని ఎస్ఎఫ్‌సి నిధుల కోసం ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటికీ 20మంది దాకా సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రభుత్వాలు మారినందున పార్టీలకు అతీతంగా మా పదవీకాలం ముగిసిపోతున్నందున మేము చేసిన పనులకు బిల్లులు చెల్లించండని ఏ సర్పంచును తట్టినా మనోవేదనను వెళ్లబోస్తున్నారు. పేరుకే ఊరుకు సర్పంచనే పెద్దరికం,అప్పుల గురించి ఎవరికీచెప్పుకోలేని దౌర్భాగ్యం అన్నట్లుంది సర్పంచుల పరిస్థితి. పెండింగ్ బిల్లులు అన్నింటినీ విడుదల చేసేదాకానైనా తమ పదవీ కాలాన్ని పెంచాలని వేడుకోలు! ఫిబ్రవరి రెండో తేదీ నుంచి ప్రత్యేక అధికారుల పాలన రాబోతోంది? అంతే కాదు."ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహకాలు" ఇవ్వలేదు. మరి ఈ ప్రభుత్వమైనా గత ప్రభుత్వ హామీలను అమలు



చేస్తుందా! బిల్లులు మంజూరు చేస్తుందా? అనే ప్రశ్నకు సమాధానం పాలకుల విజ్ఞతపైనే ఆధారపడి ఉంటుంది. గ్రామ పంచాయతీ కార్యాలయాలు, స్మశాన వాటికలు, పల్లె ప్రగతి, పల్లె ప్రకృతి వనాలు,డంపింగ్ యార్డులు,సిసిరోడ్లు, డ్రైనేజీ పనులు ఇలా అనేక అభివృద్ధి పనులను సర్పంచ్‌లు చేశారు. ప్రభుత్వం నిధులు ఇస్తుందనే ధీమాతో అప్పులు చేసి మరీ చేపట్టిన పనులకు బిల్లులు రాక "కక్కలేక మింగలేక వెక్కి వెక్కి" ఏడుస్తున్నారు. రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీలకు అందాల్సిన పెండింగ్ బిల్లులన్నీ కలిపితే రూ.10వేల కోట్ల దాకా ఉంటాయని సర్పంచులు గోడు వెళ్లబోసుకుంటున్నారు. స్మశాన వాటికలకు సంబంధించిన బిల్లుల్లో 10శాతం చెల్లించాల్సి ఉంది. క్రీడా ప్రాంగణాలకు కూడా బిల్లులు అందలేదు. కొత్త పంచాయతీల్లో కార్యాలయాలు లేని గ్రామాల్లో కొత్త గ్రామ పంచాయతీ కార్యాలయాలు కట్టేందుకు రాష్ట్ర సర్కారు వీరికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వం నుంచి బిల్లులు రాకపోయినా చేతుల నుంచి పెట్టుకొని కొందరు, అప్పులు చేసి మరికొందరు సర్పంచులు తమ హయాంలో ఊర్లో పంచాయతీ కార్యాలయం కట్టినపేరు వస్తుందనే ఉత్సుకతతో ముందడుగు వేసి పనులు పూర్తిచేయించారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన జిపిల నిర్వహణలకు ఇప్పుడు బిల్లులు రాక తలలు పట్టుకుంటున్నారు. మాది చిన్న పంచాయతీ 1400 జనాభా ఉంటుంది. మా ఊర్లో ఎన్ఆర్ఈ జిఎస్ నిధులు కింద గ్రామ పంచాయితీ కార్యాలయాలు కట్టిస్తున్నాం స్లాబ్ పడింది. గోడలు అయిపోయినాయి పనులు చివరిదశలో ఉన్నాయి అంటూ ఇట్లా ఒక్కొక్క సర్పంచ్ ఒక్కొక్క రకమైన గోడును వెళ్లబోసుకుంటున్నారు. ఇటు ప్రభుత్వాల బిల్లులు ఇవ్వని పోకడలతో, మరోవైపు ప్రజల ముందు పని చేయలేదనే ఒత్తిడితో గ్రామాల్లోని వార్డుల్లో వివిధ రకాల కింద సిసి రోడ్ల డ్రైనేజీలు నిర్మాణాలు చేపట్టిన బిల్లులు ఇవ్వని దుస్థితి.15 ఫైనాన్స్ కమిషన్ నుంచి నిధులు వస్తున్నా గ్రామపంచాయితీ మెయింటెనెన్స్,సిబ్బంది జీతాలు, కరెంటు బిల్లుల చెల్లింపు, ఇతరత్రా ఖర్చులు ఈ ఎమ్ఐల చెల్లింపులు కూడా సరిపోనిపరిస్థితి నెలకొంది. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కూడా అందట్లేదు. 20లక్షల నుంచి 25 లక్షల వరకు జిపిలకు ఇస్తామనిప్రకటించిన నిధులు గతప్రభుత్వం ఇవ్వలేదు. ఆ ఫండు వస్తుందని ఆశతో పనులు చేయించిన సర్పంచులు ఇప్పుడు బిల్లులు రాక నానాతిప్పలు పడుతున్నారు.పంచాయతీ ఎన్నికల వేళ" ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు ప్రోత్సాహకాలు" ఇస్తామని ఇవ్వలేదు. సర్పంచులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే గ్రామాల అభివృద్ధికి రూ.10 లక్షలు ఇస్తామని గత ప్రభుత్వం ప్రకటించింది. మంత్రులు, ఎమ్మెల్యేలు ముందడుగువేసి తమ నిధుల నుంచి అదనంగా మరో 10 లక్షల వరకు ఇస్తామని గొప్పలు చెప్పారు. తమ ఊర్లు మరింత అభివృద్ధి చెందుతాయని ఆశతో చాలా ఊర్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇలాంటి గ్రామ పంచాయతీలు 2,000కు పైగా ఉన్నాయి. సర్పంచ్‌ల పదవీకాలం ఫిబ్రవరి రెండో తేదీతో ముగుస్తున్నప్పటికీ రూ.10 లక్షల ప్రోత్సహకాలు ఇప్పటి దాకా ఆ గ్రామాలకు అందలేదు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీ నీటిమీద రాతలుగానే మిగిలిపోయాయి. గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వాలు ఇలా స్థానిక సంస్థల పాలనను నిర్వీర్యం చేస్తున్నాయి. మళ్లీ ప్రత్యేక అధికారుల పాలనలోకి పోతున్న వేళ ఎన్నో ఆశలతో ఎన్నుకున్న ఈ ప్రభుత్వమైనా పెండింగ్ బిల్లులను ఇచ్చి సర్పంచులను, స్థానిక సంస్థలను కాపాడవలసిన బాధ్యత ఉందని గమనించండి. పదవీ కాలం ముగుస్తున్నవేళ మానవతా దృక్పథంలో ఈ నిధులను విడుదల చేయాలని రాజకీయ విశ్లేషకులు, బాధిత సర్పంచులు స్థానిక సంస్థల ప్రజలు భావిస్తున్నారు. ఇక పరిశీలించి, పరిష్కరించాల్సిన బాధ్యత నూతన ప్రభుత్వం పైనే ఉంది. వాస్తవంగా ఆయా సంస్థల పదవీకాలంలోనే నిధులు మం జూరు చేసే విధానం అమలు చేసి, సరికొత్త చరిత్రకు ప్రభుత్వం శ్రీకారం చుట్టాలి. ●

# అధికారం 'హస్త'గతానికి త్యాగాలు తప్పనిసరి!

**మహమ్మద్ ఆరిఫ్**

పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ అప్పుడో, ఇప్పుడో అన్న చర్చ నడుస్తున్న సందర్భంలోనే 'ఇండియా' కూటమిలో విభేదాలు బయటపడ్డాయి. పశ్చిమబెంగాల్‌లో ఒంటరిగానే పోటీ చేస్తామని టిఎంసి చీఫ్ మమతాబెనర్జీ బహిరంగంగానే ప్రకటించారు. కూటమితో సంబంధం లేకుండానే పంజాబ్‌లో తాముసైతం ఒంటరిగానే ముందుకు వెళ్తామని ఆమ్ ఆద్మీ పార్టీ నిర్ణయం తీసుకున్నది. కాంగ్రెస్ అధిష్టానంతోపాటు ఆ పార్టీ రాష్ట్రనేతల వ్యవహారశైలి వల్లే పశ్చిమబెంగాల్, పంజాబ్ రాష్ట్రాల్లోని అధికార పార్టీలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. గత నవంబర్‌లో జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఒక్క తెలంగాణలో మాత్రమే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అప్పటివరకు అధికారంలో ఉన్న రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ప్రతిపక్షానికి పరిమితమైంది. అధికారంలోకి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్న మధ్యప్రదేశ్‌లోనూ సత్తా చాటలేకపోయింది. మిజోరంలో ఒక్క సీటుకు మాత్రమే పరిమితమైపోయింది. ఇందుకు కాంగ్రెస్ అవలంబిస్తున్న ఏకపక్ష ధోరణియే కారణమని స్పష్టంగా తెలుస్తున్నది. పొత్తులపై సరైన నిర్ణయం తీసుకోకపోవడం, త్యాగాలు చేయడానికి సిద్ధం కాకపోవడంతోనే హిందీరాష్ట్రాల్లో కాంగ్రెస్ ఘోర పరాజయాన్ని మూటగట్టుకోవాల్సి వచ్చింది. మధ్యప్రదేశ్‌లో సమాజ్ వాది పార్టీతో పొత్తు పెట్టుకునేందుకు కాంగ్రెస్ ససేమీరా అన్నది. అఖిలేష్ యాదవ్ ఎంత మొత్తుకున్నా పది సీట్లు కూడా ఇచ్చేందుకు అంగీకరించలేదు. దీంతో సమాజ్ వాది పార్టీ ఒంటరిగానే బరిలోకి దిగింది. ఈ పరిణామం ఓట్లను చీల్చి బిజెపికి లాభాన్ని చేకూర్చింది. రాజస్థాన్‌లోనూ బిఎస్పీతో పొత్తు విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ఫలితాలపై ప్రభావం పడింది. ఛత్తీస్‌గఢ్‌లో ఓవర్ కాన్ఫిడెన్స్‌తో కాంగ్రెస్ బోల్తాపడింది. ఇంకా అనేక రాష్ట్రాల్లో ఇండియా కూటమిలోని పార్టీల మధ్య విభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ ఔదార్యం ప్రదర్శించకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తున్నది. మహారాష్ట్రలో ఇండియా కూటమి, మహా వికాస్ అఘాడీలో భాగమైన కాంగ్రెస్, ఎన్సీపీ, శివసేన, మధ్య సీట్ల పంపకంపై ఏకాభిప్రాయం




కుదరడం లేదు. శివసేన, ఎన్సీపీలో చీలికల తర్వాత ఆ పార్టీలు బలహీనపడిపోయాయని, అందుకే ఎక్కువ సీట్లు ఇవ్వమని మహారాష్ట్ర కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానించడం ఆ పార్టీలకు ఆగ్రహం తెప్పించింది. మరోవైపు బీహార్‌లోనూ ఆర్జేడీ, కాంగ్రెస్, జేడీయూ మధ్య కూడా సీట్ల కేటాయింపు విషయంలో విభేదాలు వస్తున్నాయని చర్చ జరుగుతున్నది. అంతేకాకుండా 'ఇండియా' కూటమి ఛైర్మన్‌గా మల్లిఖార్జున్ ఖర్గేను ఎన్నుకోవడంతో కూటమి ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన బీహార్ సిఎం జనతాదళ్(యూ) అధ్యక్షుడు నితీష్ కుమార్ అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఆయన ఈ విషయాన్ని ఖండించినా నితీష్ వ్యవహార శైలిలో వచ్చిన మార్పు ఈ విషయాన్ని స్పష్టంగా తెలియచేస్తున్నది. కమ్యూనిస్టుపార్టీలతో జాతీయస్థాయిలో కలిసివెళ్లామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నా కేరళలో అధికారంలో ఉన్న కమ్యూనిస్టు నేతలు అక్కడ కాంగ్రెస్‌కుసీట్లు ఇవ్వడానికి సిద్ధపడే అవకాశాలు లేవు. కాస్త బలమున్న పశ్చిమబెంగాల్‌లో కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి నడిచినా, మమతాబెనర్జీ లేకుంటే మళ్లీఓట్లు చీలి బిజెపి లాభపడే అవకాశముంది. ఇండియా కూటమిలో ఐక్యత లేకపోవడం, కాంగ్రెస్ వ్యవహారశైలిపై ఇప్పటికే జమ్ముకాశ్మీర్ మాజీ సిఎం ఒమర్‌అబ్దుల్లా సైతం అసంతృప్తిని వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో కాంగ్రెస్‌కు ఒక్కఎమ్మెల్యే కూడా లేదు. అక్కడ అధికారవైసీపీ,ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలో ఇండియా కూటమిలోచేరేందుకు నిరాసక్తత కనబరుస్తున్నాయి.'ఇండియా' లో చేరేందుకు ఒడిశాలోని అధికారపార్టీ బిజెడి కూడా ముందుకు రావడంలేదు. ఉత్తరప్రదేశ్‌లోని బిఎస్పీ కూడా అంటీముట్టనట్లుగానే ఉంటున్నది.తమిళనాడులో డిఎంకే కాస్త పాజిటివ్‌గా కనిపిస్తున్నా సీట్ల పంపకంపై కాంగ్రెస్ ఇంకా ఎలాంటి చర్చలు ప్రారంభించలేదు. కూటమిలో ఉన్న ఐయూఎంఎల్, జెఎంఎం కాస్త ప్రభావం చూపగలిగే పార్టీలు.పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, బీహార్‌తోపాటు మధ్యప్రదేశ్, జార్ఖండ్, రాజస్థాన్‌లలో ఓటమిని సాకుగా చూపి, ప్రాంతీయ పార్టీలు 'ఇండియా' కూటమిలో ఆధిపత్య ధోరణిని ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తున్నాయి. అనేక అంశాలపై టిఎంసి, జేడీయూ,ఆర్జేడి, ఎస్పీ, ఆమ్ ఆద్మీపార్టీలు అభ్యంతరాలు వ్యక్తంచేస్తున్నాయి. ఇలాంటి సమస్యలను కాంగ్రెస్ చాకచక్యంగా పరిష్కరించి ముందుకు సాగాల్సిన అవసరమున్నది. పార్లమెంట్‌లోని మొత్తం 543 సీట్లలో 272సీట్లలో నెగ్గితేనే అధికారాన్ని సాధించవచ్చు.ఈ టార్గెట్‌ను చేరుకోవాలంటే ఇండియా కూటమిలోని అన్ని పార్టీలు తమ పరిమితులను గుర్తుంచుకోవాల్సిన అవసరమున్నది. ●

# అభివృద్ధి పథంలో ఉన్నత విద్య!

**డాక్టర్ కోలాహం రామ్‌కిశోర్**

విద్యార్థులకు తగిన సంఖ్యలో కళాశాలలు అందుబాటులోఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. ప్రతి పది లక్షల జనాభాకు 52 కాలేజీలతో దేశంలోనే తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. 66 కాలేజీలతో కర్ణాటక మొదటిస్థానంలో నిలిచింది. ఇక జిల్లాల పరంగా చూస్తే హైదరాబాద్‌లో 491 కాలేజీలతో దేశంలోనే మూడో స్థానంలో ఉంది. రంగారెడ్డి జిల్లా 369 కాలేజీలతో 6వ స్థానంలో నిలిచింది. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన ఆల్ ఇండియా సర్వే ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఎ.ఐ.ఎస్.హెచ్.ఈ 2021-22) నివేదిక వెల్లడించింది. రాష్ట్రాల వారీగా దేశంలోనే దాదాపు 24 కోట్లతో అత్యధిక జనాభా ఉన్న ఉత్తరప్రదేశ్‌లో అధిక సంఖ్యలో 8,375 కాలేజీలు ఉన్నాయి. యూపి తర్వాత స్థానంలో మహారాష్ట్ర, కర్ణాటక, రాష్ట్రాలు ఉన్నాయని తెలిపింది.యూపిలో ఎక్కువ కాలేజీలు ఉన్నప్పటికీ ఆ రాష్ట్ర జనాభాను బట్టి చూస్తేప్రతి పది లక్షల మందికి కేవలం 30కళాశాలలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ప్రధాన మంత్రి మోడీ స్వరాష్ట్రం గుజరాత్‌లో ప్రతి పది లక్షల మందికి కేవలం 29 కాలేజీలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఇదే సమయంలో కేవలం నాలుగు కోట్ల జనాభా మాత్రమే ఉన్న తెలంగాణలో 2,083 కాలేజీలు ఉన్నాయి. అంటే ప్రతి పదిలక్షల మందికి 52 కాలేజీలు అందుబాటులో ఉన్నట్లు లెక్క. ఈ టాప్-10 రాష్ట్రాల్లో ప్రతి పది లక్షల మంది జనాభాకు కనీసంగా 30 లేదా అంతకంటే ఎక్కువ కాలేజీలు ఉన్నట్టు నివేదిక తెలిపింది. కాగా ఏ.ఐ.ఎస్.హెచ్.ఈ కింద 328 యూనివర్సిటీలకు చెందిన 45,473 కాలేజీలు రిజిస్టరై ఉన్నాయి. ఇక కోర్సుల వారీగా చూసుకుంటే సాధారణ కాలేజీలు 60 శాతం, ఉపాధ్యాయ విద్యలో 8.07శాతం, ఇంజినీరింగ్ కాలేజీలు 8.1శాతం ఉన్నాయి.ఇక మనదేశంలో పిజి కోర్సు ఆఫర్ చేస్తున్న కాలేజీలు 14,197,పిహెచ్.డి ఉన్నకాలేజీలు 1,063 ఉన్నాయి. ఇక ఉన్నత విద్యలో ప్రవేశం పొందే ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థుల సంఖ్య రాష్ట్రంలో యేటా పెరుగుతూనే ఉంది. మరీ ముఖ్యంగా అమ్మాయిలు, ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాల ఎన్‌రోల్‌మెంట్ గణనీయంగా పెరుగుతుంది. ఇదే విషయాన్ని ఆల్ ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ సర్వే వెల్లడించింది.2017-18 నుంచి 2021-22 మధ్య ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో మొత్తం నమోదు ఆరుశాతం పెరిగింది.ఇదివరకు 34శాతం ఉండగా ఐదేళ్లలో 40.0శాతానికి చేరింది. వారిలో పురుషుల నమోదు నాలుగు శాతం పెరిగి 34.7శాతం నుంచి 38.5 శాతా



నికి, మహిళల నమోదు ఏకంగా ఏడు శాతం పెరిగి 34.1 శాతం నుంచి 41.56 శాతానికి చేరింది. ఎస్సీల మొత్తం నమోదు శాతం 30.4 శాతం నుంచి 39.2 శాతానికి చేరగా, పురుషుల నమోదు 28.6 శాతం నుంచి 34.6 శాతానికి, మహిళల నమోదు 32.4 శాతం నుండి 42.9 శాతానికి అంటే ఏకంగా పది శాతం పెరిగింది. అలాగే ఎస్టీల నమోదు శాతాన్ని పరిశీలిస్తే మొత్తం నమోదు 28.4 శాతం నుంచి 38శాతానికి చేరగా, పురుషుల నమోదు 30.2 శాతం నుంచి 39.1 శాతానికి,మహిళలను నమోదు 26.6 శాతం నుంచి 36.9 శాతానికి చేరింది. జాతీయ సగటు జి.ఈ.ఆర్ 28.4 శాతం, పురుషులకు జిఈఆర్ 28.3 శాతం, మహిళల జిఈఆర్ 28.5 శాతం మాత్రమే ఉంది. ఎస్సీ,ఎస్టీలసహా మహిళలు ఏకేటగిరిలో తీసుకున్నా తెలంగాణ జాతీయ సగటు కన్నా ఉత్తమంగా ఉండడం విశేషం. రాష్ట్రాల్లో విద్యార్థుల సంఖ్యపరంగా ఉన్నత విద్యలో మొత్తం నమోదు 2017-18 లో 14.19 లక్షలు ఉండగా, 2021-22కు వచ్చే సరికి 15.96 లక్షలకి చేరింది. అంటే 1.77లక్షల నమోదు పెరిగింది. పురుషుల నమోదు 7.35లక్షల నుంచి 7.93లక్షలకు పెరిగితే మహిళల నమోదు 6.83 లక్షల నుంచి 8.03 లక్షలకు చేరింది. ఎస్సీ 2017-18 విద్యార్థుల నమోదు మొత్తం 2.03 లక్షలుంటే 2021-22లో 2.53 లక్షలకు చేరింది. పురుషుల నమోదు 98వేల నుండి 1.19 లక్షలకు చేరితే, మహిళల నమోదు 1.05లక్షల నుంచి 1.34 లక్షలకు చేరింది. ఎస్టీల నమోదు 2017-18 నుంచి 2021-22 మధ్యకాలంలో 1.06 లక్షల నుంచి 1.37 లక్షలకు, పురుషుల నమోదు 57వేల నుంచి 72వేలకు పెరిగింది. అలాగే మహిళల ఎన్రోల్మెంట్ 48వేల నుంచి 65వేలకు పెరిగింది. ఓబిసిల నమోదు 2017-18 నుంచి 2021-22 మధ్యకాలంలో 5.96 లక్షల నుంచి 7.39 లక్షలకు చేరగా పురుషుల నమోదు 3.03 లక్షల నుంచి 3.70 లక్షలకు, మహిళల నమోదు 2.92 లక్షల నుంచి 3.68 లక్షలు పెరిగింది. ఒక రాష్ట్రంలో అత్యధిక కాలేజీలు ఉన్న వాటిల్లో మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్, తమిళనాడు, మధ్యప్రదేశ్, టాప్5లో నిలువగా, ఆ తర్వాత ఎపి, గుజరాత్, తర్వాత తెలంగాణ 2,395 కాలేజీలతో 8వస్థానంలో ఉంది.ఉన్నత విద్య నమోదులో తెలంగాణతో సహా పలు రాష్ట్రాల్లో పురుషుల వెనక్కినెట్టి మహిళలు దూసుకుపోతున్నారు. కేరళ, తెలంగాణ, హర్యానా, అసోం, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకాశ్మీర్,మేఘాలయ, ఛత్తీస్‌గఢ్‌లలో పురుషుల కన్నా మహిళల నమోదు అధికంగాఉంది. కేంద్ర పాలిత ప్రాంతాలను మినహాయిస్తే అత్యధికంగా నమోదు శాతం గల రాష్ట్రాల్లో తెలంగాణ నాలుగోస్థానంలో ఉంది. తమిళనాడు 47,హిమాచల్‌ప్రదేశ్ 43.1 శాతం,ఉత్తరాఖండ్ 41.8శాతం, కేరళ 41.3 శాతం, తెలంగాణ 40శాతం వరుస టాప్ 5లో నిలిచాయి. ●



# 2024 - కేంద్ర మధ్యంతర బడ్జెట్

# వచ్చే ఐదేళ్లలో మరింత ప్రగతి

## సుస్థిర అభివృద్ధికి ఆర్థిక విధానాలే అజెండా

## బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి సీతారామన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** భారత్‌లో వచ్చే ఐదేళ్లలో అద్భుత ప్రగతిని సాధించబోతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ప్రకటించారు. సుస్థిర అభివృద్ధి అజెండాగా ఆర్థికవిధానాలుంటా యన్నారు. పార్లమెంటులో గురువారం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌నుప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి తన బడ్జెట్‌ప్రసంగంలో ప్రజాస్వామ్యం, భౌగోళిక స్వరూపం, భిన్నత్వంలో ఏకత్వం త్రయానికి దేశప్రజల ఆకాంక్షలను సాకారంచేసే సత్తా ఉంద న్నారు. గడచిన పదేళ్లలో గుణాత్మక మార్పులు వచ్చాయన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంస్కరణలు మంచి ఫలితాలిస్తున్నాయ న్నారు. భవిష్యత్తుపై ఆశతో దేశప్రజలున్నారు. ఉచిత రేషన్ ఇస్తున్నామని, సుమారు 80 కోట్ల మందికి లబ్దిచేకూరుతున్నదని రైతులకు కనీస మద్దతుధర ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచే స్తున్నట్లు తెలిపారు. సామాజిక న్యాయం గతంలో నినాదంగా మాత్రమే ఉందని, మేం దాన్ని అమలుచేసి చూపిస్తున్నట్లు తెలిపారు. వ్యవస్థీకృత అసమానతలు నిర్మూలిస్తున్నట్లు తెలిపారు. పేదలు, మహిళలు,యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టిపెట్టిందని, గడచిన పదేళ్లలో 25కోట్లమందిని పేదరికం నుంచి విముక్తికల్పించామన్నారు. పిఎం స్వనిధి ద్వారా 78 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు మంజూరుచేసామని, మరో 2.3 లక్షలమందికి కొత్తరుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రత్యక్ష నగదు బదిలీద్వారా జన్‌ధన్‌ఖాతాలకు రూ.34 లక్షలకోట్లు బదిలీచేసామన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి రూ.2.7 లక్షలకోట్లు ఆదా అయిందని తెలిపారు. స్కిల్ ఇండియా మిషన్ కింద 1.4 కోట్లమంది యువకులకు నైపుణ్య శిక్షణ అందించామని, పీఎం ముద్రయోజన కింద 22.5 లక్షలకోట్లు విలువచేసే 43 కోట్లరుణాలు మంజూరుచేసామన్నారు. అదే విధంగా 11.8 కోట్లమందికి ఏటా పిఎం కిసాన్ నిధిద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. పిఎం ఫసల్‌బీమా యోజన కింద నాలుగు కోట్లమంది రైతులకు పంటబీమా సాయం అందుతోందన్నారు.

జాతీయ విద్యావిధానం అమలుకు వచ్చాక మూడువేల ఐటిఐలు,ఏడు ఐఐటిలు, 16 ట్రిపుల్ ఐటిలు, 15 ఎయిమ్స్‌లు, 390 విశ్వవిద్యాలయాలను ఏర్పాటుచేసామని నిర్మలా సీతారామన్ తెలిపారు. గత పదేళ్లలో ఉన్నత విద్యలో మహిళల నమోదు 28శాతం పెరిగిందన్నారు.పన్నుల వ్యవస్థలో తెచ్చిన కీలక సంస్కరణల వల్ల పన్నుచెల్లింపుదారుల సంఖ్య పెరిగిందన్నారు. డిజిటల్ ఇండియా నేడు భారత్ ఆర్థిక వ్యవస్థ సంఘటితం అవడానికి ఎంతోకీలకంగా నిలిచిందన్నారు. మూలధన పెట్టుబడులకు గిప్ట్ ఒక ప్రధాన మార్గం అయిం దన్నారు. ద్రవ్యోల్బణం అదుపులోకి వచినచందని, ఆధునిక మౌలిక సదుపాయాలే వికసిత్‌భారత్ విజన్ అని ఆశావహ జిల్లాల అభివృద్ధికోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సాయం చేస్తుందని, తూర్పున ఉన్న రాష్ట్రాలు భారత అభివృద్ధిలో కీలకభూమిక పోషించే విధంగా కృషిజరుగుతున్నదని ఆర్థికమంత్రి వివరించారు.

## 300 యూనిట్ల సోలార్ విద్యుత్ ఉచితం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంటులో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. డిజిటల్ రూపంలోనే బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతా రామన్ ఇది ప్రజల బడ్జెట్ అని, గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ అద్భుత ప్రగతిని సాధించిందని తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ సార థ్యంలో భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు తీస్తుం దని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశం లోని ప్రజలందరి అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాలు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయని, గత పదేళ్లలో భారతదేశ ఆర్థిక పరి స్థితి ఉన్నతస్థాయికి చేరుకుందని నిర్మలా సీతా రామన్ పేర్కొన్నారు. ఇక బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ కీలక ప్రకటన చేశారు. కరెంట్ కష్టాలులేని దేశ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు. దేశంలో కోటి ఇండ్లపై సోలార్ సెటప్స్‌ను ఏర్పాటు చేస్తామని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ప్రతి ఇంటికి 300 యూనిట్ల సోలార్ విద్యుత్ ఉచితంగా అందిస్తామని బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. దీని వల్ల ప్రతి కుటుంబానికి ప్రతి సంవత్సరం 15వేల నుంచి 18వేల రూపాయలు ఆదా అవు తుందని ఆమె పేర్కొన్నారు. దేశంలోని ప్రజల కరెంటు కష్టాలను, కరెంటు ఛార్జీల బాదుడును తగ్గించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటనతో అర్థమవుతుంది. అయితే సోలార్ సెటప్స్ వల్ల ఉత్పత్తి అయిన విద్యుత్తులో ప్రజల అవసరాలకు పోగా మిగిలిన విద్యుత్తును పంపిణీ సంస్థలకు విక్రయించవచ్చు అని నిర్మలా సీతారామన్ తెలిపారు. అంతేకాకుండా గత పదేళ్లలో అందరికీ ఇల్లు, గ్యాస్, నీళ్ల ఇచ్చామని శతాబ్దంలోని అతిపెద్ద సంక్షోభం అయిన కరోనాను ఎదుర్కొన్నామని అభివృద్ధిని సాధించా మని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్.. సబ్ కా విశ్వాస్ ఇదే తమ మంత్రమని నిర్మలాసీతారామన్ తెలిపారు.

## సర్వైకల్ కేన్సర్‌కు వ్యాక్సినేషన్

## మరిన్ని మెడికల్ కాలేజీలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈసారి పెద్దగా కీలకపథకాల జోలికి వెళ్లని విత్త మంత్రి, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించారు. దీంతోపాటు ఆరోగ్య సంరక్షణ రంగానికి సంబంధించి కొన్ని ప్రకట నలు చేశారు. బాలికల్లో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణకు చర్యలు చేపట్టడంతో పాటు కొత్తగా మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వైద్యులుగా ప్రజలకు సేవ చేయాలని చాలా మంది యువత ఆశ పడుతున్నారు. అందుకే, ప్రస్తుతమున్న మౌలిక సదుపాయాలను ఉపయోగించుకుని మరిన్ని వైద్య కళాశాలలను ఏర్పాటు చేస్తాం. ఈ అంశాన్ని పరిశీలించి సంబంధిత సిఫార్సులు చేసేందుకు ఓ కమిటీని నియమిస్తాం. 9,14 ఏళ్ల బాలికలు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ బారిన పడకుండా ఉండేలా వ్యాక్సినేషన్‌పై దృష్టి సారిస్తాం. పిల్లల్లో రోగ నిరోధకత పెంచడం కోసం తీసుకొచ్చిన మిషన్ ఇంద్రధనస్సును నిర్వహించేందుకు కొత్తగా ఏర్పాటు చేసిన యు విన్ ప్లాట్‌ఫామ్‌ను దేశవ్యాప్తంగా విస్తరిస్తాం. మాతా, శిశు ఆరోగ్య సంరక్షణ కోసం అమలు చేస్తున్న పథకాలను సమగ్ర ప్రోగ్రామ్ కిందకు తీసుకొస్తాం. సాక్షమ్ అంగన్‌వాడీ పథకం కింద అంగన్వాడీ కేంద్రాలను ఆధునీకరిస్తాం. చిన్నారుల ఎదుగుదల కోసం పోషకాహార పంపిణీని మెరుగ్గా అందించేందుకు పోషణ్ 2.0 కార్యక్రమాన్ని అప్‌గ్రేడ్ చేస్తాం.

ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య సంరక్షణ పథకాన్ని ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలకు విస్తరిస్తాం. ప్రపంచ మహిళా జనాభాలో 16 శాతం మంది భారత్‌లోనే ఉన్నారు. సర్వైకల్ క్యాన్సర్ బారిన పడుతున్న ప్రతి నలుగురిలో ఒకరు మనదేశంలోనే ఉండటం గమనార్హం. ఇక, ఈ వ్యాధి కారణంగా మరణిస్తున్న వారిలో మూడో వంతు భారతీయ మహిళలే. తాజా గణాంకాల ప్రకారం యేటా దేశంలో 80 వేల మంది గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ బారిన పడుతున్నారు. 35 వేల మంది ఈ వ్యాధి కారణంగా మరణిస్తున్నట్లు తేలింది.



గురువారం బడ్జెట్ సమర్పణకు ముందు రాష్ట్రపతి ముర్ముతో ఆర్థికమంత్రి సీతారామన్, శాఖ అధికారులు

## వందే భారత్ స్థాయికి 40వేల సాధారణ కోచ్‌లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశవ్యాప్తంగా రైల్వే వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు 40వేల సాధారణ బోగీలను వందే భారత్ ప్రమాణాలకు అనుగుణంగా మార్చనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. గురువారం లోక్‌సభలో తాత్కాలిక బడ్జెట్ 2024ను ప్రవేశపెడుతూ ఆమె ఈ ప్రకటన చేశారు. దేశ ఆర్థికాభివృద్ధికి భారతీయ రైల్వే ఒక చోధక శక్తిగా పేర్కొన్న విత్త మంత్రి, ఆ శాఖను మూడు ప్రధాన ఆర్థిక కారిడార్‌లుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. మొదటిది, 'ఇంధన, ఖనిజాలు, సిమెంట్ నడవా' కాగా, రెండోది 'నౌకా అనుసంధాన నడవా', మూడోది 'ట్రాఫిక్ డెన్సిటీ కారిడార్' (రవాణా సాంద్రత నడవా)గా పేర్కొన్నారు. వీటిని ప్రధాని 'గతిశక్తి పథకం' కింద గుర్తించి వివిధ మార్గాల ద్వారా అనుసంధానించనున్నట్లు తెలిపారు. రవాణా సాంద్రత నడవాల ద్వారా ప్యాసింజర్ రైళ్ల కార్యకలాపాలు మెరుగుపరిచి వేగవంతమైన, సురక్షితమైన రైలు సర్వీసులు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇందులో భాగంగా వందే భారత్ వంటి సెమీ-హైస్పీడ్ రైళ్లను ఇప్పటికే రైల్వే శాఖ ప్రవేశపెట్టింది. విడతల వారీగా వీటి సర్వీసులను దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది.

## • మూలధన వ్యయం రూ. 11.11 లక్షల కోట్లు • గత బడ్జెట్ కంటె పెరిగిన కేటాయింపులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ఎన్నికల వ్యయం ముందు ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం మరోసారి మౌలిక వసతుల కల్పనపై దృష్టిసారించింది. 2024 ఆర్థిక సంవత్స రానికి గాను తాత్కాలిక బడ్జెట్‌లో మూలధన వ్యయాన్ని మరింత పెంచింది. గతేడాదితో పోలిస్తే 11.11 శాతం మేర కేటాయింపులు పెంచి రూ.11.11 లక్షల కోట్లు కేటాయించింది. ఈ మేరకు ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. 2022,23 బడ్జెట్‌లో రూ.7.36 లక్షల కోట్లుగా ఉన్న మూలధన వ్యయం 2023,24లో ఏకంగా 30 శాతం పెంచి రూ.10 లక్షల కోట్లకు చేర్చిన సంగతి తెలిసిందే. రైల్వేను మూడు కారిడార్లుగా అభివృద్ధి చేయనున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఎనర్జీ, మినరల్, సిమెంట్ కారిడార్, పోర్ట్ కనెక్టివిటీ కారిడార్స్, హై ట్రాఫిక్ డెన్సిటీ కారిడార్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీనివల్ల సరకు రవాణా సామర్థ్యం మెరుగ వడంతో పాటు ఖర్చు తగ్గుతుందని తెలిపారు. 40 వేల సాధారణ బోగీలను వందే భారత్ స్థాయికి తీసుకురావడం ద్వారా ప్రయాణి కుల భద్రత, సౌకర్యాలు మెరుగుకానున్నాయని చెప్పారు. దేశంలో ఎయిర్‌పోర్టుల విస్తరణ, కొత్త విమానాశ్రయాల అభివృద్ధిని వేగవంతం చేయను న్నట్లు నిర్మలాసీతారామన్ ప్రకటించారు. గత పదేళ్లలో విమానాశ్రయాలు రెట్టింపు చేసి 149కి పెంచినట్లు తెలిపారు. దేశీయ విమానయాన సంస్థలు వెయ్యి కొత్త విమానాలకు ఆర్డర్ పెట్టినట్లు వివరించారు. ప్రపంచంలోనే పౌరవిమానయాన రంగంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. ఉడాన్ స్కీమ్ ద్వారా 517 కొత్త రూట్లు అందుబాటులో వచ్చాయని, 1.3 కోట్ల మంది ప్రయాణికులు ఆయా మార్గాల్లో ప్రయాణం సాగించారని చెప్పారు. జాతీయరహదారుల కోసం బడ్జెట్‌లో ఈసారి రూ.2.78 లక్షల కోట్లు కేటాయించారు. 2023,24 బడ్జెట్‌లో ఈ మొత్తం రూ.2.70 లక్షల కోట్లుగా ఉంది. ఎన్‌హెచ్‌ఎఐకి బడ్జెట్‌లో రూ.1.67 లక్షల నుంచి రూ.1.68 లక్షల కోట్లకుకేటాయింపులు పెంచారు.

దేశంలో జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్ వే రహదారుల నిర్మాణ బాధ్యతను ఎన్‌హెచ్‌ఎఎల్, నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌లు చూస్తుంటాయి. దేశంలో విద్యుత్ వాహనాలకు ఊతం ఇచ్చేందుకు ఛార్జింగ్ మౌలిక వసతుల కల్పన, తయారీని ప్రోత్సహించేందుకు నిర్ణయించింది. ఛార్జింగ్, తయారీ మౌలికవసతులను ప్రోత్సహిం చాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ముఖ్యంగా ప్రజారవాణాకు వినియోగించే ఇ-బస్సులకు పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు.

## ఎవరికి లాభం ?ఎవరికి నష్టం?

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి1 :** ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో మధ్యతరగతి రైతులకు సానుకూలంగా ప్రకటనలు వెలువడ్డాయి. కానీ,కొన్ని రంగాల వారికి ఆశించిన ప్రకటనలు రాలేదు.కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గురువారం మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. కొద్ది నెలల్లో సార్వత్రిక ఎన్నికలు రానున్న వేళ రైతులు, పేదలను ఆకర్షించేలా కేంద్ర పద్దులో కొన్ని ప్రకటనలు వెలువడ్డాయి.పర్యాటకం, హౌసింగ్ రంగాల అభివృద్ధి పద్దుతో ఎవరికి లాభం ఎవరిక నష్టం? ఓ సారి చూద్దాం.బడ్జెట్ వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం దక్కింది. సాగులో ప్రైవేటు,ప్రభుత్వ పెట్టుబడులు పెంచే దిశగా, నూనెగింజల ఉత్పత్తిలో స్వాలంబన సాధించేలా కేంద్రం ప్రకటనలు చేసింది. దీంతోపాటు పాడిరైతుల అభివృద్ధి, మత్స్యసంపద పెంచేందుకు పథకాలను తీసుకురానుంది. బస్తీలు, అద్దె ఇళ్లలో నివసించేవారు తమ సొంతింటి కలను సాకారం చేసుకునే దిశగా 'హౌసింగ్ స్కీమ్‌'ను తీసుకురానున్నారు. సామాన్యులపై విద్యుత్తు బిల్లుల భారం తగ్గించేలా 'రూఫ్ టాప్ సోలార్‌రైజేషన్' పథకాన్ని అమలు చేయనున్నారు. పద్దులో పర్యాటక రంగానికి కేంద్రం పెద్ద పీట వేసింది. పర్యటన కేంద్రా లను అభివృద్ధి చేసి,ప్రపంచ స్థాయిలో మార్కెట్ కల్పించేలా రాష్ట్రాలను ప్రోత్సహించనుంది. ఇందుకోసం దీర్ఘకాల వడ్డీ రహిత రుణాలను ఇవ్వ నుంది. మౌలిక వసతుల రంగానికి 11.11శాతం వృద్ధితో ర.11.11 లక్షల కోట్లను కేటాయించారు. అయితే, ఈ రంగంలో ఉన్న సవాళ్లను పరిష్కరించేందుకు ఈ పెట్టుబడులు మరింత పెంచాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడ్డారు. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగాన్ని మరింత పెంచాలని కేంద్రం భావిస్తోంది. కానీ,ఇందుకు అవసరమైన 1,2 బిలియన్ డాలర్ల సబ్సిడీ ప్రోగ్రామ్ డాలర్ల సబ్సిడీ ప్రోగ్రామ్ ఈ ఏడాది మార్చితో ముగియనుంది. దీని పొడిగింపుపై బడ్జెట్ ప్రకటన చేయలేదు. బంగారం దిగుమతులపై ప్రస్తుతం 15శాతం సుంకం విధిస్తోంది. దీని వల్ల దేశంలోకి పసిడి అక్రమ రవాణా పెరిగిందని.. సుంకాన్ని తగ్గించాలని పరిశ్రమ వర్గాలు డిమాండ్ చేశాయి. కానీ, ఇందుకుఅనుగుణంగా బడ్జెట్‌లో ఎలాంటి ప్రకటనా వెలువడ లేదు. ఈ నేపథ్యంలోనే స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ ఆయా షేర్లు నష్టపోతాయి. పద్దులో వేతన జీవులకు ఊరట లభించలేదు. ఎన్నికల నేపథ్యంలో పన్ను విధానాల్లో మార్పుల జోలికి కేంద్రం వెళ్లలేదు. అయితే, ప్రత్యక్ష పన్నులకు సంబంధించి వివాదస్పద డిమాండ్ నోటీసులు అందుకున్న వారికి ఉపశమనం కల్పించారు.


## వచ్చే ఐదేళ్లలో 2 కోట్ల పక్కాగృహాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** లోక్‌సభ ఎన్నికలకు ముందు మధ్యంతర బడ్జెట్ 2024 ప్రకటనలో అద్దె ఇళ్లలో నివసించే వారితో పాటు మురికివాడలు లేదా అనధికార కాలనీల్లో నివసించే వారి కోసం ప్రభుత్వం గృహనిర్మాణ పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రకటించారు. అందరికి హౌసింగ్ మిషన్ కింద ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, అర్బన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన రూరల్ లేదా గ్రామీణ పథకాలు ఉన్నాయి. పిఎంఎవై, రూరల్ కింద 30 మిలియన్ల ఇళ్లను నిర్మించారని, కుటుంబాల సంఖ్య పెరగడం వల్ల తలెత్తే డిమాండ్‌ను తీర్చడానికి వచ్చే ఐదేళ్లలో 20 మిలియన్స్ లేదా 2 కోట్ల ఇళ్లను చేపట్టనున్నట్లు నిర్మలా సీతారామన్ వెల్లడించారు. మధ్య తరగతి ప్రజల కోసం కొత్త గృహనిర్మాణ పథకంపై, అర్హులైన మధ్యతరగతి ప్రజలు స్వంత గృహా లను కొనుగోలు చేయడానికి లేదా నిర్మించడానికి ప్రభుత్వం గృహనిర్మాణ పథ కాన్ని ప్రారంభిస్తుందని కేంద్ర మంత్రి వెల్లడిం చారు. ప్రధానమంత్రి అవాస్ యోజన పథకానికి కేంద్ర బడ్జెట్ 2023లో ఏకంగా రూ.79000కోట్లు కేటాయించింది. ఇది అంతకు ముందు ప్రవేశపెట్టగా బడ్జెట్ కంటే 66 శాతంఎక్కువ. ఇందులో అందరికీ హౌసింగ్ మిషన్‌ను వేగవంతం చేయడానికి పిఎంఎవై, అర్బన్‌కు రూ.25,103 కోట్లు కేటాయించారు. మిగిలిన మొత్తం పిఎంఎవై రూరల్ పథకానికి కేటాయించారు.

## విశాఖ రైల్వేజోన్ డిపిఆర్ సిద్ధం

### ఎపి ప్రభుత్వం భూమి ఇవ్వలేదు: రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

**విజయవాడ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో రైల్వేస్ అభివృద్ధి విషయంలో కేంద్రం పూర్తి దృష్టితో పనిచేస్తుందని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.ఆంధ్రాలో విశాఖ జోన్ ఏర్పాటు సంబంధించి ఇంకా స్థల సమీకరణ పూర్తి కావాల్సి ఉందన్నారు. తాత్కాలిక బడ్జెట్‌లో ఎపిలో రైల్వే అభివృద్ధికి రూ.9.138 కోట్లు, తెలంగాణకు రూ.5,071 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. విశాఖపట్నం రైల్వే జోన్ ఏర్పాటుకు 53 ఎకరాల భూమిని కేటాయించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని ఇప్పటికే అడిగామని, అయితే ప్రభుత్వం ఇంకా అప్పగించటేదని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. జోన్ ఏర్పాటుకు డిపిఆర్ సిద్ధమైందని. భూమి ఇస్తే



పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారం లోకి రాకముందు 2009 నుంచి 2014 వరకు ఉమ్మడి ఏపీలో రైల్వే అభివృద్ధికి రూ.886 కోట్ల నిధులు ఇవ్వగా ప్రస్తుత బడ్జెట్లో ఒక్క ఎపికే రూ.9,138కోట్లు కేటాయించామని తెలిపారు. ఆంధ్రాలో ఏడాదికి 240 కి.మీ మేర నూతన ట్రాక్ పనులు జరుగుతున్నాయని చెప్పారు. 98 శాతం లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయ న్నారు. ఇక తెలంగాణలో రైల్వేల కోసం రూ.5,071 కోట్లు కేటాయించినట్లు అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో వంద శాతం విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయన్నారు. గత పదేళ్లలో వివిధ చోట్ల 414 ఫ్లైఓవర్లు అండర్ పాసేజ్‌లు నిర్మించినట్లు తెలిపారు. రైల్వేపై రాష్ట్రంలో పెట్టుబడులు గణనీయంగా పెరిగాయ న్నారు. ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేసినట్లు గుర్తు చేసిన ఆయన, పనులు జరుగుతున్నట్లు చెప్పారు.

## 58 నిమిషాల్లోనే ప్రసంగం పూర్తి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ప్రవేశపెట్టిన బడ్జెట్‌పరంగా ఈసారి ఆర్థిక మంత్రి కొన్ని ప్రత్యేకతలు మూటగట్టు కున్నారు. ప్రత్యేకించి గతంలో ఎన్నడూలేని విధంగా ఆమె బడ్జెట్‌ప్రసంగం 58 నిమిషాల్లోనే ముగించారు. ఆమె బడ్జెట్‌ప్రధాన ప్రసంగాన్ని ఉదయం 11 గంటలకు ప్రారంభించారు. గంట లోపే ఆమెప్రసంగం ముగించారు. 58 నిమిషాల్లోనే ముగించి అతి స్వల్పవ్యవధి ఉన్న బడ్జెట్ ప్రసంగంచేసిన మంత్రిగా రికార్డు సాధించారు. ఇప్పటివరకూ నిర్మలా సీతా రామన్ ఆరు బడ్జెట్‌లుప్రవేశపెట్టారు. 2023లో ఆమె బడ్జెట్‌ప్రసంగం 87 నిమిషాల పాటు కొనసాగింది. 2017లో రెండు గంటల 17 నిమిషాలు, 2020లో 2.40 గంటలు, 2021లో 1.50 గంటలపాటు ఆర్థికమంత్రి ప్రసంగం జరిగింది. 2022లో 93 నిమిషాలు కొనసాగితే 2023లో 87 నిమిషాలుకొన సాగింది. ఈసారిమాత్రం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో 58 నిమిషాలపాటుమాత్రమే ప్రసంగం నడిచింది. అత్యంత సుదీర్ఘ సమయం భారీ నిడివి ఉన్న బడ్జెట్‌ప్రసంగాన్ని నిర్మలా సీతారామన్ 2020లో 2.40 గంటలపాటు కొనసాగించారు.

## కోనసీమ రైలుకి రూ.300 కోట్లు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** 2024 సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌లో కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్‌కు రూ.300 కోట్లు కేటాయించారు. ఈ చిరకాల రైల్వే ప్రాజెక్టుకి నిధులు కేటాయించిన కేంద్ర బిజెపి ప్రభుత్వానికి కెఆర్‌ఎస్‌ఎస్‌తో పాటు రైల్వే సాధన సంఘాలు, ప్రజల నుంచి హర్షాతి రేకాలు వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ మిగిలిన స్థల సేకరణ త్వరగా పూర్తయితే, ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతాయని కోనసీమ రైల్వే సాధన సమితి ఆశాభావం వ్యక్తం చేసింది.

కెఆర్ ఎస్ఎస్ కన్వీనర్ డాక్టర్ ఇఆర్ సుబ్ర హ్మణ్యం, నాయకులు ఎంఎల్సీ కుడిపూడి సూర్యనారా యణ రావు, కె.తాతాజీ, సప్పా నాగేశ్వరరావు, బిఎస్ మూర్తి, ఉప్పుగంటి భాస్కర రావు, తదితరులు ఉన్నారు.

## వ్యవసాయానికి 1.27 లక్షల కోట్లు

### ఎరువులు, రసాయనాలకు రూ.1.68 లక్షల కోట్లు



**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024 మధ్యంతర బడ్జెట్‌లో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇచ్చింది. రైతులపై వరాల జల్లు కురిపించింది. అంతేకాకుండా వ్యవసాయ అనుబంధ రంగాలు, రైతుల సంక్షేమం కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా వ్యవసాయం, రైతుల సంక్షేమానికి 1.27 లక్షల కోట్ల రూపాయ లను కేటాయింపులు చేసింది. మద్దతు ధరలు, పెట్టుబడి రాయితీలతో రైతులకు పలు ప్రయోజ నాలు కల్పించింది. పశుపోషణ, మత్స్య సాగు, పాడి పరిశ్రమ రుణాలకు ప్రాధాన్యం ఇచ్చింది. మోదీ సర్కార్ 11.8 కోట్ల మంది చిన్న, సన్నకారు రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం పరిధిలోకి తెచ్చి ఆర్థిక సహాయాన్ని అందించాలని నిర్ణయించింది. అలాగే 4.5 కోట్ల మందికి బీమా సౌకర్యాన్ని ఇప్పటికే కల్పించింది. అలాగే సాగుకు అవసర మైన ఎరువులు, క్రిమి సంహారిక మందులు, రసాయనాల నిమిత్తం 1.68 లక్షల కోట్ల రూపా యలను బడ్జెట్‌లో కేటాయిపులుజరిపింది. నూతన పరిజ్ఞానం, మార్కెట్ వ్యవస్థ అనుసం ధానంతో వ్యవసాయ రంగాలకు కొత్త ఆదాయ మార్గాలకు రూపకల్పన చేసింది. వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికతను తీసుకొచ్చి పంటల ఉత్పత్తులకు విలువ జోడింపు ద్వారా కొత్త విధానాలను అందుబాటులోకి తీసుకురా నుంది. అంతేకాకుండా వృధాను అరికట్టి రైతు లకు అధిక ఆదాయాన్ని సమకూర్చే పథకాలను అమలు చేయనుంది. వ్యవసాయ ఉత్పత్తుల కోసం గిడ్డంగులు, ప్రాసెసింగ్ కోసం ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయం తీసుకుంది. వీటితో పాటు నూనె గింజల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించేందుకు ఒక కొత్త పథకాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. ఇదే సమ యంలో వ్యవసాయ అనుబంధ రంగం పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రణాళిక రూపొందిం చింది. రాష్ట్రీయ డెయిరీ ప్రాసెసింగ్, గోకుల్ మిషన్ ద్వారా డెయిరీ ప్రాసెసింగ్‌కు ఆర్థిక సహాయాన్ని అందించనుంది. వికేంద్రీకృత నిల్వ సామర్థ్యాన్ని రైతుల కోసం గోవర్ధన్ పథకం కింద కొత్తగా 500 వేస్ట్ టు వెల్త్ బయోగ్యాస్ ప్లాంట్ లను నిర్మిస్తామని ప్రకటించింది. ఇందు కోసం 10 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. వచ్చే మూడేళ్లలో కోటి మంది రైతులు సేంద్రియ వ్యవసాయం చేసేందుకు వీలుగా 10 వేల బయో ఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్లను ఏర్పాటు చేయనుంది.

## లక్షద్వీప్‌తోపాటు పర్యాటకరంగానికి ప్రోత్సాహం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి1:** లక్షద్వీప్‌తో పాటు భారత్‌లో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా లక్షద్వీప్‌పై స్పందించారు.పర్యాటక రంగానికి ప్రోత్సాహాన్ని అందించేందుకు లక్షద్వీప్‌తో సహా ఇతర దీవుల్లో ప్లోర్ కనెక్టివిటీ, టూరిజం ఇన్‌ఫ్రా, ఇతర సౌకర్యాల కోసం ప్రాజెక్టులు చేపట్టనున్నట్లు తెలిపారు. దేశంలో ఆధ్యాత్మిక పర్యాటకానికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ఆర్థిక మంత్రి అన్నారు. పర్యాటక రంగంలోనే అద్భుతమైన అవకాశాలున్నాయని, విదేశీ పర్యాటలను ఆకర్షించేందుకు ఐకానిక్ టూరిస్ట్ సెంటర్ల అభివృద్ధికి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని సీతారామన్ ప్రకటించారు. పర్యాటక రంగంలో విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తామన్నారు. ఇక మూడోసారి బీజేపీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుంద విశ్వాసం వ్యక్తం చేశారు.'జులై నెలలో పూర్తి బడ్జెట్‌లో వికసిత భారత్‌కోసం ప్రభుత్వం ఒక వివరణాత్మక రోడ్‌మ్యాప్‌ను అందజేస్తుంది' అన్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఏర్పడే వరకు మధ్యంతర బడ్జెట్ ఆర్థిక అవసరాలను తీర్చనున్నది. కొత్త ప్రభుత్వంపూర్తి స్థాయిలో బడ్జెట్ పెట్టనుంది.బడ్జెట్ ప్రసంగం ప్రారంభంలో కేంద్ర మంత్రి కేంద్రం తీసుకువచ్చిన విధానాలు మూడోసారి బీజేపీని అధికారంలోకి తీసుకవచ్చేందుకు సహాయపడతాయన్నారు. ఇదిలా ఉండగా .. ఇటీవల భారత్-మాల్దీవుల మధ్య వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోడీ లక్షద్వీప్‌లో పర్యటించిన తార్వత మాల్దీవులకు చెందిన మంత్రులు ప్రధానితోపాటు భారత్‌పై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత చాలా మంది భారతీయులు, సెలబ్రిటీలు మాల్దీవుల పర్యటనను రద్దు చేస్తూ నిర్ణం తీసుకున్నారు. లక్షద్వీప్‌ని సందర్శించాలంటూ పిలుపు నిచ్చారు.

# కాఫర్ డ్యామ్ వ్యర్థాలు తొలగించకపోవడంతో కుంగిన బ్యారేజీ!

**మేడిగడ్డ కుంగుబాటు అధ్యయనం కోసం**

**నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజన్సీ సహాయం**

**విజిలెన్స్ విచారణలో వెల్లడైన**

**లారెన్స్ అండ్ టూబ్రో బాధ్యతారాహిత్యం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:** మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు విచారణలో నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం, నిర్మాణసంస్థ లారెన్స్ అండ్ టూబ్రో కంపెనీ బాధ్యతారాహిత్యం కళ్లకు కట్టినట్లు విజిలెన్స్ అధికారులకు గోచరించింది. మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటు కారణాలను అధ్యయనం చేయడానికి విచారణకు వెళ్ళిన విజిలెన్స్ శాఖ ఇంజనీరు నిపుణులకు అనేక నిర్మాణ తప్పిదాలు,కాలానుగుణం చేయాల్సిన తనిఖీలు చేయకపోవడం, సరైనరీతిలో ప్రాజెక్టు నిర్వహణజరగపోడం వల్ల కలిగిన అనర్థాలు వెలుగులోకి వచ్చాయి. అక్టోబర్ 21 మేడిగడ్డ కుంగుబాటు జరుగగా ఇప్పటికి ఇరిగేషన్ శాఖ, కాంట్రాక్టుకంపెనీ అనేక అంశాలను గోప్యంగా పెట్టడంతో విచారణ ఒక కొలిక్కి రాకుండా అడ్డుపడు తోంది. దీనితో విజి లెన్స్ అధికారులు నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ సహకారం తీసుకో వడాని నిర్ణయించు కున్నట్లు తెలిసిది. మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి నిర్మాణం తరువాత కాఫర్డ్యామ్ పూర్తిగా కూల్చివేయాల్సి ఉండాల్సింది. దానిని కూల్చివేయలేదు. మరోవైపు నీటి పారుదలశాఖ అనుమతిలేకుండానే బ్యారేజి దిగువవైపు డిజైన్ మార్పు చేసి సిమెంట్ కాంక్రిట్ దిమ్మెలను ఏర్పాటు చేయడం కూడా భారీ మూల్యం చెల్లించుకొనే పరిస్థితితులు తలెత్తేలా చేశాయని విజిలెన్స్ విచారణలో వెల్లడైనట్లు సాంకేతిక నిపుణులు అంటున్నారు.

బ్యారేజిలోకి నీరు సాఫీగా ప్రవహించేందుకు వీలుగా కాఫర్డ్యామ్ వ్యర్థాలను పేరుకుపోయిన మట్టిని తొలగించి ఆప్రాంతం మొత్తం నీటి నిల్వకు ఎగువ నుంచి వచ్చే నీటి ప్రవాహ వేగంకు అనుకూలంగా అక్కడ డ్రెడ్జ్ చేయాల్సి వుండాల్సింది. అక్టోబర్ నెలలో మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజి కుంగిపోవడంతో జనవరి 9న విజిలెన్స్ విచారణ వేయగా విజిలెన్స్ డైరెక్టర్ రాజీవ్‌రతన్ తన బృందంతో క్షేత్ర పరిశీలకు వెళ్ళారు. అక్కడ లారెన్స్ అండ్ టూబ్రో కంపెనీ బ్యారేజి నిర్మాణం కోసం ముందస్తుగా నది ప్రవాహం అడ్డుకోవడానికి ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక నిర్మాణలు కాపర్ డ్యామ్ అవశేషాలు పూర్తిగా నది గర్భం నుంచి తొలగించలేదు. నీటి ప్రవాహదారుల వెంట అవి అలాగే వుండటం విజిలెన్స్ అధికారులు ఒకింత అదరిపోయి ఆశ్చర్యంకు గురైనారు.

కాఫర్డ్యామ్ పూర్తిగా తొలగించకపోవడంతో దాని మీదుగా నీటి ప్రవాహం అకస్మాత్తుగా బలంగా వేగంతో బ్యారేజి పియర్స్‌ను గేట్లను తాకడం వల్ల కూడా బ్యారేజి దెబ్బతినడానికి మూలకారణమైందనే అంచనాకు విజిలెన్స్ సాంకేతిక నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. మేడిగడ్డ బ్యారేజి ప్రారంభమైన నాటి నుంచి కాఫర్ డ్యామ్ కూల్చివేసి నదిగర్భం నుంచి దానికికి సంబంధించిన మొత్తం సిమెంట్ కాంక్రిట్ వ్యర్థాలను తొలగించాలని ఇరిగేషన్ అధికారులు ఎల్‌అండ్‌టి సంస్థను కోరుతూ లేఖలు రాస్తున్నది.

కాంట్రాక్టు ఏజెన్సిమాత్రం కూల్చి వేశామని నమ్మబలుకుతూనే వస్తున్నది.ఫిబ్రవరి 2020లో ఫిబ్రవరి 2021లో కూడా తాత్కాలిక నిర్మాణాలు కాఫర్డ్యామ్ తొలగించాలని ఇరిగేషన్ అధికారులు కోరుతూ మళ్ళీ లేఖలు రాశారు. కానీ ఎల్ అండ్ టి అన్ని తొలగించామని నమ్మబలుకుతూనే వచ్చింది.

విజిలెన్స్అధికారుల ఎల్ అండ్ టి బాధ్యతా రాహిత్యంను నిరూపించడానికి ఉపగ్రహ ఛాయా చిత్రాలను ఆధారం చేసుకోవడాని ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ సహకారంతో బ్యారేజి నిర్మాణంకు ముందు, తరువాత కాఫర్డ్యామ్ ప్రాంతం ఉన్న చోట వాస్తవ పరిస్థితులపై దర్యాప్తు సంస్థ విచారణ చేసి వాస్తవాలను నివేదించేందుకు సమాయత్తమైనట్లు తెలిసింది.

## మేడారం వచ్చే భక్తులకు

# అటవీ శాఖ రుసుం మినహాయింపు

**నిర్ణయం తక్షణం అమలులోకి వస్తుంది : మంత్రి కొండా సురేఖ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** త్వరలో జరుగనున్న మేడారం సమ్మక్క సారలక్క జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా జాతర ముగిసే వరకూ అక్కడ అటవీ శాఖ వసూలు చేస్తున్న పర్యావరణ రుసుమును నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిర్ణయం తక్షణం అమలులోకి వస్తుందని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఫిబ్రవరి 2 నుంచి 29 వరకు పర్యావరణ రుసుము (ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ ఫీజు) వసూలు చేస్తున్నట్లు అటవీ శాఖ తెలిపింది. ఈమేరకు చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో జాతరకు వచ్చే వాహనాల రద్దీ నియంత్రణ కూడా కొంత మేరకు సులువు అయ్యే అవకాశం ఉంది. ఇందుకోసం ములుగు జిల్లా అటవీ శాఖ అధికారి తక్షణ చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఏటూరునాగారం అభయారణ్యం పరిధిలోని పస్రా, తాడ్వాయి, ఏటూరు నాగారం నుంచి వచ్చే వాహనాల నుంచి నామమాత్రపు పర్యావరణ రుసుమును ఇప్పటి దాకా అటవీ శాఖ వసూలు చేస్తోంది. ఇలా వచ్చే ఆదాయంలో అటవీ ప్రాంతాల రక్షణకు, ప్లాస్టిక్‌ను తొలగించేందుకు వన్యప్రాణుల రక్షణకు అటవీ శాఖ వినియోగిస్తోంది. అయితే వివిధ వర్గాల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు జాతర ముగిసే దాకా ఈ ఫీజు వసూలును నిలిపివేస్తున్నారు. జాతరకు వచ్చే భక్తులు అటవీ ప్రాంతాన్ని వీలైనంత పరిశుభ్రంగా ఉంచాలని ప్లాసిక్ట్ వినియోగాన్ని తగ్గించాలని అటవీ శాఖ కోరింది.

## మూసీ రివర్ ఫ్రంట్ ఏరియా

# అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధికి ప్రణాళికలు

**సిఎం రేవంత్‌తో న్యూడెవలప్‌మెంట్ బ్యాంకు**

**డైరెక్టర్ జనరల్ డాక్టర్ డిజె పాండియన్ సమావేశం**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 1:** న్యూ డెవలప్మెంట్ బ్యాంకు డైరెక్టర్ జనరల్ డాక్టర్ డిజె పాండియన్ గురువారం నాడు బిఆర్ ఆంబేడ్కర్ తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ హైదరాబాద్‌లో మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు.

మూసీ రివర్ ఫ్రంట్ ఏరియాను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధికి ప్రణాళికలు వేసినట్లు తెలిపారు. నదిని సంరక్షిస్తూ, నదీ జలాలను సుస్థిరంగా ఉంచటం దీని ద్వారా స్థానికులకు ఎక్కువ ప్రయోజనం ఉండే విధంగా ఈ ప్రాజెక్టును మరింత అత్యుత్తమంగా తీర్చిదిద్దే విధంగా పనులు చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి అన్నారు.

అలాగే మూసీ నది అభివృద్ధిలో పర్యావరణాన్ని కాపాడుతూ,కాలుష్య రహితంగా, సహజ వనరులకు విఘాతం కలగకుండా అభివృద్ధి చేస్తామని సిఎం అన్నారు.

సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే హైదరాబాద్‌లో రెండవ దశలో చేపట్టే మెట్రో రైల్ ప్రాజెక్టుకు,రాష్ట్రంలో శిక్షణ,సాంకేతిక నైపుణ్యాలు అందించే శిక్షణ సంస్థలు ఏర్పాటుకు సహకరించాలని, హాస్పిటల్స్ నిర్మాణానికి,విద్యా సంస్థల హాస్టల్ బిల్డింగ్స్ నిర్మాణానికి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే గృహ నిర్మాణాలకు అలాగే వేస్టేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్‌ను ఏర్పాటుకు ఆర్థిక సహకారం అందించాలని అన్నారు. అనంతరం పాండియన్ మాట్లాడుతూ... రాష్ట్ర పురోభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి,బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

## లోక్‌సభ బరిలో నిలవడానికి కాంగ్రెస్‌లో 35 మంది దరఖాస్తు

**రెండురోజులుగా 42 దరఖాస్తులు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల బరిలో నిలవడానికి గురువారం కొత్తగా 34 మంది కాంగ్రెస్ నాయకులు దరఖాస్తు చేసుకున్నారు.రాష్ట్రంలో 17 లోక్‌సభ నియోజకవర్గాలకు వచ్చే రెండు నెలలలో ఎన్నికలు జరిగే అవకాశం వుండటంతో కాంగ్రెస్ పార్టీ గెలుపు గుర్రాలను ఎంపిక చేసుకొనే పనిలో పడింది. ఎవరైతే ఔత్సాహికులు ఉన్నారో వారి నుంచి ముందుగా దరఖాస్తులు స్వీకరించి వారి అభ్యర్థిత్వంపై సర్వేచేయించి చివరకు ఏఐసిసికి నివేదిస్తారు. అందులో భాగంగా దరఖాస్తుల స్వీకరణ చేస్తున్నారు . తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క జీవితసహచరిణి నందిభట్టీ కూడా గురువారం దరఖాస్తు చేశారు. వి.హనుమంతరావు ఖమ్మం నుంచి పోటీ చేయడానికి దరఖాస్తుచేశారు. ఖమ్మంనుంచి 3, తుమ్మనాగేశ్వరారావు కుమారుడు తుమ్మల యుగేంధర్ కూడా దరఖాస్తు చేశారు. ఇదిఇలా ఉండగా ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పువ్వాడ దుర్గాప్రసాద్ నందినికి అవకాశంకల్పించాలని కోరారు. వివిసి రాజేంద్ర పసాద్ అనే వ్యాపారవేత్త కూడా దరఖాస్తు చేసుకున్నారు. మహబూబాబాద్ నుంచి 9, నాగర్‌కర్నూల్ నుంచి కె.నగేష్ ,మంద జగన్నాతం తోపాటు 8మంది, వరంగల్ నుంచి 6, భువనగిరి నుంచి చామల కిరణ్ తోపాటు ఆరు దరఖాస్తులు వచ్చాయి. నిజామాబాద్ నుంచి 3 అందాయి.అందులో ఆకుల లలిత కూడా దరఖాస్తు చేసినవారిలో ఉన్నారు.మొత్తంగా 41 దరఖాస్తులు వచ్చాయి.

# బిసిల కులగణనకు కట్టుబడి ఉన్నాం

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** బిసి కులగణనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని బిసిసంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో "తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల జనగణన సాధన కోసం బిసిమేదావులు, విద్యావంతులు, కులసంఘాల పాత్ర "అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిధిగా హాజరుకాగా జస్టిస్ చంద్రకుమార్, మాజీ ఐఎఎస్ ఆఫీసర్ చిరంజీవులు, బిసి కమిషన్ మాజీ చైర్మన్ బిఎస్‌రాములు, చిన్నశ్రీశైలం యాదవ్ తదితరులు హాజరై ప్రసంగించారు. బిసికులగణన చేయాల్సిన ఆవశ్యకత ,బిసిలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పారదర్శకంగా కులగణన నిర్వహించి బిసిలకు అన్నిరంగాల్లో న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని బిసి సంఘాలు 33జిల్లాల్లో పర్యటించి బిసికులగణన చేపట్టాల్సిన అంశాలను సూచించాలని విన్నవించారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్, జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

# కృష్ణానది జలాలు చెరిసగం పంచాలి

**కృష్ణాబెసిన్ అవసరాలు తీర్చాకే పొరుగు ప్రాంతాలకు నీరు తరలించాలి**

**జలశక్తి సెక్రటరీకి రాహుల్ లేఖ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** కృష్ణాబేసిన్ అవసరాలు తీర్చిన తదరుపరి పొరుగు బేసిన్‌లకు నీరు తరలించాలని తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌కు చెరిసగం జలాలు పంచాలని ఇరిగేషన్‌అండ్ సిఎడి డిపార్టుమెంట్ సెక్రటరీ రాహుల్‌బొజ్జ తెలిపారు. కేంద్ర జలశక్తి సెక్రటరీకి తెలంగాణ ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జ లేఖ రాసినారు.బచావత్ ట్రిబ్యునల్ -1 ప్రకారం 811 టిఎంసి నీటి ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించారని వాటిని రెండు రాష్ట్రాలకు చెరిసమానంగా పంచడానికి జస్టిస్ బ్రిజెస్‌కుమార్ నేతృత్వంలోని కృష్ణ ట్రిబ్యునల్ -2కు బాధ్యతలు అప్పగించాలని ఆయనకోరారు. 811 టిఎంసిలలో తెలంగాణకు 405.5 టిఎంసిల నీటి వాటా వస్తుందని స్పష్టంచేశారు. శ్రీశైలం ప్రాజెక్టు ఆపరేషన్ ప్రోటోకాల్ లో 264 టిఎంసిలు జలవిద్యుత్ ద్వారా నాగార్జునసాగర్‌కు విడుదల చేయాలని 1962లో ప్లానింగ్ కమీషన్ పేర్కొందని కనీసం 830 అడగులు తీసుకోవాలని, పోతిరెడ్డినుంచి ఎస్ఆర్‌బిసి ద్వారా మొత్తం 34నాలుగు టిఎంసిలు మించి తరలించకుండా కట్టడిచేయాలని ఆయన పేర్కొన్నారు.బేసిన్ వెలుపలికి తరలించకుండా నియంత్రించాలని కోరారు. నీటి సంవత్సరంలో వాడుకోని మిగులు కోటాను వచ్చే సంవత్సరం బదిలీ చేసుకొనేందుకుఅనుమతించాలని కోరారు.తాగునీటివినియోగాన్ని ట్రిబ్యునల్ ప్రకారం 20శాతం గా లెక్కించాలని స్పష్టం చేశారు. బ్రిజెఫ్ కుమారన షరతులకు కట్టుబడి వుంటే కెఆర్ఎంబికి శ్రీశైలం,నాగార్జునసాగర్ అప్పగించడానికి అభ్యంతరం లేదని తెలిపారు. జనవరి 17న మినిట్స్‌లో నాగార్జున సాగర్ వద్ద నవంబర్ 28కి ముందు పరిస్థితి ఏర్పాటుకు సమ్మతితెలిపామని కేంద్ర జలశక్తి శాఖకార్యదర్శిదేబశ్రీ ముఖర్జీ వెంటనే మినిట్స్ సవరించాలని తెలంగాణ నీటిపారుదలశాఖ కార్యదర్శిరాహుల్ బొజ్జ లేఖలో కోరారు.

# టాలీవుడ్ డ్రగ్స్ కేసు.. 8లో 6 కేసులు కొట్టివేత

**హైదరాబాద్,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన టాలీవుడ్ డ్రగ్స్ కేసు వీగిపోయింది. రాష్ట్ర అబ్కారి శాఖ పరువు పోగొట్టుకుంది. సరైన సాక్ష్యాధారాలను రాష్ట్ర ప్రభుత్వం చూపించలేకపోయినందున నమోదు చేసిన 8 కేసుల్లో 6 కేసులను నాంపల్లి అబ్కారి కోర్టు కొట్టివేస్తూ గురువారం తీర్పు వెలువరించింది. నమోదు చేసిన ఈ కేసుల్లో నిబంధనలను ప్రభుత్వం పాటించలేదని, సాక్ష్యాలను ప్రవేశ పెట్టడంలో ప్రభుత్వం విఫలమైందని కోర్టు తప్పుబట్టింది. సినిమా నటులు విచ్చలవిడిగా డ్రగ్స్ వినియోగి స్తున్నారనే ఆరోపణలపై 12 మంది తెలుగు సినీనటులపై 2018 లో ప్రభుత్వం 8 కేసులు నమోదు చేసింది. కేసు దర్యాప్తుకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిట్ ) ను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా దర్యాప్తు చేసింది. పూరి జగన్నాథ్, తరుణ్ , శంకర్, నవదీప్, రవితేజ, శ్యాం కె నాయుడు, తనీష్, ముమైత్ ఖాన్, చార్మీ తదితరులపై కేసులు నమోదు చేసింది. నెలల తరబడి వారిని విచారించింది. పలువురి గోర్లు, వెంట్రుకలను సేకరించింది. ఇక సినీనటులకు జైలు శిక్షలు తప్పవేమోనని హడావుడి చేసింది. తీరా.., పూరి జగన్నాథ్, తరుణ్ శాంపిళ్లను మా త్రమే ఫోరెన్సిక్‌సైన్స్ లేబరేటరీ (ఎఫ్ఎస్ ఎల్)కు పంపింది. వారిద్దరు డ్రగ్స్ తీసుకున్నట్లు ఎటువంటి ఆధారాలు దొరకలేదు. ఈ విష యాలనే అధికారులు కోర్టుకు అందజేశారు. 6 కే సుల్లో ఎలాంటి ఆధారాలు దొరక నందున కేసు లను కొట్టివేస్తూ గురువారంతీర్పు ప్రకటించింది.

### డ్రగ్స్ కేసులో జాంబియా యువతికి జైలుశిక్ష

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** డ్రగ్స్ సరఫరా చేస్తున్నా కేసులో జాంబియా దేశానికి చెందిన యువతకి రంగారెడ్డి జిల్లా కోర్టు శిక్ష విధించింది. శంషాబాద్ విమానాశ్రయంలో రూ.55.32 కోట్ల విలువచేసే డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు. డ్రగ్స్‌తో పట్టుబడిన కేసులో పోలీసులు యువతని అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. పోలీసుల విచారణ అనంతరం డ్రగ్స్ కేసులో పట్టుబడిన యువతీని రంగారెడ్డి జిల్లా కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఆమెకు 14 సంవత్సరాల జైలు శిక్ష విధించినట్లు సమాచారం.



### ప్రభుత్వసలహాదారుగా వేణుగోపాల్ పదవీ బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి1,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా హర్కర వేణనుగోపాల రావు గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. బిఆర్ అంబెద్కర్ సచివాలయం లో వేదపండితులు ఆయన పదవి స్వీకారంకు పూజలు చేశారు. రాష్ట్ర ప్రోటోకాల్ ప్రజా సంబంధాల సలహాదా రుగా పదవి బాధ్యతలు ఆయన స్వీకరించారు. వేణుగోపాల్‌ను రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,బిసి కమిషన్ చైర్మన్ వకుళాభారణం కృష్ణమోహన్, జిఎడి కార్యదర్శి రఘునందన్‌రావు, సమాచారశాఖ కమీషనర్ అశోక్‌రెడ్డి, మాజీ ఎంపి హనుమంతరావు, సుబ్బరామిరెడ్డి, మధు యాష్కీ, దీపాదాస్ మున్షి హాజరైనారు.

# కన్న తల్లిని కడతేర్చిన కసాయి

**పెద్దమందడి, ఫిబ్రవరి 1 ,ప్రభాత వార్త :** జన్మనిచ్చిన తల్లిని కడతేర్చిన ఘటన వనపర్తి జిల్లా పెద్దమందడి మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామం,బండకాడి తండాలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..గురువారం ఉదయం బండకాడి తండా కు చెందిన వత్తేవత్ చిన్నమ్మ (50) ను తన పెద్ద కుమారుడు వత్తేవత్ రాజు (35) కిరాతకంగా కత్తి పీటతో తల్లి గొంతు కోసి హత్య చేశాడు,సమాచారం అందుకున్న ఎస్సై హరిప్రసాద్ సంఘటన స్థలం చేరుకొని వివరాలు సేకరించి.విచారణ చేపట్టారు.కుటుంబ సభ్యులు,స్థానికుల ఆధ్వర్యంలో వత్తేవత్ చిన్నమ్మ మృత దేహం ను వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్ట్ మార్టం నిమిత్తం తరలించారు.ఎస్సై హరిప్రసాద్ మాట్లాడుతూ...హైదరాబాద్ లో ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న రాజు అనారోగ్యంతో ఇంటికి వచ్చాడని,కుటుంబ కలహాల కారణంగా,తాగిన మైకంలో తన తల్లిని హతమార్చినట్టు ప్రాథమిక విచారణలో తెలిందని,నిందితుగు రాజు నాయక్ పరారీలో ఉన్నాడని,కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నామని సీఐ రత్నం,ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు.సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని ఎస్సై హరిప్రసాద్ తెలిపారు.

# ప్రజాభవన్ ముందు ఆటో తగలబెట్టిన డ్రైవర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఉపాధి కోల్పోతున్నామని డ్రైవర్లు గగ్గోలు పెడుతున్నారు. తమను ఆదుకోవాలని కోరినప్పటికీ స్పందన లేకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా డ్రైవర్లు ఆందోళన ఉదృతం చేస్తున్నారు.

ఈ క్రమంలో ఓఆటోడ్రైవర్ కఠిన నిర్ణయం తీసుకున్నాడు. తనబతుకు బండిని నడిపించే ఆటోకు నిప్పు పెట్టుకున్నాడు. గురువారం సాయంత్రం ప్రజాభవన్ వద్దకు వచ్చిన ఆటోడ్రైవర్ తన ఆటో తగులబెట్టాడు. అనంతరం అక్కడే ఆందోళన చేపట్టాడు.

ఇది గమనించిన పోలలీసులు వెంటనే ఆటో డ్రైవర్‌ను అదుపు లోకి తీసు కున్నారు. ఆటోకు అంటు కున్న మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. సదరు ఆటోడ్రైవర్ మహబూబ్‌నగర్‌కు చెందిన దేవ్లా (45)గా పోలీసులు గుర్తించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాని పూట గడవటం లేదని అందుకే తన ఆటో తగలబెట్టినట్లు దేవ్లా వెల్లడించారు.

# లొంగిపోయిన మావోయిస్టు దంపతులు

**జనజీవన స్రవంతిలోకి రండి.. అండగా ఉంటాం : ములుగు ఎస్పీ శబరీష్**



**ములుగు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఓఎస్‌డి అశోక్ కుమార్ ల ముందు మావోయిస్టు పార్టీకి చెందిన దంపతులు బుధవారం లొంగిపోయారు. భద్రాద్రి జిల్లా చర్ల మండలం బూర్గంపాడు గ్రామానికి చెందిన నుపభీమ అలియాస్ సంజు, అతని భార్య ముచ్చకి దుల్గో అలియాస్ సోని దంపతులు మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు విసిగిపోయి లొంగిపోయినట్లు ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు. సంజు అనే వ్యక్తి బూర్గుపాడు గ్రామంలో కూలీగా పనిచేసేవాడని, ఈ క్రమంలో సోడి జోగా మిలిషియా కమాండర్ తన అమాయకత్వాన్ని ఆసరగా చేసుకొని పార్టీలో చేరేందుకు ప్రేరేపించాడని అన్నారు. పార్టీలో చేరి చర్ల ప్రాంతంలో మిలీషియా సభ్యునిగా పనిచేశాడు. ఆ తరువాత అతడు మూడు సంవత్సరాలు పనిచేసి సెక్షన్ కమాండర్ గా పదోన్నతి పొందాడు. అతని భార్య ముచ్చకి దుల్గో అలియాస్ సోని కూడా 2018 లో అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లింది. ఆమెకు కుటుంబం లేనందున మావోయిస్టు పార్టీకి చెందిన రమేష్ మాటల కారణంగా ఆమె పార్టీలో చేరి 2022 లో పీపీసీవాసీఎం పదోన్నతి పొందింది. వీరిపై బీజాపూర్ జిల్లా ఎల్మిడి పి.ఎస్ పరిధిలో బెచ్చిరాకు మడుగులో జరిగిన ఎదురుకాల్పుల సంఘటన బీజాపూర్‌లో బాసగూడ పిఎస్ పరిధిలో తిమ్మాపూర్ పుట్కేల్ దాడిలో ఇద్దరు పోలీసులు మరణించిన సంఘటనతో పాటు పలు కేసుల్లో నిందితుడని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నక్సల్స్ జనజీవన స్రవంతిలో కలిసి పోయి ప్రశాంత జీవనం సాగించాలని తెలిపారు. లొంగిపోయిన నక్సల్స్‌కు ప్రభుత్వం తరపున పునరావాస చర్యలు తీసుకుంటామని, వారికి పోలీసులు అండగా ఉంటామని అన్నారు. నక్సల్స్ పార్టీ సిద్ధాంతానికి ఆకర్షితులు కావద్దని, జీవితాలు పాడుచేసుకోవద్దని ఆయన సూచించారు.

## ముందస్తు బెయిల్ మంజూరు చేయండి

**హైకోర్టులో పంజగుట్ట**

**మాజీ సిఐ దుర్గారావు పిటిషన్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ప్రజాభవన్ బారికేడ్లను డీ కొట్టిన బోధన్ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అహ్మద్ కొడుకు సొహైల్ కేసులో తనను అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని అభ్యర్థిస్తూ పంజగుట్ట మాజీ సిఐ సస్పెన్షన్‌కు గురైన దుర్గారావు హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు.తనను అకారణంగా కేసులో ఇరికించారని, కేసును కొట్టి వేయాలని తన పిటిషన్‌లో దుర్గారావు కోర్టును అభ్యర్థించారు. డిసెంబర్ 24 న రాత్రి షకీల్ కొడుకు సొహైల్ నిర్లక్ష్యంగా కారు నడుపుతూ ప్రజాభవన్ బారి కేడ్లను డీకొట్టి విధ్వంసం సృష్టించిన కేసుకు సంబంధించి సొహైల్ ఎ1 నిందితుడుగా పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే కొడుకు సొహైల్ తప్పిం చుకుని పారిపోయేందుకు పంజగుట్ట సిఐగా ఉన్న సమయంలో సహకరించారని దుర్గా రావును సేందితుడిగా చేర్చారు. కేసులో ఇప్పటి వరకు ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు.

# ఉద్యోగులకు 1నే అందిన వేతనాలు

**విడతల వారీ బాధలకు చెక్**

**హామీ నిలబెట్టుకున్న సిఎం రేవంత్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ఉద్యోగులు సంబరాలు చేసుకుంటున్నారు. గతంలో విడుతల వారీగా వేతనాలకు జిల్లాల వారీగా వేచి చూస్తూ ప్రతీనెలా 20 వరకు నిరీక్షించే వేతన జీవులకు ప్రభుత్వం 1తేదీనే వేతనాలు జమ చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి జనవరి 1న ఉద్యోగులకు హామీనిచ్చినట్లుగానే జవనరి వేతనం ఫిబ్రవరి 1నే జమ చేశారు. దీంతో ఉద్యోగుల కుటుంబాల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతీనెలా 5లోగా వేతనాలు చెల్లించాలని సర్కార్ నిర్ణయించింది. అయితే ఫిబ్రవరి 1నే ఉద్యోగుల ఖాతాల్లో వేతనాలు క్రెడిట్ చేసి తన మాట నిలుపుకుంది. సంక్షేమ పథకాలు ఆలస్యమైనా సరే కానీ ఉద్యోగులకు ఇక్కట్లు కల్పించొదునద అని సీఎం రేవంత్‌రెడ్డి డిసైడ్ అయ్యారు.

ఈ క్రమంలో ట్రెజరీలకు ఆర్థిక శాఖ ఆదేశాలు జారీ చేసి 28లోగా వేతన బిల్లులను తెప్పించుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ఉద్యోగులు ఎంతగానే కృషి చేశారని ప్రభుత్వం భావిస్తోంది. గత ప్రభుత్వం ఉద్యఓగులకు వేతనాలను తీవ్ర జాప్యం చేయడంతో అనేక ఫిర్యాదులు, ఆరోపణలు వెల్లువెత్తడాన్ని గుర్తించిన ప్రభుత్వం మరోసారి అటువంటి ఆరోపణలు పునరావృత్తం కాకుండా ముందసునత చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగానే సరైన సమయంలో జీతాలు, పెన్షన్లు వేయాలని నిర్ణయించి గురువారం ఖాతాల్లో జమ చేసింది. సరైన సమయంలో జీతాలిస్తే ఉత్సాహంగా సేవలందిస్తారని భావించి ప్రతీ నెల 5లోగా వేతనాలు, పెన్షన్లు ఇవ్వాలని నిర్ణయించింది.

1నే ఉద్యోగుల ఖాతాల్లో వేతనాలు జమ కావడం హాట్ టాపిక్‌గా మారింది. చాలా కాలం తర్వాత తెలంగాణ ఉద్యోగులు 1నే జీతాలు అందుకున్నారు. దీంతో ఉద్యోగ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తుండగా ఉద్యోగుల పెండింగ్ డీఏలు, పీఆర్సీపై కూడా వచ్చే ఆర్థిక ఏడాదిలో కీలక చర్యలు ఉంటాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఉద్యోగుల సమస్యలు తీరే సమయం వచ్చిందని, కొతనత ప్రభుత్వంలో డిమాండ్లకు పరిష్కారం దక్కనుందని ప్రభుత్వ ఎంప్లాయీస్ చర్చింకుంటున్నారు. ఇకపై ప్రతీనెల 1నే వేతనాలు, పెన్షన్ల జారీ ఉంటుందని ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. వేతనాల బిల్లుల్లో జాప్యం ఉంటే తప్ప ప్రభుత్వంనుంచి ఎటువంటి వ్యతిరేకత లేదని అధికారులు వెల్లడించారు.

సాధారణంగా ప్రతీనెల సీఎఫ్ఎంఎస్ ద్వారా 31 అర్ధరాత్రినుంచే వేతనాలు బ్యాంకు అకౌంట్లలో పడే ఆనవాయితీ గత కొన్నేళ్లుగా నిల్చిపోయింది. గడచిన పదేళ్లలో ఉద్యోగులు పలు నెలల్లో తీవ్రంగా వేచి చూడాల్సిన పరిస్థితి తలెత్తిన సందర్భాలు అనేకం ఎదురయ్యాయి. దీంతో పిల్లల చదువులు, రుణాల ఈఎంలపై ప్రభావం పడేది. దీంతో కొంత కాలంగా ఉద్యోగులు, పెన్షనర్లు 1నే జీతాల కోసం అనేక ఫిర్యాదులు చేశారు. విడతల వారీ జీతాలపై యూనియన్లలో చర్చించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. అయినా గడచిన రెండేళ్లుగా ఉద్యోగులకు పెద్దగా ఓదార్పు లభించలేదు. కాగా తెలంగాణలో ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడంతో మొదటి నెలలో జనవరి 2న జీతాలు ఖాతాలలో పడ్డాయి. తాజాగా ఫిబ్రవరి 1న వేతనాలు ఖాతాలలో జమయ్యాయి.

# ఇంద్రవెల్లిలో నేడు తెలంగాణ పునర్నిర్మాణ సభ

## రేవంత్‌రెడ్డి సభ నిర్వహణ బాధ్యతలు చూస్తున్న సీతక్క

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ఇంద్రవెల్లిలో తెలంగాణ పునర్నిర్మాణ సభ శుక్రవారం జరుగుతోన్నది. తెలంగాణ పిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీబహిరంగసభ జరగబోతున్నది.లోక్‌సభ ఎన్నికల శంఖారావంగా ఈసభను నిర్వహిస్తున్నారు. తెలంగాణలో అత్యధికంగా లోక్‌సభ సీట్లు గెలిపించి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిగా చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సభను జరుపుతున్నారు. గత కొద్ది రోజులుగా మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క అక్కడే ఉండి సభ ఏర్పాట్లు చూస్తున్నారు. ఇటీవల నాగోబా దేవాలయంను కూడా ఆమె సందర్శించారు.అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా టిపిసిసి అధ్యక్షుడైనాక రేవంత్‌రెడ్డి అక్కడి నుంచి బహిరంగసభతో ప్రజల్లోకి వచ్చారు. తిరుగులేని నాయకుడిగా పార్టీలో పట్టు సంపాదించారు.అనంతరం రాష్ట్రంలోకూడా అధికారం సంపాదించాడు. దీనితో ఈ ఎన్నికలకు కూడా ఇదే వేదికను వాడుకుంటున్నారు. టిపిసిసి కార్యనిర్వహక అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ గాంధీభవన్‌లో పత్రికా ప్రకటన విడుదల చేస్తూ పెద్ద ఎత్తున ఈ సభకు ప్రజలు స్వచ్ఛందగా రావాలని పిలుపునిచ్చారు. అమరవీరుల స్మృతి వనం ఏర్పాటుచేస్తారు.

# అయోధ్య ప్రాణప్రతిష్ఠకు ప్రతీకగా..'రామా బ్లూ' చీరలో నిర్మలమ్మ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ఫిబ్రవరి ఒకటిన కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ కురిపించే వరాల జల్లు కోసం దేశమంతా ఆసక్తిగా ఎదురుచూసిన విషయం విదితమే. అలాగే ప్రతి యేడాది ఈ ప్రత్యేకమైన రోజుల ఆమె ధరించే చీరలపైనా అందరి దృష్టి ఉంటుంది. గురువారం బడ్జెట్ ట్యాబ్ పట్టుకొని నీలంరంగు చీరలో కనిపించారు. ఈ టస్సర్ పట్టు చేనేత చీర, గోధుమ రంగులో బెంగాలీ సంస్కృతిని ప్రతిబింబించే ఎంబ్రాయిడరీతో మెరిసిపోయింది. ఈ నీలివర్ణాన్ని తమిళనాడులో 'రామా బ్లూ' అని పిలుస్తారు. ఇటీవల అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠకు సంకేతంగా ఆమె ఈ రంగ చీరను ధరించారు. మొత్తంగా అటు బెంగాల్, ఇటు తమిళనాడు సంప్రదాయాలను కలగలిపిన చీరతో ఆమె మరోసారి ప్రత్యేకత చాటుకున్నారు.

ఆమె 2019లో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు తీసుకున్న దగ్గరి నుంచి ఈ రోజు వరకు చేనేత చీరే ధరిస్తున్నారు. వాటిపై తన ప్రేమను ఓ సందర్భంలో ప్రస్తావించారు కూడా. 'సిల్క్, కాటన్ ఏదైనా కానీ, ఒడిశా చేనేత చీరలు నాకిష్టమైన వాటిలో ఒకటి. వాటి రంగు, నేత పని, ఆకృతి బాగుంటాయి' అని వెల్లడించారు. 2023లో బ్రౌన్ రంగులో టెంపుల్ బోర్డర్‌లో ఉన్న ప్రకాశవంతమైన ఎరుపు చీరతో కనిపించారు. 2022లో మెరూన్ రంగు చీరను ధరించారు. ఇది కూడా ఒడిశాకు చెందిన చేనేత చీరే. ఆ రంగు దుస్తుల్లో ఆమె చాలా సాదాసీదాగా కనిపించారు. ఇది ఆమె నిరాడంబరతకు నిదర్శమని విశ్లేషకులు వ్యాఖ్యానించారు. 2021లో ఎరుపు-గోధుమ రంగు కలగలిసిన భూదాన్ పోచంపల్లి చీరలో కనిపించారు. తెలంగాణకు చెందిన ఈ పోచంపల్లిని సిల్క్ సిటీ ఆఫ్ ఇండియాగా పిలుస్తారు. 2020లో నీలం రంగు అంచులో పసుపుపచ్చ-బంగారు వర్ణంలో ఉన్న చీర కట్టులో మెరిశారు. ఈ రంగు శ్రేయస్సు, సమృద్ధిని సూచిస్తుంది. అలాగే ఆస్పిరేషనల్ ఇండియా థీమ్‌కు అనుగుణంగా దీనిని ధరించారు. 2019లో మంగళగిరి గులాబీ రంగు చీర కట్టుకున్నారు. ఆ సమయంలో బడ్జెట్ పత్రాలు తెచ్చే సూట్‌కేస్ స్థానంలో బహీ ఖాతాతో మీడియా ముందుకు వచ్చారు.

# ప్రజాకర్షక పథకాలకంటే సంక్షేమానికే పెద్దపీట



## దేశ ప్రగతికి కేంద్రం ప్రాధాన్యత..
## వికసిత భారత్ లక్ష్యం
## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ప్రజాకర్షక పథకాలకంటే అభివృద్ధి, సంక్షేమానికే పెద్దపీట వేస్తూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌కు రూపకల్పన చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అమృతకాలంలో వికసిత భారత లక్ష్యాలకు రాచబాట వేశామని చెప్పారు. 2024 25 మధ్యంతర బడ్జెట్‌పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ఈ బడ్జెట్ గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం గ్యాన్ నినాదంతో పనిచేసిందన్నారు. దీని ఫలితంగానే పేదరికం గణనీయంగా తగ్గడంతోపాటు వివిధ రంగాలలో సమగ్రాభివృద్ధి సాధ్యమైందన్నారు. వికసిత భారత సంకల్ప లక్ష్యాలను ఈ బడ్జెట్ ప్రతిబింబించిందన్నారు. వచ్చే 25ఏళ్ల కాలంలో భారత దేశం సాధించాల్సిన ప్రగతిని నిర్దేశించుకొని వాటిని చేరువ చేసేందుకు ఏయే రంగాలలో దృష్టిసారించాలో తెలిపేలా ఈ బడ్జెట్ రూపకల్పన జరిగిందన్నారు. ఎన్నికల్లో గెలవాలన్న లక్ష్యంతో పాపులిస్టిక్ బడ్జెట్ కాకుండా దేశ అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని మాత్రమే దృష్టిలో ఉంచుకొని రూపొందిన బడ్జెట్ ఇదన్నారు.

మౌలిక వసతుల రంగానికి భారీ ప్రోత్సాహం, దేశంలో ప్రపంచస్థాయి మౌలిక వసతుల కల్పన ద్వారా అభివృద్ధికి బాటలు వేయాలనే సంకల్పంతో కేంద్రం పనిచేస్తోందన్నారు. ఇందులో భాగంగా వచ్చే ఆర్థిక ఏడాదికిగానూ మౌలిక వసతుల రంగంపై చేయాల్సిన వ్యయాన్ని 11.1 శాతం పెంచిందన్నారు. ఈ మొత్తం రూ. 11.1 లక్షల కోట్లుగా చెప్పారు. పునరుత్పాదక విద్యుత్, సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో, ఇండ్ల పైకప్పులపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టామన్నారు. కోటి ఇళ్లకుపైగా ఈ పథకం అమలు చేసి ఒక్కో ఇంటినుంచి 300 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంతో పనిచేస్తామన్నారు. పేదలు, మధ్యతరగతికి మద్దతుగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కిరాయి ఇండ్లలో ఉండేవారిని గుర్తించి వారి సొంతింటి కలను సాకారం చేసేందుకు రుణసదుపాయం కల్పించనున్నా మన్నారు. ప్రధాన మంత్రి గ్రామీణ ఆవాస్ యోజనలో భాగంగా నిర్దేశించుకున్న 3కోట్ల ఇళ్ల లక్ష్యాన్ని చేరుకున్న నేపథ్యంలో మరో 2 కోట్ల ఇండ్లను వచ్చే ఐదేళ్లలో నిర్మించే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. మహిళా సాధికారితకు పెద్దపీట వేసేందుకు దేశవ్యాప్తంగా 83లక్షల స్వయం సహాయక బృందాల్లోని 9కోట్ల మంది మహిళల ప్రగతికి బాటలు వేశామన్నారు. గ్రామీన ప్రాంతాల్లోని సామాజిక ఆర్థిక ప్రగతిలో కీలక భూమిక పోషిస్తున్నారని చెప్పారు. 2కోట్ల మందిని లబ్దిదారులుగా చేయాలన్న లక్ష్యంతో 3కోట్లకు పెంచామన్నారు. లక్షద్వీప్ వంటి పర్యాటక ప్రాంతాలకు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసినట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. పన్నుల సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. 2009 10 ఆర్థిక ఏడాది వరకు 25వేల వరకు ఉన్న అవుట్ స్టాండింగ్ డైరెక్ట్ టాక్స్ డిమాండ్‌ను, రూ. 10వేలనుంచి వెనుకకు తీసుకున్నట్లు చెప్పారు. దీనితో కోటిమంది పన్ను చెల్లింపుదారులకు మేలు జరుగుతుందన్నారు.

# నియోజకవర్గాల అభివృద్ధికి రూ. 1,190 కోట్లు

## ఒక్కో నియోజకవర్గానికి రూ. 10కోట్ల చొప్పున
## నిధుల విడుదల చేసిన సర్కార్.. ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** జిల్లాలో అభివృద్ధి పనులను వేగంగా చేపట్టేందుకుగానూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చన హామీ మేరకు భారీగా నిధులను విడుదల చేశారు. తద్వారా సమగ్ర నియోజకవర్గాల అభివృద్ధికి ఈ నిధులు ఊతంగా నిలవనున్నాయి. ఈ మేరకు రాష్ట్రంలోని ఇంచార్జీ మంత్రులకు ప్రభుత్వం రూ. 1190కోట్లను కేటాయించింది. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి రూ. 10కోట్ల చొప్పున 119 నియోజకవర్గాలకు ఈ నిధులను కేటాయించి విడుదల చేసింది. ఒక్కో నియోజకవర్గానికి కేటాయించిన రూ. 10కోట్లలో రూ. 2కోట్లు విద్యకు, రూ. కోటి త్రాగునీటికి, రూ. 50లక్షలు కలెక్టరేట్లకు, ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణకు కేటాయించారు. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద ఈ నిధులను కేటాయించింది.నియోజకవర్గం పరిధిలో చేసే అభివృద్ధి పనుల ప్రతిపాదనలపై కలెక్టర్లు ఇచ్చిన నివేదికల ఆధారంగా ఇంచార్జీ మంత్రులు నిధులను కేటాయించనున్నారు. వారిచ్చే ఉత్తర్వులు, అనుమతులు ఎప్పటికప్పుడు ప్రణాళికా శాఖ పర్యవేక్షించనున్నది.

# కాంగ్రెస్ నేతల ట్రాప్‌లో ఎమ్మెల్యేలెవరూ పడొద్దు

## సిఎంను కలవాలంటే నాకు చెప్పి వెళ్లండి
## మంత్రులను ప్రజల మధ్యనే కలవండి
## బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు కెసిఆర్ దిశానిర్దేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 1:** ప్రతిపక్షంలో ఉన్నామని ఎవరూ అధైర్యపడొద్దని,అందరూ ధైర్యంగా ఉండాలని బిఆర్ఎస్ అధినేత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పిలుపునిచ్చారు. ప్రతిపక్షంలో ఉండటం తప్పేమీ కాదు, కాంగ్రెస్ నేతల ట్రాప్‌లో ఎమ్మెల్యేలెవ్వరూ పడొద్దని, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గురువారం గజ్వేల్ ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం అనంతరం నందినగర్ నివాసంలో పార్టీ ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మంచి ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిని కలిసినా మీ వ్యక్తిత్వాన్ని బదనాం చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. నియోజకవర్గాల అభివృద్ధి కోసం ప్రజల సమక్షంలోనే మంత్రులకు వినతి పత్రాలు ఇవ్వాలని, సిఎంను కలవాలంటే నాకు చెప్పి వెళ్లాలని సూచించినట్లు సమాచారం. మనకు తొందరలేదు, కాంగ్రెస్‌కు తగిన సమయం ఇద్దామని, మనం పెద్దగా తిట్టాల్సిన అవసరం లేదన్నారు. వాళ్లను వాళ్లే తిట్టుకుంటారని, వాళ్తే దిగిపోతారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం అంత సులువు కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయకపోతే ప్రజల నుంచే వ్యతిరేకత వస్తుందని తెలిపారు.

# విశాఖలో 10న ఆడుదాం ఆంధ్రా

## ముగింపు కార్యక్రమాలకు ఎపి సిఎం జగన్

**విజయవాడ.ఫిబ్రవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఈ నెల10 విశాఖలో పర్యటించనున్నారు. అక్కడ జరిగే ఆదుదాం ఆంధ్రా ఫైనల్స్ పోటీల్లో విజేతలకు ఆయన బహుమతులు అందిస్తారు.ఈ నెల 6నుంచి విశాఖనగరరంలో ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఆడుదాం- ఆంధ్రా రాష్ట్రస్దాయి టోర్నమెంట్ జరుగుతుంది.10న వైఎస్సార్ క్రికెట్ స్టేడియంలో నిర్వహించనున్న ముగింపు కార్యక్రమానికి సీఎంజగన్ హజరవుతారు.ఈ పోటీలకు ఏపీలోని 26 జిల్లాల నుంచి ఆటగాళ్ళు,క్రీడాకారులు హజరవుతారు.ఒక్కో జిల్లా నుంచి కనీసం 130 మంది చొప్పున ఆటగాళ్ళు ,క్రీడాకారులు పాల్గొంటారు.ఈ కార్యక్రమంతో పాటు సీఎం జగన్ జీవీఎంసీ,వీఎంఆర్‌డీఏ సంయుక్త ఆధ్వర్యంలో రూ.1500కోట్లుతో పలు అభివృద్ది కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉంది

**రేపు దెందులూరుకు సిఎం జగన్**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ నెల 3వ తేదిన వైకాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా ఏలూరు జిల్లా దెందులూరులో జరిగే సిద్ధం సభలో పాల్గొననున్నారు .విజయ వాడ(తాడేపల్లి) నుంచి మధ్యాహ్నం రెండు గంటల నుంచి బయలుదేరి దెందులూరు చేరుకుంటారు.అక్కడ మూడు జిల్లాలపార్టీ కీలక శ్రేణులు పాల్గొనే సిద్ధం సభలో ఆయన పాల్గొంటారు.

# వాహనాల తనిఖీలో భారీగా నగదు స్వాధీనం



**చిల్లకూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** వాహనాల తనిఖీల్లో భాగంగా సరైన ధ్రువీకరణ పత్రాలు లేని భారీ నగదును గూడూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు ఐదుకోట్ల 12 లక్షల 91 వేల 180 రూపాయిల నగదును స్వాధీనం చేసుకొని ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గూడూరు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆరుగురు వ్యక్తులు విజయవాడ నుండి చెన్నై వైపు వాహనాల్లో నగదును తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నామన్నారు. చిల్ల కూరు జాతీయ రహదారిపై గూడూరు పట్టణం, గూడూరు రూరల్ ప్రాంతాల్లో వాహనాల్లో తరలిస్తుండగా పట్టుకున్నామని వెల్లడించారు. ఎన్నికల నేపథ్యంలో ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు తనిఖీలు ముమ్మరం చేసామన్నారు. పట్టుపడ్డ నగదును ఆదాయపన్నులశాఖ అధికారులకుఅప్పగించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం సిబ్బందిని అభినందించారు.

# విధ్వంసమైన తెలంగాణను పునర్ నిర్మిద్దాం

## డ్రగ్స్ క్రయవిక్రయాలపై ఉక్కుపాదం మోపాలి
## సైబర్ క్రైమ్స్‌ను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు
## ఐపిఎస్ ఆఫీసర్ల గెట్ టుగెదర్‌లో సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 1:** ఆర్థికంగా, సామాజికంగా విధ్వంసమైన తెలంగాణను పునర్ నిర్మించాల్సిన అవసరం ఉందని,ఇందులో పోలీసులు కీలక పాత్ర పోషించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.




గురువారం ఐపిఎస్ అధికారుల గెట్ టు గెదర్ కార్యక్రమానికి సిఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలీసులపై ప్రభుత్వ పెత్తనం ఉండబోదన్నారు. తాము పాలకులం కాబట్టి, పోలీసులను సబ్ ఆర్డినేట్లుగా చూసే పద్దతి తమ ప్రభుత్వంలో ఉండదన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన ఓ అవకాశంగా మాత్రమే ఈ అధికారాన్ని తాము భావిస్తున్నామని,ప్రజలకు సేవ చేయడంలో అందరినీ కలుపుకుపోతామని సిఎం అన్నారు. రాష్ట్ర అభివృద్ధి,పునర్ నిర్మాణంలో పోలీసులు ఇచ్చే సలహాలు,సూచనలను వినమ్రంగా స్వీకరిస్తామని సిఎం అన్నారు. గత పదేండ్ల కాలంలో రాష్ట్రం ఆర్థికంగా,సామాజికంగా దెబ్బతిన్నదని,ఈ పరిస్థితి నుంచి తెలంగాణను బయటపడేయాల్సిన సమయం వచ్చిందని సిఎం అన్నారు. ఈ పనిలో పోలీసు ఆఫీసర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు. రాష్ట్రంలో డ్రగ్స్ క్రయ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని,హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ సిటీగా చేయాలని వారికి సూచించారు. యువతీ,యువకులను డ్రగ్స్ వ్యసనం నుంచి బయటపడేయాలని అన్నారు. రోజురోజుకు సైబర్ క్రైమ్స్ అతిపెద్ద ముప్పుగా పరిణమించాయని, వాటిని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఆఫీసర్లకు సిఎం విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం అందుబాటులో ఉన్న ఆధునిక టెక్నాలజీని వినియోగించుకోవాలని,అభివృద్ధి చెందిన దేశాల్లో అనుసరిస్తున్న పద్దతులపై అధ్యయనం చేయాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకోసం పోలీసులు నిరంతరం కష్టపడుతున్నారని సిఎం అభినందించారు. పోలీసుల సమస్యలు తెలుసుకోవడానికి వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిజిపి రవి గుప్తా,అడిషనల్ డీజీ శివధర్‌రెడ్డి,సిఐడి అడిషనల్ డీజీ షికా గోయల్,హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# వ్యూహం చిత్రంపై ముగిసిన వాదనలు తీర్పు రిజర్వు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాత వార్త :** ప్రముఖ దర్శకుడు రాం గోపాల్ వర్మ (ఆర్జీవీ) రూ పొందించిన వ్యూహం చిత్రం విడుదలపై హైకోర్టులో గురు వారం వాదనలు ముగిశాయి. న్యాయ మూర్తి తీర్పును రిజర్వులో ఉంచారు. తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు ఎన్ చంద్ర బాబు నాయుడును కించ పర్చేవిధంగా నిర్మించిన వ్యూ హం చిత్రం విడుదల చేయ కుండా నిలుపుదల చేయాలని అభ్యర్థిస్తూ టిడిపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు పలుమార్లు విచారించింది.

# గంగమ్మ ఆలయం పనులకు బాలాలయం

## వినాయక మండపానికి పరిశీలన
## అభివృద్ధి పథంలో శ్రీకాళహస్తీశ్వరాలయం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**న శ్రీకాళహస్తీశ్వరాలయం అభివృద్ధి పనుల నిర్వహణలో పరుగులు తీస్తుంది. ఈ నేపథ్యంలో గురువారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ అదికారులతో కలసి కుమారస్వామి ఆలయంలో వద్ద వినాయక మండపం పనుల నిర్వహణకు పరిశీలించారు. అలాగే అర్చకులతో కలసి గంగమ్మ ఆలయ పనుల నిర్వహణకు బాలాలయం ఏర్పాటు చేసారు.శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా విజ్ఞాన గిరిపై సుబ్రమణ్యం స్వామి ఆలయం ఉంది.ఈ ఆలయాన్ని ఆధునీకరించుటకు ధర్మకర్తల మండలి నిర్ణయించి పై భాగాన్ని విశాలంగా తీర్చి దిద్దారు.

అలాగే కొండకు వెళ్ళటానికి ఇళ్ళు అడ్డంగా ఉండటంతో నష్టపరిహారం చెల్లించి తొలగించారు.ఇక్కడ కొత్త వినాయక ఆలయంతో పాటు మండపాన్ని నిర్మించుటకు ధర్మకర్తల మండలి చైర్మెన్ శ్రీనివాసులు చర్యలు తీసుకున్నారు.ఈ నేపథ్యంలోనే ఇక్కడ ఆడికృత్తిక,మంగళవారాల్లో భక్తుల సంఖ్య అత్యధికంగా ఉంటుంది.పట్టణ నడిబొడ్డులోని సుబ్రమణ్యం స్వామి ఆలయం చుట్టుపక్కల ఆక్రమణలు చోటు చేసుకున్నాయని ప్రహ రి గోడను నిర్మిం చుటకు ఆక్రమణలను తొలగించామన్నారు. పనులు ప్రారంభిం చారు.ఈ కార్యక్రమాల్లో ఇఇ నూక రత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఇ వేణు గోపాల్‌రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ బాలాజి కాంట్రాక్టర్ గుమ్మడి బాలకృష్ణయ్య దేవస్థానం అధికారులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా ముత్యాలమ్మగుడివీధిలో ఏడుగంగమ్మల ఆలయం పునర్నిర్మాణం కార్యక్రమాలను రూ.40లక్షలతో ఆధునికరించి పలు సదుపాయాలు కల్పనతో ఆధ్మాత్మిక శోభ కలిగే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. బాలాలయ పూజలు చేపట్టారు. ఆలయంలో కలశాలను ఏర్పాటు చేసి పూజలు జరిపారు.



కుమారస్వామి తిప్ప వద్ద వినాయక మండపాన్ని పరిశీలిస్తున్న చైర్మెన్,ఇంజనీరింగ్

# టెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

**విజయవాడ ఫిబ్రవరి2 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) పరీక్షలకు దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం ప్రారంభమైంది.డీఎస్సీ నోటిఫికేషన్ మరో వారం రోజుల్లో వెలువడనున్న నేపథ్యంలో టెట్ పరీక్షలకు ప్రాధాన్యత ఏర్పడింది.టెట్ అర్హత ఆధారంగా డీఎస్సీ రాయడానికి అవకాశం ఉంటుంది.ఉపాధ్యాయ ఎంపిక పరీక్షలో టెట్ రాసిన ఉత్తీర్ణత సాధించిన వారి మార్కుల్లో 20శాతం వెయిటేజీ ఉంటుంది. టెట్ పరీక్షలు కంప్యూటర్ ఆధారంగా నిర్వహిస్తున్నారు. ఒ ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు బోదించే సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్టీటి) పోస్టులకు పేపర్-1, స్కూల్ అసిస్టెంట్లకు పేపర్-2 విడివిడిగా టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఎస్జీటీ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారు డీఈడీ / నాలుగేళ్ల బ్యాచిలర్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. ఓసీలకు ఇంటర్మీ డియట్‌లో 50 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు 45 శాతం మార్కులు ఉన్న వారే టెట్ రాసేందుకు అర్హులు. స్కూల్ అసిస్టెంట్లకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు డిగ్రీలో40 శాతం అర్హత మార్కులు ఉండాలి.

# 15 రహదారులను జాతీయ రహదారులుగా మార్చండి

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి
## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వినతి

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న 15 స్టేట్ హైవేలను జాతీయ రహదారులుగా మార్చాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు గురువారం ఢిల్లీలో జాతీయ రహదారులు, రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి రాష్ట్ర రోడ్లు ,భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై మంత్రులు చర్చించారు.(1) చౌటుప్పల్ - ఆమన్‌గల్ - షాద్‌నగర్ - సంగారెడ్డి 182 కిలోమీటర్లు (2) మరికల్ - నారాయణపేట - రామ సముద్రం 63 కిలోమీటర్లు, (3) పెద్దపల్లి - కాటారం 66 కిలోమీటర్లు,(4) పుల్లూరు -అలంపూర్ - పెంట్లవెల్లి - కొల్లాపూర్ - లింగాల - అచ్చంపేట -డిండి - దేవరకొండ -మల్లేపల్లి - నల్గొండ - దేవరకొండ 225 కిలోమీటర్లు, (5) వనపర్తి - కొత్తకోట - గద్వాల - మంత్రాలయం 110 కిలోమీటర్లు,(6) మన్నెగూడ - వికారాబాద్ - తాండూరు -జహీరాబాద్ - బీదర్ 134 కిలోమీటర్లు మొత్తం 780 కిలోమీటర్ల రహదారులను జాతీయ రహదారులుగా మార్యాలని కోరారు. భారతమాల పథకం ఫేజ్ -1 రీజినల్ రింగ్ రోడ్డు పూర్తిగా ప్రజలకు అందుబాటులోకి రావాలంటే దక్షిణ బాగానికి కూడా జాతీయ హోదా కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా గతంలో తాను ప్రతిపాదించిన రహదారులకు మంజూరు ఇచ్చినందుకు కేంద్ర మంత్రికి కోమటిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

**తెలంగాణకు సహకరిస్తామని గడ్కరీ హామీ : కోమటిరెడ్డి**

కేంత్ర మంత్రి గడ్కరీతో సమావేశం అనంతరం కోమటిరెడ్డి వెంకటరెడ్డి విలేఖరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు.



# క్షేత్ర పాలకునికి షోడశాభిషేకాలు

## భక్తి పారవశ్యంలో భక్తులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** దివ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో వెలసిన దేవుళ్ళకు భక్తులు మొక్కులు తీర్చుకుంటూ భక్తి పారవశ్యంతో పులకిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురుదక్షిణా మూర్తికి షోడషాభిషేకాలు,పట్టణంలోని రెండు చోట్ల వెలసిన షిరిడి సాయి బాబా ఆలయాల్లో బాబాకు విశేష పూజలు,పారాయణం చేస్తూ భక్తి తో మొక్కుకున్నారు.ఈ నేపథ్యంలో కర్నాలవీధిలోనూ, మద్రాసు రోడ్డులో వెలసిన షిరిడి బాబా ఆలయాల్లో భక్తులు కిక్కిరిసి పోయారు. ఇక్కడ అనాధలకు వితరణలు చేసారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు.

నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు.కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.

**క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తి:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు.ఈ నేపథ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మ వార్ల భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్మాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి.

**చదువుల రేడుకు విశేషాభిషేకాలు:**

ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు.ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురు సంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు.

# శేఖర్ కమ్ముల దర్శకత్వంలో...



అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే అద్భుతమైన చిత్రాలను రూపొందించటంలో మంచి పేరుతెచ్చుకున్న సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్‌కమ్ముల ప్రస్తుతం సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జునతో మల్టీస్టారర్ చేస్తున్నారు. నారాయణ్ దాస్ కె.నారంగ్ ఆశీస్సులతో శ్రీ వెంకటేశ్వరసినిమాస్ ఎల్ఎల్‌పి (ఏషియన్‌గ్రూప్ యూనిట్) బ్యానర్‌పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ప్రొడక్షన్ హౌస్ తమ కొత్త చిత్రాన్ని ప్రకటించింది.. నాగచైతన్య , సాయిపల్లవితో క్లాసిక్ లవ్‌స్టోరీ ప్రస్తుతం జరుగుతునన డిఎన్ఎస్ తర్వాత ఈ మాగ్నమ్ ఓపస్ మూవీ ఎస్వీసిఎల్ఎల్‌పితో శేఖర్ కమ్ముల థర్‌నడ కొలాబరేషన్ శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి , అమిగోస్ క్రియేషన్స్ ప్రై.లి సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నాయి.. సోనాలి నారంగ్ సమర్పిస్తున్నారు. ఈ కొత్త చిత్రం లార్జర్ దేన్ లైఫ్‌గా ఉండబోతోంది.. ప్రస్తుతం ప్రీపొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. మరిన్ని వివరాలను త్వరలో మేకర్స్ తెలియజేయనున్నారు.

# రామ్‌చరణ్ తదుపరి చిత్రం సంగతులు



గ్లోబల్ స్టార్‌రామ్‌చరణ్.. బుచ్చిబాబు సాన, వెంకట సతీష్ కిలారు, వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్ సుకుమార్ రైటింగ్స్ పాన్‌ఇండియా ఫిల్మ్ ఆర్‌సి 16 అత్యంత భారీ బడ్జెట్ భారీస్థాయిలో వెంకట సతీష్‌ను ఎమ్మెల్యే నిర్మించున్నారని తెలిపారు. గ్లోబల్ స్టార్‌డమ్ తన తదుపి చిత్రం ఆర్‌సి 16 కోసం ఉప్పెన లాంటి బాక్టబస్టర్ డెబ్యూ యంగ్ టాలెంటెడ్ దర్శకుడు బుచ్చిబాబు సానతో జతకట్టనున్నారని అన్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పిస్తోంది.

# హర్షచెముడు 'సుందరం మాస్టర్' రెడీ



ఆర్ టి టీం వర్క్స్, గోల్డెన్ మీడియా పతాకాలపై మాస్‌మహారాజా రవితేజ, సుధీర్‌కుమార్ కుర్రు నిర్మిస్తున్నచిత్రం సుందరం మాస్టర్.. ఈచిత్రంలో హర్ష చెముడు, దివ్య శ్రీపాద ప్రధాన పాత్రలు పోషించారు.. అల్‌రెడీ ఇది వరకు వదిలిన కంటెంట్ అందరిలోనూ ఆసక్తికల్గించింది.. ఒక గ్రామంలో కష్టపడే ఉపాధ్యాయుడి చుట్టూ సుందరం మాస్టర్ కథ ఉంటుంది. మిర్యాల మెట్ల అనే మార్మూల గ్రామంలో ఇంగ్లీషు టీచర్‌గా సుందరం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అన్ని వయసులవారు ఇంగ్లీషు నేర్చుకోవటానికి విద్యార్థులుగా నమోదుచేసుకుంటారు. సుందరం మాస్టారు వాళ్లందరికీ భాషని ఎలా బోధిస్తారనే దాన్ని వినోదాత్మక చిత్రంగా రూపొందించారు. ఈచిత్రాన్ని ఈనెల 23న విడుదల చేయనున్నట్టు గురువారం ప్రకటించారు. నూతన దర్శకుడు కళ్యాణ్ సంతోష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం మిర్యాలమిట్ట విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే కామెడీ డ్రామా. మాస్ మహారాజ్ రవితేజ ఈచిత్రాన్ని నిర్మిస్తుండటంతో ఈచిత్రానికి మంచి బజ్ ఏర్పడింది. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.



న్యూ ఫొటో లుక్: ప్రియాంక జవాల్కర్

# 'బిగ్‌బాస్' అమర్‌దీప్, సుప్రిత జంటగా...

బిగ్‌బాస్ ఫేమ్ అమర్‌దీప్‌చౌదరి హీరోగా, నటి సురేఖావాణి కుమార్తె సుప్రీత హీరోయిన్‌గా నూతన చిత్రం ప్రారంభమైంది.. మహర్షి కూండ్ల సమర్పణలో ఎం3 మీడియా బ్యానర్‌పై మహా మూవీస్‌తో కలిసి ప్రొడక్షన్ నెంబ 2గా మహేంద్ర నాథ్ కూండ్ల ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. గురువారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. తొలి సన్నివేశానికి బసిరెడ్డి క్లాప్ ఇచ్చారు. ఏఎం రత్నం కెమెరా స్విచ్చాన్‌చేశారు.. వీర శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు.. నిర్మాత మహేంద్రనాద్ కూండ్ల మట్లాడారు.. ఎం.3 బ్యానర్‌పై ప్రొడక్షన్



నెంబ2గా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు.,. అమర్‌దఈప్ చౌదరి, సుప్రిత జంటగా నటి స్తున్నారని తెలిపారు. ఇండియన్ సినిమాలో ఇంతవరకు ఎవరూ టచ్ చేయని పాయింట్ అన్నారు.. ఈచిత్రాన్ని మా దర్శకుడు ఎలా తీస్తాడు?.. సినిమా ఎలా ఉంటుంది? తర్వాత మాట్లాడతామని, కానీ సినిమా మాత్రం చాలా కొత్త పాయింట్‌తో ఉంటుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు మల్యాద్రి రెడ్డి మాట్లాడుతూ, మా లాంటి కొత్తవాళ్లని ఎం3 మీడియా ఎంతో ప్రోత్స హించిం దన్నారు. ఇంకా మాలాంటి కొత్తవాళ్లని, యంగ్ టాలెంట్ ఉన్నవాళ్లని ఎంకరేజ్ చేస్తూనే ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో అమర్ చౌదరి, సుప్రిత, సీనియర్ హీరోయిన్ తేజస్వీ, గౌతమ్ కృష్ణ, సురేఖావాణి, కమెడియన్ రఘు, నటుడు, దర్శకఉడు తల్లాడ సాయికృష్ణ తదితరులు మాట్లాడారు.

# రొమాంటిక్ కామెడీతో 'మిస్ పర్ఫెక్ట్'

బిగ్‌బాస్ ఫేమ్ అభిజిత్ నటించిన వెబ్ సిరీస్ మిస్ పర్ఫెక్ట్ .. ఈ వెబ్‌సిరీస్‌లో లావణ్య త్రిపాఠి హీరోయిన్‌గా నటించింది. అభిజ్ఞ ఉతలూరు మరో కీరోల్ చేశారు.. ఈ వెబ్‌సిరీస్‌ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ నిర్మించారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకత్వం వహించారు.. ఫిబ్రవరి 2 నుంచి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో మిస్ పర్ఫెక్ట్ స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది.. ఈ సందర్భంగా ఈసిరీస్ హైలెట్స్‌ను హీరో అభిజీత్ అందించారు.. మిస్ పర్ఫెక్ట్ వెబ్‌సిరీస్‌లోతాను రోహిత్ అనే క్యారెక్టర్‌లో నటిస్తున్నానని తెలిపారు. చాలా లేజీ పర్సన్‌గా కన్పిస్తానని, జీవితంలో ఎలాంటి లక్ష్యమంటూ ఉండదు. ఏదో డబ్బుకోసం ఉద్యోగం చేస్తుంటాడు కానీ, అదీ సీరియస్‌గా తీసుకోడని తెలిపారు. రోహిత్‌కు ఇష్టమైన విషయం ఒక్కటే వంట చేయటం అనానసరు. అది మాత్రం శ్రద్ధగా చేస్తుంటాడని అన్నారు. రియల్ లైఫ్‌లో రోహిత్ లాంటి క్యారెక్టర్స్‌ను చాలా మందిని చూశానని, నా ఫ్రెండ్స్ కూడ అలాంటి వాళ్లు ఉన్నారని తెలిపారు. ఉద్యోగంలో ఇష్టంతో ఉండలేక .. బయటకు వచ్చిన బిజినెస్‌తో రిస్క్ చేయలేక ఈ సంఘర్షణలో ఉండిపోతారని అన్నారు. ఎవరైనా ఉద్యోగం కాదని వేరే పనిచేయాలనుకంటే అది 30-36 ఇయర్స్‌లోనే చేయాలన్నారు. 40 దాటిన తర్వాత రిస్క్ చేయాలన్నాచేయలేరన్నారు. అపుడు ఇంకా బాధ్యతలు పెరిగిపోతాయన్నారు. నా రియల్ లైఫ్‌లో రోహిత్ తో కొంత పోల్చుకుంటూ గానీ, యాక్టర్‌గా నా కెరీర్ విషయంలో మాత్రం సీరియస్‌గా బాధ్యతలు పెరిగిపోతాయన్నారు. కార్యక్రమంలో నటి లావణ్య త్రిపాటి తదితరులు మాట్లాడారు.







# 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు'కు విజయ్ దేవకొండ అభినందన

సుహాస్ హీరోగా నటించిన అంబాజీపేట మ్యారేజి బ్యాండును జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్ ధీరజ్‌మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మించాయి. ఈచిత్రం ఈనెల 2న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా బిగ్ టికెట్ రిలీజ్‌ను స్టార్ హీరో విజయ్ దేవరకొండ చేతులమీదుగా నిర్వహించారు.. ఈ



సినిమాను చూసిన ఆయన చాలా బాగుందంటూ అభిందనలు తెలిపారు. ఇదొక స్పెషల్ మూవీ అని, తప్పకుండా ఘనవిజయం సాధిస్తుందని తెలిపారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, బిగ్‌టికెల్ లాంచ్ చేయటం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి మంచి సినిమా ప్రమోషన్‌లో భాగమవటం హ్యాపీగా ఉందన్నారు. ఈసినిమా టీజర్ దగ్గర నుంచి ఒక ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తూ వచ్చిందన్నారు. ఈ మూవీ టీంలోని ప్రతి ఒక్కరూ నాకు దగ్గరి వాళ్లన్నారు.

**గీతానంద్, నేహా సోలంకి జంటగా దయానంద్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం గేమ్ ఆన్.. సీనియర్ నటుడు మధుబాల, ఆదిత్యమీనన్, శుభలేఖ సుధాకర్ కీలకపాత్రలు పోషించారు.. కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై , రవికస్తూరి ఈసినిమాను నిర్మించారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం ఫిబ్రరి 2న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల అవుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ , ట్రైలర్, పాటలకు మంచి స్పందన వస్తోంది.. సినిమా రిలీజ్ సందర్భంగా హీరో గీతాసింగ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**



ఇదొక యూనిక్ స్టోరీ.. రెగ్యులర్‌గా కాకుండా డిఫరెంట్‌గా చేయాలని ప్రయత్నించాం.. హీరో లూజర్ నుంచి విన్నర్‌గా ఎలా మారాడు.. అనేది ఆసక్తికరంగా ఉంటుంది. దీనిలో భాగంగా ఉండే టాస్కులు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి.. డైరెక్టర్ దయానంద్ మా

## గొప్ప హిట్ అవుతుంది.

తమ్ముడు కావటంతో స్క్రిప్ట్ విషయంలో ఇద్దరం బాగా డిస్కస్ చేసుకునే వాళ్లం.. మేమిద్దం కలిసిచాలా షార్ట్‌ఫిల్మ్ చేశాం... తమ్ముడు స్టోరీ రాస్తే నేను యాక్ట్ చేసేవాడిని. అలా మా ఇద్దరి మధ్య మంచి బాండింగ్‌తోపాటు సింక్ ఉడేద.. ఈసినిమా విషయంలో మాకు ఆ ఎక్స్‌పీరియన్స్ బాగా ఉపయోగపడింది. రియల్ టైం సైకలాజికల్‌గా సాగే ఈసినిమాతో ప్రేక్షకులు గేమ్ వర్ల్డ్‌లోకి వెళ్లిపోతారు.. యాక్షన్ సీక్వెన్స్‌లు కూడ చాలా కొత్తగాఉంటాయి.. నేహా సోలంకి, నాకు మధ్య ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ బాగుంటుంది.. ఆమె కూడా ఇందులో కీరోల్ చేసింది.. సీనియర్ ఆర్టిస్టులు మధుబాల గారు, శుభలేఖ సుధాకర్, ఆదిత్యమీనన్ వంటివార్లు ఇందులో నటించటం సినిమా నెక్స్ట్ లెవల్‌కు వెళ్లింది.. మధుబాల గారు ఇప్పటివరకు కన్పించని కొత్త క్యారెక్టర్‌లో కన్పిసానతరు. ఇందులో క్రేజీ బ్యాక్ స్టోరీ ఉంటుంది.. ప్రేక్షకరులు ఎవరూ ఊహించలేరు అనేతంగా ఉంటుంది.. ఆదిత్యామీనన్ గారు గ్రేషేడ్‌లో కన్పిస్తారు.. శుభలేఖ సుధాకర్‌గారు మా తాత పాత్రలో ఇన్‌స్పైరింగ్ చేయనున్నారు.గత మూడు రోజులుగా వేస్తున్న ప్రీమియర్స్‌కు మంచి స్పందన వస్తోంది.. యంగ్ ఏజ్ నుంచి

# 'మార్కెట్ మహాలక్ష్మి' పోస్టర్

కేరింత..మూవీ ఫేమ్ హీరో పార్వతీశం, నూతన పరిచయం హీరోయిన్ ప్రణీకాన్వికా జంటగా నటిస్తున్నచిత్రం మార్కెట్ మహాలక్ష్మి... వివిఎస్ ముఖేష్ యువ దర్శకత్వంలో , ప్రొడ్యూసర్ అఖిలేష్ కలారు నిర్మించారు. బి2పి స్టూడియోస్ ద్వారా తెరకెక్కిన ఈచిత్రంలో హర్షవర్ధన్, మహబూబ్ బాషా, ముక్కు అవినాష్ నటించారు. ఈమూవీ కాన్సెప్ట్ పోస్టర్‌ను దర్శకుడు, రైటర్ బివిఎస్ రవి ట్విట్టర్ ద్వారా డిజిటల్ లాంచ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. గతగంలో



హీరో పార్వతీశం తన మూవీస్‌లో ప్రేక్షకులను అలరించారని తెలిపారు. ఈచిత్రం మంచి సక్సెస్ అందుకోవాని టీంకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. దర్శకుడు వివిఎస్ ముఖేష్ మాట్లాడుతూ, సినిమా ఇండస్ట్రీకి కొత్తవాళ్లు ఎవరు వచ్చినా మొదటగా వెల్కమ్ చెప్పి ప్రోత్స హించేవారిలో బివిఎస్ రవిగారు ఒకరు అని అనానసరు. మా కాన్సెప్ట్ మోషన్ పోస్టర్ రిలీజ్ చేయమని అడగ్గానే, ఒకే చెపఇ్ప మా టీమ్‌కు బ్లెస్సెస్ చెప్పించనందుకు చాలా సంతోషం అన్నారు.



# టోనర్ తగినదేనా ?

**స్కిన్ కేర్ రొటీన్‌లో ఇది ఉండాల్సిందే. అంటూ టోనర్ గురించి చాలామంది తారలు చెబుతోంటే విన్నా కదూ! లోతుగా శుభ్రం చేయడమే కాదు..చర్మ ఆరోగ్యాన్నీ సంరక్షిస్తుంది. అందుకే దీనికీ ప్రాధాన్యం అయితే.. తగినది ఎందచుకుంటేనే లాభాలు ఎక్కువ.**

- మీది పొడి చర్మమైతే.. తేమను అందించే రకాలను ఎంచుకోవాలి. వీరు పెప్టైడ్స్, రోజ్‌హిప్ సీడ్ ఆయిల్, జొజోబా ఆయిల్, డైమెథికాన్, గ్లైకాలిక్ యాసిడ్ రకరాలను ఎంచుకోవాలి.
- జిడ్డు చర్మం ఉన్నవారు తాజాదనాన్ని కలిగించే వాటికే ఓటెయాలి. అందుకని ఆల్కహాల్ ఉన్నవి ఎంచుకుంటే చర్మానికి హాని చేస్తాయి. కాబట్టి.. వీరికి సాలిసలిక్ యాసిడ్, విచ్ హాజల్, ఆల్ఫాహైడ్రాక్సీ యాసిడ్‌లు ఉన్నవి మేలు.
- సున్నితత్వమైతే.. కలబంద, చామంతి గుణాలున్నవి ఎంచుకోవాలి. ఇవి చర్మని న శాంతపరిచి అలర్జీలు, ఎరుపెక్కడం వంటివి రాకుండా కాపాడతాయి.
- అయితే.. చర్మతత్వమేదైనా నీటి ఆధారిత రకాలనే ఎంచుకోవాలి. అలాగే.. ఆల్కహాల్, పారాబెన్స్, బెంజైల్ పెరాక్సైడ్ వంటివి స్కిన్‌కి హాని చేస్తాయి. ఇవి లేకుండానూ చూసుకోవాలి.

# కేన్సర్ నుంచి కోలుకునేలా చిరుధాన్యాలు..

**ఇంట్లో ఇద్దరు క్యాన్సర్ బాధితులు. వాళ్లకి ధైర్యం చెబుతూ, బలమైన ఆహారం అందించే క్రమంలో చిరుధాన్యాల శక్తి గురించి చాలా విషయాలే తెలుసుకున్నారు బెల్లంకొండ సుప్రియ. తనుపడ్డ బాధ మరొకరు పడకూడదని ఫ్యాక్టరీ స్థాపించి.. రెస్టరెంట్లకి చిరుధాన్యాలతో చేసిన దోశ, ఇడ్లీ పిండిని పెద్ద ఎత్తున సరఫరా చేస్తూ లాభాలబాట పట్టారు. ఆ విశేషాలను తెలుసుకుందాం..**

ఇంట్లో ఒకరికి అనారోగ్యం అంటేనే తట్టుకోవడం కష్టం. అలాంటిది మా ఇంట్లో అమ్మ, మామగారు ఇద్దరికీ క్యాన్సర్. ఇక మా పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించండి. ఈ పరిస్థితుల నుంచి మాకు ఊరటనిచ్చినవి చిరుధాన్యాలే. మాది విశాఖపట్నం. అమ్మ నాగవల్లి, నాన్న నారాయణమూర్తి బిహెచ్ఇఎల్‌లో పనిచేసి రిటైర్ అయ్యారు. బిటెక్ మెకానికల్ చదివి ఇన్ఫోటెక్‌లో రెండేళ్లు పనిచేశా. మావారు అంజనీ కుమార్ ఐటి ఉద్యోగి. పెళ్లి తర్వాత జెనీవా వెళ్లిపోయాం. అంతా బాగానే ఉంది అనుకొనే సమయానికి.. మామగారికి క్యాన్సర్ అని తెలిసింది. ఇండియా వచ్చేశాం. ఆయనకి చికిత్స అందిస్తున్నప్పుడే, అమ్మకీ రొమ్ముక్యాన్సర్ అని తెలిసింది. మా ఇద్దరికీ ఏం చేయాలో పాలుపోలేదు. వాళ్లకి ఏ చెడు అలవాట్లూ లేవు. ఆరోగ్యపంపట్ల శ్రద్ధ ఉంది. మరి ఎందుకిలా? సమాధానం లేదు. డాక్టర్లు రసాయనాల్లేని ఆహారమే ఇవ్వమన్నారు. అప్పుడు మొదలైంది. స్వచ్ఛమైన ఆహారం కోసం మా వెతుకులాట. ఆ క్రమంలోనే చిరుధాన్యాలపై పనిచేస్తున్న ఖాదర్‌వలీ వీడియోలు దొరికాయి. క్యాన్సర్ బాధితులకు ఆయన సూచించే డైట్‌తో ప్రయోజనం ఉంటుందనిపించింది. దాంతో ఇంట్లో వాళ్లకి వాటినే ఓపిగ్గా వండి పెట్టేదాన్ని. కొన్నాళ్లకి ఇద్దరికీ చికిత్స గుణం కనిపించింది. వాళ్ల కోలుకోవడానికి మిల్లెట్స్ సహకరించాయని నమ్మా. ఐదేళ్లవుతోంది. వాళ్ల ఆరోగ్యంగా ఉన్నారు. నేను కాస్త తెరిపినపడ్డాక.. నాకు తెలిసినవారంతా ఏం తింటున్నారో దృష్టి పెట్టా. ఆకలంటే పిల్లలకి బేకరీ ఆహారమో, ఫాస్ట్‌ఫుడ్‌నో ఇవ్వడం బాధనిపించింది. ఆ తీరు మార్చాలనుకున్నా. అందుకే 2019లో హైదరాబాద్‌లో మిల్లెట్స్‌తో చిన్న వ్యాపారాన్ని మొదలుపెట్టాం. ఇంతలో కొవిడ్...

**కొవిడ్ చేసిన సాయం...** ముందుగా స్ట్రీట్‌ఫుడ్ తయారీదారుల్లో మార్పు తీసుకురావాలనుకున్నా. మైదాకి బదులుగా మిల్లెట్స్ ప్రత్యామ్నాయం గురించి చెప్పా. ఒక్కరూ వినలేదు. ఒప్పించడం కష్టమైంది. ఆశలు వదలుకుంటున్న సమయంలో కొవిడ్ మాకు వరమైంది. ఎందుకంటే అందరూ వ్యాధినిరోధకశక్తిపై దృష్టిపెట్టారు. నావంతుగా ఒక షాప్ పెట్టి మిల్లెట్స్‌తో గుంటపొంగనాలు, దోసె, ఇడ్లీలు వేసిచ్చేదాన్ని. నా ప్రయత్నం విజయవంతమై, చాలామంది ఇవి తినడానికి ఆసక్తి చూపించారు. ఆ ఉత్సాహంతోనే స్ట్రీట్‌ఫుడ్ దుకాణాలకీ, రెస్టరంట్లకీ దోసె, ఇడ్లీ పిండిని అందిస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన చేశా. ఎవరి భాగస్వామ్యంతో అయినా చేద్దాం అంటే ఒక్కరూ ముందుకు రాలేదు. చివరికి నేనూ, మావారు కలిసి 2021లో నిజాంపేట్‌లో బ్యాంకు రుణంతో ఫ్యాక్టరీని మొదలుపెట్టాం. పాలిష్ పట్టని అరికెలు, సామలు, కొర్రలు, రాగులతో చేసిన ఇడ్లీ, దోసెపిండిని తయారు చేసేదాన్ని. రుచీ, నాణ్యత బాగుండటంతో.. ఆర్డర్లు పెరిగాయి. ఇంట్లో పిల్లలు ఆకలి అంటే జంక్‌ఫుడ్ వైపు చూడకుండా ఫ్రిజ్‌లో మిల్లెట్ బేటర్ రెడీగా ఉండాల్నది నా కల. ప్రస్తుతం రోజుకి 500 కేజీల పిండిని రెస్టరంట్లకి అందిస్తున్నాం. ఏడాదికి రూ. కోటి వ్యాపారం చేస్తున్నాం. అనంతపురం, తమిళనాడు, మహారాష్ట్ర రైతుల నుంచి వీటిని కొనుగోలు చేస్తున్నాం. ఓ రెస్టరంట్‌నీ ప్రారంభించాం. ఇదీ లాభాల బాటలోనే ఉంది. మా వద్ద 130 మంది ఉపాధి పొందుతున్నారు. తీరిక చిక్కినప్పుడల్లా.. చిరుధాన్యాల శక్తి గురించి ప్రచారం చేస్తున్నాం. ఎగ్జిబిషన్లలో ప్రదర్శనలూ ఇస్తున్నా. బస్టాండుల్లో మా కియోస్క్‌లను ఏర్పాటు చేసుకొనే అవకాశం దొరికింది. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలకూ దోసె, ఇడ్లీ పిండిని అందించనున్నాం. నా కృషికి గుర్తింపుగా గత ఏడాది తెలంగాణ ప్రభుత్వం నుంచి ఉత్తమ వ్యాపారవేత్త అవార్డుని అందుకోవడం సంతోషంగా అనిపించింది.





# పండంటి పాపాయి కోసం..



**ఆరోగ్యకరమైన బిడ్డ పుట్టాలని ప్రతి తల్లీ కోరుకుంటుంది. అయితే ఆహార నియమాలతోపాటు ఆమె ఎదుర్కొనే పరిస్థితులు కూడా బిడ్డ మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపిస్తాయి.** ఎందుకంటే వివక్ష, పక్షపాతం, భిన్న సంస్కృతిలో జీవించటం.. వంటివన్నీ మహిళల మెదడుపై ప్రతికూల ఫలితాలు చూపిస్తాయట. అంతేకాదు కుంగుబాటు, దిగుజారిన సామాజిక, ఆర్థిక పరిస్థితులు, ఒత్తిడి, బాల్యంలో హింసను ఎదుర్కోవడం.. వంటివి వాళ్లను తీవ్రంగా కలచివేస్తుంటాయని అధ్యయనాలు చెబుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఉన్నస్త్రీలకు పుట్టిన శిశువుల మెదడులో నాడులమధ్య అనుసంధానం బలహీనంగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఇవి భవిష్యత్తులో అనేక మానసిక సమస్యలకు దారితీస్తాయట. అందుకే ఎలాంటి గడ్డు పరిస్థితిలోనైనా గర్భిణులు ధ్యానం, వ్యాయామం చేయడం వంట వాటిద్వారా మనసును ఎంత ప్రశాంతంగా ఉంచుకోగలిగితే పాపాయి అంత ఆరోగ్యంగా ఉంటుంది.

# మెరిపించే అంజీరా !

**ఆరోగ్యకరమైన చర్మం, ఒత్తైన జుట్టునీ ఇష్టపడని అమ్మాయిలుండరు. అందుకోసం వాడే రసాయనిక ఉత్పత్తులూ ఎన్నో. వాటితో కొన్నిసార్లు దుష్ఫలితాలూ తప్పవు. అలాకాకుండా ఎన్నో పోషకాలున్న ఎండుఫలం అంజీరాని తిని చూడండి. మార్పు మీకే తెలుస్తుంది.**



**చర్మం కోసం ...** నానబెట్టిన అంజీరాని క్రమం తప్పకుండా తీసుకంటే. ఇందులో పుష్కలంగా ఉండే విటమిన్లూ యాంటీ ఆక్సిడెంట్లూ ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించి ఆరోగ్యకరమైన, మెరిసే చర్మాన్ని అందిస్తాయి. ఇవి చర్మానికి తేమను అందించి ముఖంపై మచ్చలు, ముడతలను తగ్గిస్తాయి. ఇందులో ఉండే ఫ్లేవనాయిడ్లు, పాలీఫెనాల్స్ చర్మాని ఎండనుంచి కాపాడటమేగాక, పాడయిన చర్మ కణాలను బాగుచేస్తాయి. పొడిచర్మం ఉన్నవారు తీసుకుంటే సహజ మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ ఎ,ఇ, జింక్‌లు వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకుంటాయి. రోజూ రెండు మూడు అంజీరా తింటే పిగ్మెంటేషన్ తగ్గి, స్కిన్‌టోన్ మెరుగుపడుతుంది. సున్నితమైన చర్మం ఉన్న వాళ్లకి ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాల వల్ల ఆయా సమస్యలు తగ్గుతాయి.

**శిరోజాల కోసం..** అంజీర్లో పుష్కలంగా ఉండే ఐరన్ రక్త ప్రసరణను మెరుగుపరచటం ద్వారా జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. ఇందులో ఉండే కాల్షియం మెగ్నీషియంలు గోళ్ల పెళుసు బారి, మిరగకుండా చూస్తాయి.

# గుండె ఆరోగ్యానికి ఈ జాగ్రత్తలు..

**ప్రత్యేకించి మహిళలు గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే నెలసరి సమస్యల్ని** తగ్గించుకోవడం, పిసిఓఎస్‌ను అదుపు చేసుకోవడంతో పాటు మరికొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవాలంటున్నారు నిపుణులు.



వ్యాయామం ఎలాంటి సమస్యకైనా విరుగుడుగా పనిచేస్తుంది. ఎక్సర్‌సైజ్ చేయడం వల్ల గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. తద్వారా గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం తగ్గయి అని కొన్ని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. అందుకే క్రమం తప్పకుండా వర్కవుట్‌ను రొటీన్‌లోన భాగం చేసుకోవడం మంచిది. రోజూ కనీసం పది వేల అడుగులు వేయడం, మెట్లెక్కడం, భోజనం తర్వాత కాసేపు నడవడం.. ఇలా శరీరానికి కాస్త శ్రమ కలిగించినా చక్కటి ఫలితం ఉంటుంది.

- గుండె ఆరోగ్యంగా ఉండాలంటే బరువును అదుపులో ఉంచుకోవడం కూడా కీలకమే. ఈ క్రమంలో ఎత్తును బట్టి ఎంత బరువు (బిఎఐ) ఉండాలో నిర్ధారించుకోవాలి. మీ బిఎంఐ ఎంతో తెలుసుకొని.. మీరు బరువు పెరగాలా, తగ్గాలా, దానికోసం ఎలాంటి ఆహార నియమాలు పాటించాలి. ఎలాంటి వ్యాయామాలు చేయాలి? వంటి విషయాలనీనన నిపుణులను అడిగి తెలుసుకుంటే మంచిది. ఇలా బిఎంఐని లఅదుపులో ఉంచుకోవడం వల్ల గుండె సమస్యలు వచ్చే అవకాశం 32 శాతం తగ్గుతుందట.
- రక్తంలో చక్కెర స్థాయిలు బిపి ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవడం వల్ల ఏమైనా హెచ్చుతగ్గులుంటే డాక్టర్ సలహా మేరకు వాటిని అదుపు చేసుకోవచ్చు.
- చిరుతిండ్లు నూనె సంబంధిత పదార్థాలంటే ఎవరికైనా ఇష్టమే! కానీ వాటిని



అమితంగా తీసుకుంటే మాత్రం బరువు పెరిగిపోయి తద్వారా గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. కాబట్టి ఇలాంటి ఆహార పదార్థాలను మితంగా తీసుకోవడం లేదా వీటిని పూర్తిగా పక్కన పెట్టేయడం మంచిదంటున్నారు నిపుణులు.
- శరీరానికి తగిన పని చెప్పకుండా గంటల తరబడి ఒకేచోట కూర్చుండిపోయే వారిలో గుండె జబ్బులు, మధుమేహం వచ్చే అవకాశాలు ఎక్కువని చెబుతున్నాయి అధ్యయనాలు, కాబట్టి శరీరానికి తగినంత వ్యాయామం అందేలా జాగ్రత్తపడాలి.
- మానసిక సమస్యలు కూడా గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. కాబట్టి మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ధ్యానం, యోగా, శ్వాస సంబంధిత వ్యాయామాలు సహకరిస్తాయి.ఇలా మనం తీసుకునే జాగ్రత్తలన్నీ గుండె ఆరోగ్యాని మెరుగుపరచమేకాదు .. ప్రత్యుతనపత్తి వ్యవస్థలో లోపాలు, నెలసరి సమస్యలు, ఇతర అనారోగ్యాల నుంచి కూడా విముక్తి కలిగిస్తాయి. కాబట్టి వీటిని గుర్తుపెట్టుకొని గుండె ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవచ్చు.

# బేకింగ్ సోడాతో..



**వంటల్లో వాడే బేకింగ్ సోడా.. అందాన్ని కాపాడటంలోనూ, ఇంటిని శుభ్రంగా ఉంచడంలోనూ, మొక్కలు ఆరోగ్యంగా పెరిగేందుకూ, తోట పనిముట్ల శుభ్రతకూ చక్కగా ఉపయోగపడుతుంది.**

- తోటను శుభ్రపరచడానికి వాడే పరికరాలకు పట్టిన దుమ్మూధూళినీ, తుప్పునీ తొలగించడానికి బేకింగ్‌సోడా ఉపయోగపడుతుంది. దీన్ని పేస్టు చేసి రుద్ది కడిగితే సరి.
- . ఇంటితోటను పెంచేవారిలో కొందరికి జలగలు విసుగు తెప్పిస్తాయి. ఇవి మొక్కలను నాశనం చేస్తాయి. ఇలా జరగకుండా ఉండాలంటే అవి తిరిగే చోట కాస్త వంటసోడాను చల్లితే సమస్య తీరుతుంది.
- చిటికెడు తినే సోడాతో దంతాలను రుద్దితే.. గారపోయి మిలమిలలాడతాయి.
- . ఫ్లాస్క్ వాసన వస్తుంటే.. అందులో చెంచా వంటసోడా వేసి రోజంతా వదిలేయండి చాలు.
- దుస్తులు ఉతికే నీళ్లల్లో కప్పు బేకింగ్ సోడా కలిపితే సాఫ్ట్‌నర్‌గా ఉపయోగపడుతుంది. కొత్తదనం కోల్పోకుండా ఉంటాయి.

# గుర్తింపు రావాలంటే..

**ఆరునెలల్లో మనమేంటో తెలిసిపోతుంది. వ్యక్తిగత లేదా వృత్తి జీవితాల్లో నలుగురిలో ప్రత్యేకంగా ఉండాలని కోరుకోని అమ్మాయి ఉంటుందా! ఈ గుర్తింపు రావాలంటే ఈ సూత్రాలు పాటించాల్సిందే..**

**ఆహార్యంతో:..** పుట్టుకతో వచ్చిన ఛాయ, రూపం.. వంటి వాటిని మనలా, నిజాయి తీగా మార్చలేం. కానీ ఉన్నదాంట్లోనే ఉత్తమంగా కనిపించే అవకాశం మన చేతుల్లోనే ఉంది. అలాగని ఖరీదైన బ్రాండెడ్ దుస్తులు, వస్తువులు వేసుకోవాలనే కాదు. మనం ఏది ధరించినా అందులో మన వ్యక్తిత్వం ప్రస్ఫుటించాలి. హుందాతనాన్ని మరింత పెంచేలా ఉండాలి. ఎవరు ఎంత చెప్పినా సరే.. ఒక మనిషిని చూడగానే ఎదుటివారు మొదట గమనించేది మన ఆహార్యాన్నే.. కాబట్టి దానిమీద శ్రద్ధపెట్టడం చాలా ముఖ్యం.



**నువ్వు నీలా ఉంటేనే..** కొందరు నలుగురు మెప్పు పొందాలని.. లేని అలవాట్లు, పద్ధతులను అనుసరిస్తుంటారను. ఈ ధోరణి సరికాదు. ఎందుకంటే మనం ఎంత దాచిపెట్టినా మన వ్యక్తిత్వం ఎదుటి వారికి 6 నెలల్లోపే తెలిసి పోతుందట. దాన్ని ఎక్కు రోజులు ఎవరి దగ్గరా దాచలేమనేది అందరికీ తెలిసిన సత్యమే. ముందు మనం ఉండాలి. మన నమ్మకాలను, విలువలను, వ్యక్తిత్వాన్ని కోల్పోకుండా ఉండాలి. అప్పుడే మనకు స్నేహితులు, బంధువులు ఎవరి వద్దయినా గౌరవం ఉంటుంది.

**వినటం నేర్చుకుంటే..** ఒక్కోసారి మన ఎదుటివారు చెప్పే విషయాలను శ్రద్ధపెట్టి వినం. అలాంటప్పుడు మనం తిరిగి సమాధానం చెప్పాల్సివస్తే ఏం చెప్పాం? అందుకే ఇతరులు చెప్పే విషయాల్ని శ్రద్ధగా విని, ఆలోచించి స్పందిస్తే వారిని మనం గౌరవించినట్లే. అప్పుడు వాళ్లూ మనల్ని తిరిగి గౌరవిస్తారు. అదే విధంగా మనం రకరకాల వ్యక్తులతో కలిసి పనిచేస్తుంటాం. ఒక్కొక్కరి ఆలోచన, అభిప్రాయాలు భిన న్నంగా ఉంటాయి. తొందరపడి వాళ్లపైన మీరు ఇది అనే ముద్ర వేయకుండా చెప్పింది వినాలి. అది మన అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పెంచటమే కాకుండా, వారితో మన అనుబంధాన్నీ బలపరుస్తుంది. దాంతో పాటు గౌరవాన్నీ ఇస్తుంది.

**చెలి చిట్కా**

బియ్యం పురుగుల పట్టి పాడవుతుంటే ఒక కిలోబియ్యానికి రెండు స్పూన్‌ల బోరిక్‌పౌడర్‌ను కలిపివుంచితే పురుగులు చేరవు. అయితే తిరిగి వాటిని వంటకు వాడేముందు ఎక్కువ సార్లు కడిగి బోరిక్‌పౌడర్ వదిలిన తర్వాతే వంటకు ఉపయోగింపవలెను.

# పరమ గురువు

మన సనాతన మతాన్ని వేదమతం అంటారు. ద్వైతులైనా, అద్వైతులైనా, విశిష్ట అద్వైతులైనా, వైష్ణవులైనా, శైవులైనా, మరెవరైనా వేదాలపై ఆధారపడినవారే. అందుకే వేదరక్షణ అత్యంత ప్రాముఖ్యమైనది. అందువల్ల పరమగురువు చంద్ర శేఖరేంద్ర సరస్వతీస్వామివారు ఒకసారి ఇలా చెప్పారు. బ్రాహ్మణుడు వేదరక్షణకై దివిటీని ధరించాలి. ఈ దీపపు వెలుగులను నలుమూలలా ప్రసరింపచేయాలి. మీ నుండి ధనాన్ని తీసుకోవటం వల్ల నేను హితోపదేశం చేయడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. కనకాభిషేకాలు, పీఠారోహణ ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నారు. ఇక వేదమే లేకపోతే మఠం ఎక్కడ? మఠాధిపతి ఎందుకు? వీటిని చేయడానికి బదులు వేదరక్షణకై ఎలాంటి పనులు చేయాలో ఆలోచించండి. అటి కార్యక్రమాలే నాకు నిజమైన కనకాభిషేకం. నగరాలలో భజన కార్యక్రమాలు, జీర్ణాయాలు ఉద్ధరణలు, పురాణ ప్రవచనాలు బాగా సాగుతున్నాయి. అన్నిటికీ మూలమైన వేదమనే వేరును రక్షించకపోతేఎలా? వేదంలోఉన్న వేదాంతానికే చూసి ఆశ్చర్యపడుతున్నారు. పరిశోధనలు చేస్తున్నారు. ఈ సంస్కృతి, ప్రపంచ సంస్కృతికి గల పోలికలను చూసి ఇది అన్ని సంస్కృతులకు మూలమని తెలియపరుస్తున్నారు. అట్టి దీనిని నిర్లక్ష్యం చేస్తే ఎలా? దీనివల్ల స్వామి వారికి వేద రక్షణ పట్ల ఉన్న శ్రద్ధ అర్థమవుతుంది కదా. జన్మనిచ్చిన మాతను, భూమితను, గోమాతను, వేదమాతను అన్నిటినీ నిర్లక్ష్యం చేస్తున్నాం. చివరకు ఏమవుతుందో! దైవమే రక్షించుగాక !



**- రాచమడుగు శ్రీనివాసులు.**

ఆధ్యాత్మికం

# మొక్కలకు టీ, కాఫీ !

**తోట లేదా బాల్కనీలో అప్పటివరకు ఆరోగ్యంగా ఉన్న మొక్క ఒక్కసారిగా ఎదుగుదల ఆగిపోతుంది. ఆకులన్నీ పసుపుగా మారతాయి. పూల పరిమాణం తగ్గుతుంది. ఏమైందో అర్థం కాదు.. నిజానికి ఈ లక్షణాలన్నీ పోషకాలు అందకపోవ డానికి సూచికలు. సహజంగా వాటినెలా అందించొచ్చంటే..**



కాఫీ గింజల్లో నైట్రోజన్, పొటాషియం ఉంటాయి. మొక్క ఎదుగుదల తగ్గుతున్నట్లు గుర్తిస్తే కాస్తంత కాఫీ పొడిని నీటిలో కలిపి మొక్క చుట్టూ చల్లాలి. పొడిని మొదళ్లలో చల్లి కాస్తంత మట్టి కప్పినా సరిపోతుంది. కాఫీ పొడి కీటకాలు దరిచేరకుండానూ కాపాడుతుంది.

**తొక్కలతో..** కూరగాయలు, పండ్ల తొక్కల్లో పొటాషియం, ఇతర మినరల్స్ మెండుగా ఉంటాయి. వీటిని కొద్దిరోజులు మట్టిలో ఉంచి తరచూ కలుపుతుండాలి. ఎరువుగా మారాక కొద్దికొద్దిగా మొక్కకు అందిస్తే సరి. ఆరోగ్యంగా పెరగడమే కాదు.. పూల పరిమాణంలోనూ మంచి మార్పు కనిపిస్తుంది. అలానే, పాడైపోయాయని సోయా చంక్స్‌ని పడేస్తుంటాం కదా! ఈ సారి వాటిని పొడి చేసి మొక్కకు అందించండి. ఆరోగ్యంగా ఎదుగుతుంది.

**టీ పొడితో..** టీ వడకట్టగా వచ్చిన టీ పొడిని పడేయకుండా నీటితో కడిగి ఆరబెట్టాలి. పూర్తిగా ఆరిన తర్వాత పొడి సీసాలో భద్రపరచు కోవాలి. రెండు వారాలకొకసారి చెంచా చొప్పున పొడిని మొక్కకు అందిస్తే చాలు. ఇందులో పుష్కలంగా ఉండే నైట్రోజన్ మొక్కకు అందుతుంది. అలాగే చేపలు, చికెన్‌ను శుభ్రం చేసిన నీటిని చెట్లకు పోసినా మంచిదే మొక్కలు తిరిగి ఏపుగా ఎదుగుతాయి.



# నేటినుంచి విశాఖలో రెండోటెస్ట్



**న్యూఢిల్లీ:** ఐదు టెస్టుల సిరీస్‌లోభాగంగా విశాఖ వేదికగా శుక్రవారంనుంచి భారత్ ఇంగ్లండ్ రెండోటెస్టు మొదలవుతోంది. సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేస్తుందనుకున్న టీమిండియాకు తొలిటెస్టులో బిగ్‌షాక్ తగిలింది. సీనియర్ ఆటగాళ్లు కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా గాయాలతో రెండోటెస్టుకు దూరం అయ్యారు. ఈక్రమంలో యువ బ్యాటర్లతో రోహిత్‌శర్మ జట్టు ఆటతీరుపై ఆసక్తిపెరిగింది. సీనియర్ మాజీక్రికెటర్ హర్భజన్‌సింగ్ రెండోటెస్టులో భారత తుదిజట్టును అంచనావేసాడు. రజత్ పటీదార్‌ను కాకుండా సర్ఫరాజ్‌ఖాన్ జట్టులోకి వస్తాడని అన్నారు. జడేజాస్థానంలో వాషింగ్టన్‌సుందర్ తుదిజట్టులో చోటు సాధిస్తాడన్నాడు. కోహ్లీస్థానంలో రజత్, రాహుల్‌ప్లేస్‌లో సర్ఫరాజ్, జడేజా స్థానంలో సుందర్, సౌరభ్‌కుమార్‌లు జట్టులోకి వచ్చారు. హర్భజన్ అంచనాజట్టులో రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్, సర్ఫరాజ్‌ఖాన్, వాషింగ్టన్‌సుందర్, కెఎస్‌భరత్, అక్షర్‌పటేల్, రవిచంద్రన్ అశ్విన్, జస్‌ప్రీత్‌బుమ్రా, కుల్దీప్ యాదవ్,మ హ్మద్‌సిరాజ్‌లుగా అంచనావేసాడు. అయితే భారత్ సెలక్షన్‌కమిటీ జట్టు ప్రకారంచూస్తే రోహిత్‌శర్మ జైస్వాల్, రజత్‌ఫటీదార్, శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్, సర్ఫరాజ్‌ఖాన్, కెఎస్‌భరత్, ధృవ్‌జురెల్, వాషింగ్టన్‌సుందర్, సౌరభ్‌కుమార్, కుల్దీప యాదవ్, అక్షర్‌పటేల్, రవిచంద్రన్ అశ్విన్, మహ్మద్‌సిరాజ్, జస్‌ప్రీత్‌బుమ్రా, ముకేష్‌కుమార్, ఆవేశ్‌ఖాన్‌లుంటారు.



## అండర్19 ప్రపంచకప్‌లో యువభారత్ రికార్డ్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా గడ్డపై జరుగుతున్న అండర్ 19 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత జట్టు దూసుకుపోతోంది. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోమూడు విక్టరీలు సాధించింది. 200 పరుగుల తేడాతోనే మూడు మ్యాచ్‌ల్లోనూ నెగ్గింది. దాంతో టోర్నీ చరిత్రలో ఈఫీట్‌సాధించిన తొలిజట్టుగా యువభారత్ రికార్డుసాధించింది. సూపర్‌సిక్స్‌లోభాగంగా న్యూజిలాండ్‌పై ముషీర్‌ఖాన్ వరుసగా రెండో సెంచరీతో చెలరేగాడు. అనంతరం బౌలర్లు సైమీకకుమార్ పాండే 19 పరుగులిచ్చి నాలుగు వికెట్లు, రాజ్ లింబ్లానీ 17 పరుగులిచ్చి రెండు వికెట్లుతో విజృంభిం చడంతో కివీస్‌ను 214 పరుగుల తేడాతో మట్టికరిపించింది. అండర్19 ప్రపంచకప్‌లో ఉదయ్ సహారన్ నాయకత్వంలోని భారత జట్టు ఆల్‌రౌండ్‌షోతో రఫ్ఫాడిస్తోంది. తొలుత బ్యాటుతో బాదేసి తర్వాత బంతితో ప్రత్యర్థిజట్లపనిపడుతోంది. ఐర్లాండ్‌పై 201 పరుగుల తేడాతో గెలిచింది. పసికూన అమెరికాను ఒక ఆట ఆడేసింది. 201పరుగుల తేడాతో గెలిచింది. ఫేవరేట్ కివీస్‌పై విజయంతో టీమిండియా గ్రూప్ ఏలో టాప్‌లో ఉంది. ఇక శుక్రవారం జరిగే పోరులో ఉదయ్ సహారన్‌సేన నేపాల్‌ను ఢీకొంటోంది. ఆమ్యాచ్‌లో గెలిస్తే ఎనిమిది పాయింట్లతో సెమీస్‌కు మరింత చేరువైంది. ఇక నాలుగు మ్యాచ్‌లో మూడు సెంచరీలు, ఒక అర్థసెంచరీ బాదిన ముషీర్‌ఖాన్ 325 పరుగులతో టోర్నీ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కెప్టెన్ ఉదయ్ సహరన్ 208 పరుగులతో ఐదోస్థానంలో ఉన్నాడు. ఇక బౌలర్ల జాబితాలో స్పిన్నర్ సౌమీ పాండే 12 వికెట్లతో అగ్రస్థానంలో నిలిచాడు.

## ప్రొలీగ్ హాకీ టోర్నీకోసం భారత్ హాకీటీమ్ రెడీ




**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మకమైన ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ హాకీ ప్రొలీగ్‌కోసం హాకీ ఇండియా శక్తివంతమైన టీమ్ తయారుచేసింది. భువనే శ్వర్, రూర్కెలాలో జరిగే ఈ టోర్నీకోసం 24 మందితోకూడిన పురుషుల బృందాన్ని ఎంపిక చేసింది. ఇద్దరు గోల్‌కీపర్లు, ఏడుగురు డిఫెం డర్లు, ఎనిమిది మంది మిడ్‌ఫీల్డర్లు, ఏడుగురు ఫార్వర్డ్స్‌తో కూడినస్క్వాడ్‌ను గురువారం ప్రకటించింది. హర్మన్‌ప్రీత్‌సింగ్ కెప్టెన్‌గా, హార్థిక్‌సింగ్ వైస్ కెప్టెన్‌గా ఉన్న ఈ బృందంలో హరిజీత్‌సింగ్ హుందాల్, విష్ణుకాంత్‌సింగ్‌లు చోటు దక్కించుకున్నారు. లీగ్‌లో టీమిండియా బలమైన స్పెయిన్, నెదర్లాండ్స్, ఆస్ట్రేలియా, ఐర్లాండ్‌తో తలపడనుంది. పారిస్ ఒలింపిక్స్ నేపథ్యంలో నెదర్లాండ్స్‌కు చెందిన హెర్మన్ క్రూయిస్ ఈమేధ్యే హైపెర్ఫార్మెన్స్‌కోచ్‌గా నియమించారు. పూర్తి జట్టుపరంగాచూస్తే గోల్ కీపర్లుగా శ్రీజేష్‌పరట్టు రవీంద్రన్, కృష్ణన్ బహుదూర్‌పాఠక్‌లుంటారు. డిఫెండర్లుగా జర్మన్‌ప్రీత్‌సింగ్, సుమత్ జుగ్‌రాజ్‌సింగ్, అమిత్ రోహిదాస్, హర్మన్‌ప్రీత్‌సింగ్, వరుణ్‌కుమార్, సంజయ్, విష్ణుకాంత్‌సింగ్‌లుంటారు. మిడ్ ఫీల్డర్లుగా హార్థిక్‌సింగ్, వివేక్‌సాగర్‌ప్రసాద్, మన్‌ప్రీత్‌సింగ్, నీలకంఠ శర్మ, షంషేర్‌సింగ్; రాజ్‌కుమార్‌పాల్, రవిచంద్రసింగ్‌లుంటారు. ఫార్వార్డ్స్‌గాఈ లలిత్‌కుమార్ ఉపాధ్యాయ్, మందీప్‌సింగ్, గుర్జంత్‌సింగ్, సుఖ్‌జీత్‌సింగ్, అభిషేక్, ఆకాశ్‌దీప్‌సింగ్, అరైజీత్‌సింగ్‌లు ఎంపికయ్యారు. తొలి ఎడిషన్‌లో భువనేశ్వర్‌లో ఫిబ్రవరి 10నుంచి 16వ తేదీవరకూ మ్యాచ్‌లు జరుగుతాయి. తొలిమ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్‌సేన స్పెయిన్‌తో ఉంటుంది. తర్వాత ఫిబ్రవరి 19 నుంచి రూర్కెలలో టోర్నీ ఉంటుంది. ఫిబ్రవరి 25న ఫైనల్ మ్యాచ్‌జరుగుతుంది.




## టెస్ట్‌సిరీస్‌లో టీమిండియాకు గాయాల బెడద

### మూడోటెస్టుకు అయినా జడేజా రాక కష్టమే!

**న్యూఢిల్లీ:** స్వదేశంలో ఇంగ్లండ్‌తోజరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో టీమిండియాకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. గాయాలకారణంగా కీలక ఆటగాళ్లు ఒక్కొక్కరుగా ఈ సిరీస్‌కు దూరం అవుతున్నారు. తొలి టెస్ట్ సందర్భంగా గాయపడిన స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా మూడో టెస్టుకు కూడా దూరం అవుతున్నట్లు తెలుస్తోంది. జడు గాయం తీవ్రమైనదని పూర్తిగా కోలుకునేందుకు కనీసం నాలుగునుంచి ఎనిమిది వారాల సమయం పడుతుందని తెలిపింది. జడ్డూ ఒకవేళ రాంచీలో జరిగే నాలుగోటెస్టునాటికి కోలుకుంటే అది అద్భుతమేనని చెపుతున్నారు. మరోవైపు మూడోటెస్ట్‌నుంచ ఇ అందుబాటులో ఉంటాడనుకున్న స్టార్ ఆటగాడు విరాట్‌కోహ్లీనుంచి కూడా ఇప్పటివరకూ ఎలాంటి సమాచారం లేదనితెలుస్తోంది. కోహ్లీప్రస్తుతం విదేశాల్లో ఉన్నట్లు వినవస్తోంది. విరాట్‌నుంచి సమాచారం లేకనే మూడుటెస్టులకోసం టీమిండియా జట్టు ప్రకటన వాయిదాపడింది. స్టార్‌పేసర్ మహ్మద్ షమీ రికవరీపైనా అప్‌డేట్‌లేదు. పరిస్థితినిచూస్తే షమీ మొత్తం సిరీస్‌కే అందుబాటులో వచ్చేలా లేడు. చికిత్సకోసం షమీ లండన్‌లో ఉన్నాడు. తొలిటెస్టులో గాయపడిన ఆటగాడు కెఎల్‌రాహుల్ మాత్రం మూడో టెస్టునుంచి అందుబాటులోకి వస్తున్నట్లు ఎన్సీఏ వర్గాలుచెపుతున్నాయి. రెండో టెస్టుకు వేదిక అయిన వైజాగ్ స్పిన్నర్లకు అనుకూలిస్తుందని అంచనావేస్తున్న భారత్ ఈ మ్యాచ్‌లో భారీ ప్రయోగాలకు శ్రీకారంచుడుతోంది. ఈమ్యాచ్‌లో టీమిండియా నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగనుంది. ఇదే జరిగితే టీమిండియా బుమ్రా ఒక్కడితో బరిలోకి దిగి సిరాజ్‌ను బెంచ్‌కు పరిమితంచేస్తుంది.

## బడ్జెట్‌ప్రసంగంలో ప్రజ్ఞానంద్ ప్రస్తావన



**న్యూఢిల్లీ:** యువతక్రీడల్లో కొత్త అధ్యాయాలు సృష్టిస్తున్నందుకు దేశం గర్విస్తోందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. 2023లో ప్రస్తుతప్రపంచ చెస్ ఛాంపియన్ కార్ల్‌సన్‌కు భారత్‌నంబర్‌వన్ ఆటగాడు ప్రజ్ఞానంద గట్టిపోటీ నిచ్చాడని కొనియాడారు. మధ్యంతర బడ్జెట్ నప్రవేశపెడుతూ ఆర్థిక మంత్రి క్రీడారంగంపై పలు విషాలు మాట్లాడారు. మనయువత క్రీడల్లో కొత్త రికార్డులు నెలకొల్పుతున్నందుకు దేశం గర్విస్తోందని 2023లో ఆసియా ఆసియా పారాగేమ్స్‌లో మన ఆటగాళ్లు అత్యధిక పతకాలు సాధించారని అన్నారు. ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నదని ప్రపంచ చెస్‌ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌లో ప్రజ్ఞానంద మాగ్నస్ కార్ల్‌సన్‌కు గట్టిపోటీ ఇచ్చారు. 20109లో దేశంలో చెస్ గ్రాండ్‌మాస్టర్లు 20 మంది ఉండగా 2023లో ఆ సంఖ్య 80కి చేరిందని కేంద్ర మంత్రి అన్నారు. 2024లో టాటా స్టీల్‌చెస్ టోర్నీలో చైనా ఆటగాడు లిరెన్‌ను ఓడించిన ప్రజ్ఞానంద విశ్వనాథన్ ఆనంద్‌ను అధిగమించి భారత నెంబర్‌వన్ ర్యాంకు ఆటగాడిగా నిలిచాడు. 12 ఏళ్లకే గ్రాండ్‌మాస్టర్ అయిన ఆతడు ప్రపంచంలో రెండో అతిపిన్న వయస్కుడైన గ్రాండ్ మాస్టర్‌గా రికార్డుసాధించాడు. భారతక్రీడాకారులు 2023 ఆసియాగేమ్స్‌లో 107 పతకాలు ఆసియా పారాగేమ్స్‌లో 111 పతకాలను సాధించి సత్తాచాటాడు.

# పన్ను శ్లాబులు యథాతథం..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ఎన్నికల ముందు తాత్కాలిక బడ్జెట్‌లో పన్ను విధానాల్లో మార్పుల జోలికి ఆర్థిక మంత్రి వెళ్లలేదు. ఆదా యపు పన్ను కొత్త విధానంలో వారికి రూ.7 లక్షల వరకు ఎటువంటి పన్ను ఉండదని పునరుద్ఘాటించారు. ఇది 2013-14లో రూ.2.2 లక్షలుగా ఉందని గుర్తుచేశారు. కార్పొరేట్ పన్నును దేశీయ కంపెనీలకు 30శాతం నుంచి 22 శాతానికి, కొన్ని రకాల తయారీ రంగ సంస్థలకు 15శాతానికి తగ్గించినట్లు వెల్లడించారు. ప్రజల సగటు వాస్తవిక ఆదాయం 50శాతం పెరిగినట్లు చెప్పారు. ప్రత్యక్ష పన్నులకు సంబంధించి వివాదాస్పద డిమాండ్ నోటీసులు అందు కొన్న వారికి ఊరటనిచ్చారు. 2009-10 మధ్య రూ.25వేల వరకు విలువైన డిమాండ్ నోటీసులను ఉపసంహరిచుకొన్నారు. 2010-11 నుంచి 2014-15 ఆర్థిక సంవత్సరాల మధ్య రూ.10వేల వరకు చెల్లించాలని జారీ అయిన నోటీసులను రద్దుచేశారు. దీంతో



దాదాపు కోటి మంది లబ్ధి పొందనున్నట్లు ఆమె తెలిపారు. వ్యాపారాలను సరళతరం చేయడానికి ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ఆదాయపు పన్ను రిఫండ్ సమయాన్ని తమ ప్రభుత్వం గణనీయంగా తగ్గించిందని ఆర్థిక మంత్రి వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి పన్ను వసూళ్లు రూ.26.02 లక్షల కోట్లుగా అంచనా వేసినట్లు నిర్మలమ్మ తెలిపారు. జిఎస్‌టి పన్ను బేస్ రెండింతలు పెరిగిందని, ఈ యేడాది జిఎస్‌టి నెలవారీ సగటు వసూళ్లు దాదాపు రెట్టింపు పెరిగి రూ.1.66 లక్షల కోట్లకు చేరుకుందని సీతారామన్ తెలిపారు. దిగుమతి సుంకాలతో సహా ప్రత్యక్ష, పరోక్ష పన్నులలో పన్ను రేట్లలో ఎటువంటి మార్పులు ఉండబోవని పేర్కొన్నారు. చివరిగా సామాన్య పన్ను చెల్లింపుదారులు ఎన్నాళ్ల నుంచో ఎదురుచూస్తున్న పన్ను మినహాయింపు పెంపు అంశాన్ని నిర్మలమ్మ తోసిపుచ్చారు. ఆదాయపు పన్ను శ్లాబులు యథాతథంగా కొనసాగుతాయని తేల్చి చెప్పారు. అయితే పన్ను చెల్లింపు విధానాన్ని రానున్న కాలంలో మరింత సులభతరం చేస్తామని వెల్లడించారు.

## మార్కెట్లపై ప్రభావం లేని బడ్జెట్

### సెన్సెక్స్, నిఫ్టీలకు తప్పని నష్టాలు

**ముంబయి, ఫిబ్రవరి 1:** ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ప్రభావం స్టాక్ మార్కెట్లపై ఎంతమాత్రం చూపించలేదు. బెంచ్‌మార్క్ ఈక్విటీ సూచీలు స్వల్పనష్టాలనే చవిచూసాయి. పార్లమెంటులో ఆర్థిక మంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత బ్యాంకింగ్, ఆర్థిక, బీమారంగాల షేర్లు పెరుగుతాయని భావించారు. కానీ అంతంతమాత్రంగానే నడిచాయి. నిఫ్టీ 21,700 స్థాయికి దిగువననే నమోదుకాగా ఒకదశలో 21,832.95 పాయింట్లవద్ద నడిచింది. ఫిబ్రవరి ఫ్యూచర్స్ ఆప్షన్స్ సిరీస్ పరిమితులు ముగుస్తుండటంతో సెన్సెక్స్ 106.81 పాయింట్లు నష్టపోయి 71,645.30 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 50 సూచీ 28.25 పాయింట్లు నష్టానికి 21,697.45 పాయింట్ల మధ్య ముగిసింది. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ సూచి 0.40శాతం, స్మాల్‌క్యాప్ సూచి 0.22 శాతం నష్టపోయింది. మొత్తంగా చూస్తే మార్కెట్లు నష్టాల్లోనే ముగిసాయి. నిఫ్టీ పిఎస్‌యు బ్యాంక్ సూచి 3.11 శాతం పెరిగింది. నిఫ్టీ ఆటో సూచి 0.53శాతం, నిఫ్టీ బ్యాంకు సూచి 0.42శాతం నిఫ్టీ 50 సూచీల్లో పెరుగుదల నమోదుచేసాయి. అలాగే మీడియా సూచి 1.09శాతం, మెటల్ సూచి 1.03శాతం,



నిఫ్టీ రియాల్టీసూచి 0.94శాతం నష్టపోయాయి. బడ్జెట్‌లో ఆర్థిక లోటు 5.1శాతంగా ఉంటుందని అంచనా వేసారు. అంతేకాకుండా మార్కెట్ల నుంచి 14.13లక్షల కోట్లు సమీకరించాలని, నికరంగా 11.75 లక్షల కోట్లు సమీకరించాలని బడ్జెట్‌లో పొందుపరిచారు. అలాగే క్యాపెక్స్‌పై 11 లక్షల కోట్ల వరకూ ఖర్చు చేయాలని నిర్ణయించడం వల్ల నిరుద్యోగ సమస్యకు విరుగుడు కనిపిస్తుందని, ఉపాధి కల్పన పెరిగి మౌలికవనరుల రంగం వృద్ధిలోకి వస్తుందని చెపుతున్నారు. మొత్తంగాచూస్తే కేవలం తాత్కాలిక బడ్జెట్ కావడం వల్లనో ఏమో కానీ నిర్మలమ్మ బడ్జెట్ ఇన్వెస్టర్లు, కార్పొరేట్లకు అంతగా రుచించలేదని తెలుస్తోంది.

## ప్రపంచమార్కెట్లతో పోటీకోసం ఎంఎస్‌ఎంఇకి శిక్షణ

**ముంబై, ఫిబ్రవరి 1:** ప్రపంచవ్యాప్తంగా పోటీపడేలా ఎంఎస్‌ఎంఇలకు శిక్షణ అందించాలని కేంద్రం నిర్ణయించింది. ఇది చిన్నపరిశ్రమల ఆదాయ వృద్ధిని సులభతరం చేయడం ముఖ్యమని సీతారామన్ అన్నారు. పెట్టుబడి అవసరాలను తీర్చడానికి, ప్రభుత్వం ఆర్థిక రంగాన్ని సిద్ధం చేస్తుందని నిర్మలమ్మ పేర్కొన్నారు. ఇదే క్రమంలో అంగన్‌వాడీలు, ఆశావర్కర్లకు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని వర్తింపచేస్తున్నట్లు నిర్మలమ్మ పేర్కొన్నారు. అలాగే 9-18 యేళ్ల బాలికలు సర్వైకల్ కేన్సర్ బారినపడకుండా ఉచితంగా టీకా సౌకర్యాన్ని అందిస్తామని పేర్కొన్నారు. అలాగే రూఫ్ టాప్ సోలార్ పాలసీ కింద కోటీ ఇళ్లకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. రానున్న 5 యేళ్లలో పిఎం ఆవాస్ యోజన కింద 2 కోట్ల నూతన ఇళ్లను నిర్మించనున్నట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.




స్టార్టప్ ఇండియా కార్యక్రమం ద్వారా యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థల్లో ఒడుదుడుకులు ఉన్నప్పటికీ, భారత్ స్థిరత్వాన్ని కొనసాగిస్తోందని నిర్మలమ్మ పేర్కొన్నారు. 50యేళ్ల వడ్డీరహిత రుణ సాంకేతిక పరిజా'నంతో కూడిన వృద్ధితో రూ.1లక్షల కోట్ల కార్పస్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది దీర్ఘ కాలానికి రుణాలను తక్కువ వడ్డీ, నిల్ వడ్డీరేట్లకు అందించబడుతుందని వెల్లడించారు. ఇది సూర్యోదయ డొమైన్‌లలో పరిశోధన, ఆవిష్కరణలను గణనీయంగా పెంచడానికి ప్రైవేట్ రంగాలను ప్రోత్సహిస్తుందన్నారు.

## అదానీ నికరలాభం రూ.1,888 కోట్లు

**ముంబై, ఫిబ్రవరి 1:** అదానీ ఎంటర్‌ప్రైజెస్ మూడోత్రైమాసికంలో నికరలాభాలు 1888 కోట్ల రూపాయలుగా నమోదయింది. రాబడులు కూడా 6.5శాతం పెరిగాయి. మూడో త్రైమాసికంలో నికరలాభాలు రెండురెట్లు పెరిగాయని కంపెనీ ప్రకటించింది. బొగ్గుట్రేడింగ్, కొత్త ఎనర్జీ డివిజన్లపరంగా లాభాలు నమోదయ్యాయి. కంపెనీ సమిష్టి నికరలాభం 1888 కోట్లుగా ఉంది. అంతకు ముందు ఏడాది ఇదే కాలంలో 8.2 బిలియన్ డాలర్లుగా నమోదు చేసింది. రాబడులపరంగాచూస్తే, పన్నులు,తరుగుదలకు ముందు దాని బొగ్గు ట్రేడింగ్ బిజినెస్ 70శాతం పెరిగి 1464 కోట్లకు చేరింది. అదానీన్యూ ఎనర్జీ ఎబిడిటా 194 శాతం పెరిగి 673 బిలియన్ రూపాయలుగా నమోదయింది. భారీ మార్జిన్లు, పరిమాణంపరంగా బొగ్గుపరంగానే ఎక్కువవచ్చాయి. మొత్తం వ్యయంకూడా ఒకటిశాతం పెరిగాయి. రాబడులపరంగా చూస్తే 6.5శాతం పెరిగి 28,336 కోట్ల రూపాయలుగా నమోదయ్యాయి. అదానీఎంటర్‌ప్రైజెస్‌తో కూడిన అదానీ గ్రూప్‌కంపెనీలు హిండెన్‌బర్గ్ సర్వే నివేదికల తర్వాత భారీగా పెరిగాయి. కంపెనీ రాబడులు అంతకు ముందు 147బిలియన్ డాలర్లు ఆవిరిఅయినప్పటికీ మార్కెట్‌విలువలపరంగా వెంటనే రికవరీఅయ్యాయి. కంపెనీ షేర్లు ఇప్పటి కీ దిగువనే ఉన్నాయి.

## గోద్రెజ్ కన్స్యూమర్ షేర్లు జంప్

**ముంబై, ఫిబ్రవరి 1:** ప్రముఖ ఎఫ్ఎంసిజి మేకర్ అయిన గోద్రెజ్ కన్స్యూమర్‌ప్రోడక్ట్స్ షేర్లు గురువారం భారీగా పెరిగాయి. దాదాపు 11శాతం పెరిగి ఆల్‌టైమ్‌గరిష్టానికి చేరుకున్నాయి. ప్రస్తుతం రూ.1,299 వద్ద ట్రేడయ్యాయి. కంపెనీ డిసెంబర్ త్రైమాసిక ఫలితాలు బాగా ఉండడంతో షేర్లలో పెరుగుదల కనిపిస్తోందని నిపుణులు చెబుతున్నారు. కంపెనీ తన ఆర్థిక ఫలితాలను బుధవారం విడుదల చేసింది. భారతీయ వ్యాపారంలో బలమైన వాల్యూమ్ పెరుగుదల కారణంగా గత యేడాది కాలంలో రూ.546 కోట్ల నుంచి 2024లో దాని ఏకీకృత నికర లాభం రూ.581 కోట్లకు పెరిగింది. అంటే 6.41శాతం వృద్ధి సాధించింది. కన్సాలిడేటెడ్ వాల్యూమ్ 8శాతం వృద్ధి నమోదు చేసింది. భారత దేశ వ్యాపార విభాగంలో గణనీయమైన పరిమాణంలో 12శాతం పెరుగుదల కనిపించింది. అమ్మకాలలో సంవత్సరానికి 9శాతంవృద్ధి నమోదుచేసింది. ఇండోనేషియాలో వాల్యూమ్, అమ్మకాలు వరుసగా 9శాతం, 8శాతం పెరిగాయి. లాటిన్ అమెరికా, సార్క్‌లలో అమ్మకాలు 45శాతం క్షీణించాయి.

## బడ్జెట్ సహా భారత్ ఆర్థిక వ్యవస్థ ఓకే: ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన బడ్జెట్ ప్రవేశపెట్టే అంకం పూర్తైంది. గతంలో మాదిరిగా కాకుండా కేవలం గంట వ్యవధిలోనే కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగాన్ని ముగించారు. అయితే దీని ప్రారంభానికి ముందు భారత ఆర్థిక వ్యవస్థపై ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశావహ కామెంట్స్ చేశారు. కొవిడ్-19 ప్రభావాన్ని ఇండియా పూర్తిగా అధిగమించినట్లు ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్) ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్, భారత ప్రభుత్వ మాజీ చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ కెవి సుబ్రమణియన్ పేర్కొన్నారు. ఆ సమయంలో ఆయా దేశాలు చేసిన ఖర్చు వల్ల ద్రవ్యోల్బణ సమస్య ఏర్పడినట్లు గుర్తుచేశారు. దీనికి తోడు వడ్డీరేట్లు తగ్గించడం వల్ల గ్లోబల్ ఎకానమీ ఇంకా కోలుకోలేదన్నారు. అయితే ఇండియా మాత్రం ఇందుకు పూర్తి భిన్నంగా ద్రవ్యోల్బణాన్ని అదుపు చేస్తున్నట్లు చెప్పారు. 2024-25 బడ్జెట్




ఓట్ ఆన్ అకౌంట్ కనుక పెద్దమొత్తంలో మార్పులు ఉండకపోవచ్చన్నారు. 7.3 శాతం వృద్ధి రేటుకు అవకాశంతో ఆర్థిక వ్యవస్థ మంచి స్థితిలో ఉంది. కాబట్టి ప్రభుత్వం ఇప్పటి వరకు అనుసరించిన విధానాలవైపేమొగ్గుచూపుతుందని భావిస్తున్నట్లుతెలిపారు. అయితే మహిళల కోసం ఏవైనా చర్యలు తీసుకుంటే బావుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ధరలు దిగిరావచ్చు. ద్రవ్యలోటు తగ్గుముఖం పడుతోంది. కరెంట్ ఖాతా లోటు మంచి స్థితిలో ఉంది. ద్రవ్యోల్బణం కూడా అదుపులోనే ఉంది.

# వాణిజ్యం

## ఖాతాల్లో ఉన్న డబ్బుపై ఎలాంటి ప్రభావం ఉండదు: పేటిఎం

**ముంబై, ఫిబ్రవరి 1:** వినియోగదారుల నుంచి డిపాజిట్లు స్వీకరించకుండా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విధించిన ఆంక్షల వల్ల తమ వార్షిక కార్యకలాపాల లాభంపై రూ.300-500 కోట్ల మేర ప్రభావం ఉంటుందని పేటీకం పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్ (పిపిబిఎల్) గురువారం వెల్లడించింది. అయినప్పటికీ రానున్న కాలంలో కంపెనీ లాభదాయకతను మెరుగుపరిచేందుకు చేస్తున్న కృషి కొనసాగుతుందని తెలిపింది. తాజా వ్యవహారంపై పేటిఎం బ్రాండ్ మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ వివరణ ఇచ్చింది. (ఒసిఎల్) ఆర్థిక సేవల సంస్థగా ఒసిఎల్ కస్టమర్లకు వివిధ చెల్లింపుల సాధనాలను అందిస్తోంది. అందుకోసం పేటిఎం పేమెంట్స్ సహా పలు బ్యాంకులతో కలిసి పనిచేస్తోంది. తాజా ఆంక్షల నేపథ్యంలో మా పథకాలు, ప్లాన్లనన్నింటినీ ఇతర భాగస్వామ్య బ్యాంకులకు బదిలీ చేస్తాం. ఇకపై పిపిబిఎల్‌తో కాకుండా కేవలం ఇతర బ్యాంకులతో మాత్రమే పని చేస్తాం అని తెలిపింది. ఆర్‌బిఐ ఆదేశాలను అమలు




చేసేందుకు పిపిబిఎల్ అన్ని రకాల చర్యలు తీసుకుంటోంద ని వెల్లడించింది. ఆర్‌బిఐ తాజా ఆంక్షల వల్ల పొదుపు ఖాతాలు, వ్యాలెట్లు, ఫాస్టాగ్, ఎన్‌సి ఎంసి ఖాతాల్లో ఉన్న డిపాజిట్లపై ఎలాంటి ప్రభావం ఉండదని ఒసిఎల్ స్పష్టం చేసింది. ఇప్పటికే అందుబాటులో ఉన్న సొమ్మును నిస్సంకోచంగా వినియోగించుకోవచ్చని తెలి పింది. ఆన్‌లైన్‌లో వ్యాపారులకు సేవలందించే పేటిఎం పేమెంట్ గేట్‌వే బిజినెస్ ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగుతుందని వెల్లడిం చింది. పేటిఎంక్యూఆర్, పేటిఎం సౌండ్‌బాక్స్, పేటిఎం కార్డ్ మెషీన్ కార్యకలాపాలు కూడా యథావిధిగా కొనసాగుతాయని పేర్కొంది. రుణ మంజూరు, బీమా పంపిణీ, ఈక్విటీ బ్రోకింగ్ సేవలతో పిపిబిఎల్‌కు ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. పేటిఎం పేమెంట్స్ బ్యాంకు 2024 ఫిబ్రవరి 29 తర్వాత నుంచి డిపాజిట్లను స్వీకరించకూడదని ఆర్‌బిఐ ఆదేశించిన విషయం విదితమే. వినియోగదార్ల ఖాతాలు, ప్రీ పెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్‌లు, వాలెట్‌లు, ఫాస్ట్‌ట్యాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ (ఎన్‌సిఎంసి) కార్డులు తదితరాల్లో క్రెడిట్ లావాదేవీలు లేదా టాప్‌అప్‌లు కూడా అప్పటి నుంచి చేయకూడదని స్పష్టం చేసింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.